Ithihasa Parisodhaka Mala-33.

HISTORIC SRISAILA

by

The historian who was felicitated by the A. P. Govt. on 17—12—'66 with a purse of Rs. 116/- and two Shawls.

KODALI LAKSHMINARAYANA, B. A.

September, 1967. First Edition.

Copy Right Reserved. 1000 Copies

Price Rs. 5-00

" European scholars have rendered most valuable service by way of collecting material for Indian History and civilization and India must ever remain grateful to them for their splendid pioneer work."

R. C. Mazumdar.

Printed at : Bharath Press, Tenali.

WELCOME ADDRESS

Presented to

Sri Venigalla Satyanarayana garu

Hon'ble Minister for Prohibition & Excise,
Andhra Pradesh Government, Hyderabad;

By.

THE VILLAGERS OF MOPARRU, Tenali Taluk.

Noble Congressman !

We welcome you most cordially on this occasion of your visit to our historic village, Moparru, famous in Andhra History from the time of Gonka III (A. D. 1170 – '75) the Viceroy of the Eastern Chalukyas, who destroyed the 30,000 cavalry of the Karnataka kings at Krottacherla in Nellore District. Your services for the Congress are appreciable. The germs of service entered your tender heart even in your student life. You were elected as a member of the District Congress Committee in 1939, as a member of the P. C. C. in 1940, as a member of the A. I. C. C., in 1954, as the President of the Taluk Congress Committee during 1952 – 1954, and as the President of the District Congress Committee during 1954 – '57. During the Quit India Movement, when Mahatma Gandhi started the Do or Die Mission (Hindi: KARENGE YA MARENGE) in 1942, you disobeyed the British Government and courted imprisonment for a number of years.

Service conscious Politician !

With the aim of serving the public, you came out and you were elected as the District Board member in 1949. Your father late Sri Venigalla Veerayya garu was elected for the same, in the Guntur District Board, and he did a lot of good to the people. The traits and traditions of a noble family played much on you. In acadamic line also you shone well by becoming a Senate member of the Andhra University during 1950–'52. Your scheming head had also worked wonders in the provincial planning advisory board. You had become the Vice-president of the Guntur District Central Co-operative Bank and helped the poor peasants in as many ways as possible and earned name in the peasantry of the Guntur District. On account of your connection with the Land Mortgage Bank Duggirala, you were able to help the ryots a great deal.

Honourable Minister of merit and talents !

Your life as a true congress man and as a self-less politician, quite free from blots, attracted us much the masses and the scholars. Our Chief Minister, is following secularism in thought word and deed. V. R. Ramachandra Dikshitar, writes in his "Gupta Polity" "the most fundamental implication of the Secular State should be non-recognition of communalism in any form. He alone is a true citizen, who is not swayed by religious motives in public life–here community or caste should have no place but merit and efficiency should alone count." We feel proud that

the Andhra State has succeeded to a large extent in following the principles of secularism, not in theory but in practice, under the wise guidance of our Chief Minister Sree Kasu Brahmananda Reddy. He did a right thing in selecting you, a man of merit and talents as minister.

Blessing !

"Kingship is an extremely difficult undertaking and only an exceptionally gifted man can discharge his duties," said Sivaji to his son. Our noble leader Sri Kasu selected exceptionally gifted men like you in order to share the collective responsibility of the Cabinet. Jijabhai said to her son 'Sivaji' 'Be brave and pious.' You have already earned the name 'Brave man of Andhra Pradesh' and your acts of bravery from time to time remind us of the great leaders of the past. Besides, we hope, that you will become pious like Ashoka, Harsha, Gandhi, Nehru and Sastry. We wish you long life and prosperity.

Thanking you.

Yours faithfully,

20-5-1967 **Villagers of Moparru.**

(Address prepared by Sri K, Lakshminarayana)

BIBLIOGRAPHY

English :

Ep. Indica	Volumes	
Ep. Carnatica	,,	(Vol. VII)
Asiatic Researches	,,	
Arch. Survey of India	,,	
Annual Reports	,,	(1915)
South Indian Inscriptions	,,	
Telangana Inscriptions	,,	
Annual Epigraphy	,,	(Mach 1922)
Fort St. George Letters	,,	(1679)
Imp. Gaz.	,,	
Ency. Brit.	,,	
Sewell – Antiquities	,,	(1 and 2)

D. C. Sircar – Select Inscriptions

Publication Division – Temples of South India

K. A. Nilakantha Sastry – History of India

G. Mackenzie – Krishna Dt. Manual

D. Kincaid – The Grand Rebel

M. S. Sarma – History of the Reddy Kingdoms

Moraes – Kadambas

B. V. Krishna Rao – Early Dynasties of Andhra

P. V. Jagadisa Ayyar – South Indian Shrines

R. K. Mukherji – Chandra Gupta Mourya and his times

J. N. Sircar – House of Sivaji

N. Subrahmanya–South Indian Temple Inscriptions. (Vol. I)

Alexander Rea – List of Ancient Monuments in Madras.

N. Gopala Krishna – Kurnool Dt. Manual

James Hastings – Ency. of Religions
Havell – The Ideals of Indian Art
V.R. R. Dikshith – Puranic Index
R.C. Majumdar – Outline of Ancient Indian History and civilization, The Vakataka Gupta Age
K. S. Ramaswami – History of India
R. M. Martin – The Indian Empire
R. Satyanathiar – Political and Cultural History of India
N. V. Ramanayya – Vijayanagar, The third Dynasty
K. R. Subrahmanyan – History of Andhra
James Duglas – Bombay and Western India.
Duff – History of The Marattas
Krishna Sastry – Indian images of Gods and Goddesses
Dowson – History of Hindusthan
Dr. Raj. Bali Pandey – Historical and Literary Inscriptions etc.

తెలుగు - సంస్కృతము

శ్రీ బులుసు వెంకటరమణయ్య - శ్రీశైలక్షేత్రము
,, నూతలపాటి పేరరాజు - శ్రీశైల చరిత్ర
,, హెచ్. నారాయణరావు - శ్రీశైలక్షేత్ర మహిమము
,, హెచ్. పి. నాగోజీరావు - పురాతన శ్రీశైలక్షేత్ర మహిమము
,, జగద్గురు వాగీశపండితారాధ్య మహాస్వాములవారు } వీరశైవము, శ్రీశైలక్షేత్ర నిర్ణయము
,, నిడదవోలు వెంకట్రావు - ఆంధ్రకర్ణాటసారస్వతములు, వచనవాఙ్మయము
,, ప్రసాద భూపాలుడు - ఆంధ్రవిజ్ఞానము.
,, సి. మెకంజీ - శ్రీశైలం కైఫీయతు - లోకల్ రికార్డులు, 16, 33, 15.

,, విశ్వనాథసిద్ధుడు – రసరత్నాకరము (సం)
,, ఆనందగిరి – శంకర విజయము (సం)
,, శ్రీనాథుడు-శివరాత్రిమాహాత్మ్యము, కాశీఖండము, పల్నాటివీరచరిత్ర.
,, వడ్డాది అప్పారావు – రెడ్డిసంచిక
,, పాల్కురికి సోమనాథకవి – బసవపురాణము, పండితారాధ్యచరిత్ర.
,, వేదం వేంకట్రాయశాస్త్రి – అక్కన్న మాదన్నల చరిత్ర
,, నన్నయభట్టు – ఆదిపర్వము
,, నన్నెచోడుడు – కుమారసంభవము.
,, కోన వేంకట్రాయశర్మ – సచివోత్తములు
,, రత్నాకర బాలరాజు – బౌద్ధయుగము (రెండు సంపుటములు)
,, ఆచార్య ఖండవల్లి లక్ష్మీరంజనం – ఆంధ్రులచరిత్రము
,, చి. వీరభద్రరావు – ఆంధ్రుల చరిత్రలు (మూడు సంపుటములు)
కాకతీయాంధ్రరాజ యుగచరిత్రము.
,, ఏనుగుల వీరాస్వామయ్య – నా కాశీయాత్ర
,, (సంపా) దిగవల్లి వేంకటశివరావుగారు
శంకరాచార్యులవారు – భ్రమరాంబాష్టకము మొ.
,, పెరియ సామిత్తురన్- (తమిళము) కలైక్ కలఞ్చియం.
శ్రీశైలజ్యోతి మొదలగు పత్రికలు, అప్పార్ మొదలైనవారు-తేవరం.

L. Dis. No. 331/67

Zilla Parishad Office,
Guntur,
Dt. 20–1–'67.

CIRCULAR

Sub : Education – Secondary – Zilla Parishad Schools–Commendation of books for purchase in Sec. Schools – Regarding.

Ref : Letter dt. 19–1–67 of Sri Kodali Lakshminarayana of Moparru.

A Copy of the letter cited is communicated to all the Headmasters of Zilla Parishad Schools in the District. The books enlisted by the author in

the letter cited are commended for purchase in the Zilla Parishad Schools. They may purchase the books under reference duly obtaining the resolution of the Library fee fund committees in their respective schools.

(Sd.) N. V. Narasimham,
for Secretary.
(Sd)
Superintendent
(True Copy) 21—1—'67

To.
All the Headmasters of Zilla Parishad High Schools in the Dist. Copy to Sri Kodali Lakshminarayana, Moparru, Tenali taluk. Spare 10 copies to D 11 Clerk.

Copy of : the letter of Kodali Lakshminarayana, Proprietor Ithihasa Parisodhaka Mala, Moparru, Tenali taluk addressed to the Chairman, Zilla Parishad, Guntur.

Respected Sir,

I here with furnish a list of books for purchase by schools under your management, I request that a circular may be issued to all the schools commending their purchase.

Yours faithfully,
(*Sd.*) **Kodali Lakshminarayana**
(*True Copy*)

Copy of :

Notification (Memo)

Sri Kodali Lakshminarayana, B. A., a retired B. Ed., Assistant, requests the management to recommend his publications for use in the libraries of the Middle, Secondary and higher secondary

schools. As he worked in the Guntur District Board for a pretty number of years, his then publications were recommended to the school libraries three times. 1.L.Dis. No.49-D. B. of49 dt. 28-1-49. 2. 2226/ 52 - E 3. N. Dis. No. E 3. 2226 DB 1952 27-2-52 3. L. Dis. E3 11330 D B. 52 dt. 19-6-52, His books were also recommended by the Director of Public Libraries, Andhra State, at Madras (R. C. No. 265 J 53 dt. 22-12-1955 after reading Govt. Memo No. 6665-G53-1 Edu. dt. 23-11-1953).

On account of his valuable researches and efficient teaching, his name was recommended for the National award by the concerned District Educational officers. The Panchayati Raj Department recommended his publications to the libraries of the Panchayat Samithis and Zilla Parishads (Memorandum No. 2110/P. R./66-1 dt. 13-7-66). His books are of high cultural, literary and educational value. The scholar is a good teacher, an educationalist, a critic and a man of culture. Recently on 17-12-1966, he was honoured by the Andhra Pradesh Government with a purse of Rs. 116/- and two Shawls, in Guntur. The Zilla Parishad thinks that his books are suitable for all libraries of all schools under the management. So the Head Masters are requested to purchase the following available books written by him for use in their libraries. They may purchase from him from two sets to dozen sets provided they have sufficient funds at their disposal, and encourage this scholar. This is the honour which we can give to the retired teacher. After taking the books, the matter may be reported to this office at an early date. Please consider this as very urgent.

Publications now available.

1. 74th year Birth day present to Nehru	(Eng)	Rs. 0–50
2. Republic day and congress in Power	(Telugu)	1–00
3. Musunoori Heroes	(Telugu)	0–65
4. History of Suryadevara Kings	(Telugu)	1–00
5. Life of Alluri Seetharamaraju	(Telugu)	2–00
6. History of the Andhras–Part I	(Telugu)	3–00
7. A History of ancient Andhra Libraries	(Telugu)	2–00
8. Speech in P. T. Parru	(Telugu)	0–50
9. Gandhi in the eyes of the world	(Eng)	2–00
10. Guntur District Manual	(Eng)	1–25
11. The secrets of Kashmir, Goa & Tibet	(Eng)	1–00
12. Mr. Kasu Brahmananda Reddy - An architect of Modern Andhra (with special reference to Nalanda Education)	(Eng)	1–00
	Total	Rs. 15–90

Less $6\frac{1}{4}\%$

Copies are available in the following place :

Kodali Lakshminarayana, B. A.,
Proprietor, 'Ithihasa Parishodhaka Mala'
Moparru, Post. Tenali Tq. Guntur Dt.

(*TRUE COPY*)

(Sd.)

Superintendent.

A P/21167 21—1—67

I give my heartful thanks to Sri Meduri Nageswara Rao, Chairman, Zilla Parishad, Guntur for this order.

Author.

తొలిపలుకు

క్రీ. శ. 1928 నుండినేను చరిత్ర రచనకు గడంగి అనేకగ్రంథములను వ్యాసములను ఆంగ్లాంధ్రభాషలలో వ్రాసి ముద్రించినాను. ఇంకను మిగిలియున్న పదివ్రాతప్రతులను త్వరలో అనగా నా షష్టిపూర్తిలోపుగా ముద్రించవలెనని తలంచుచున్నాను. చారిత్రకదేవత (Goddess of history) ప్రత్యక్షమైనది లగాయతు లక్ష్మీదేవికూడ ప్రసన్నమైనది. 1945 జనవరి 24 వ తేదీన తూ. గో. జిల్లా పామఱ్ఱుగ్రామ వాస్తవ్యులు దేవరపల్లివంశస్థులు శ్రీశంభయ్య, శ్రీకృష్ణారావు, శ్రీ భూషణముగార్లు యింకను యితరపెద్దలుకలసి నాకుప్రథమ సన్మానముచేసిరి. అప్పటినుండి యిప్పటివరకు ఈగ్రామ పెద్దలు మా చారిత్రకరచనలను ప్రోత్సహించుచున్నారు. ఇంకను అముజూరు వాస్తవ్యులు శ్రీ కోడూరి సూర్యారావు గారు, శ్రీ కొర్రపాటి సూర్యనారాయణమూర్తిగారు, కూళ్ళ వాస్తవ్యులు శ్రీ చిట్టూరి వేంకటమహీపతి భువనైకరావుగారు, పంచాయతీ ప్రెసిడెంటుగారైన శ్రీచిట్టూరి భువనైకరావుగారు మాకు ఏదోవిధముగ తోడ్పడుచున్నారు. కీ.శే. శ్రీగోగినేని వెంకటసుబ్బయ్యనాయుడుగారు జీవించియుండగా పెక్కు-షార్లు సన్మానము లొనర్చి అనేక గ్రంథముద్రణకు దోడ్పడిరి. ఇతరులుకూడ ఆంధ్రప్రదేశ్‌లో ననేకమార్లు సన్మానము లొనర్చిరి. ఆ యా సమితుల బి. డి. ఓ. లు, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మాకు కొంతసాయమొనర్చిరి. చివరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమువారు మా పరిశోధనలను

గుర్తించి 17-12-1966 న గుంటూరులో సన్మానించి రు. 116 లు, రెండుశాలువాలనొసంగిరి. ప్రభుత్వస్థాయిలో సన్మానముపొందుట కిదియేప్రారంభము. ఇది నా జీవితములో ప్రధానఘట్టము.


ఇక మా షష్ఠిపూర్తి 1968 మే 14న జరుగనున్నది. షష్ఠిపూర్తి మహోత్సవము జరుపుటకు మా మిత్రులు, శిష్యులుకొందరు మా గ్రంథములు విక్రయించి వెయ్యి రూపాయ లిచ్చుటకు పూనుకున్నారు. శ్రీశైలచరిత్రను వ్రాసిన వారికి రు. 5000 లు యిచ్చెదమని లోగడ దేవాదాయ ధర్మాదాయశాఖవారు ప్రకటించిరి. నా నన్నెచోడ చరిత్రలోని కొంతభాగమును, నా ఆంధ్రులచరిత్ర తొమ్మిదిభాగములలోని కొంతభాగమును దీసి, ఇంకను గొంత పరిశోధనచేసి, ముమ్మారు శ్రీశైలప్రాంతమును బర్యటించి నేడీగ్రంథమును ఆంధ్రులకు సమర్పించుచున్నాను. కనుక ఈగ్రంథమును బరిశీలించి మాశ్రమకుగ్రాంటుగా రు. 5000 లు ఆంధ్రప్రభుత్వము యిచ్చునని మా మిత్రులునమ్ముచున్నారు. ఈవిధముగా మా షష్ఠిపూర్తినాటికి రు 6000 లు పూర్తికావలెనని మామిత్రుల, శిష్యుల వాంఛ.


పలువురు జ్యోతిషశాస్త్రవేత్తలు నా జాతకమును జూచి రవి, బుధ సంయోగమువలన విశేషయోగజాతకమగునని, బుధమహాదశలో విశేషయోగముకలదని, గజకేసరీ యోగముకలదని వ్రాసినారు. కొందరుపండితుల కోర్కెప్రకారము నా జాతకచక్రము నిచట పొందుపరచుచున్నాను.

“షష్టోవర్షమితే వర్షే ఆయుఃపూర్ణం ప్రజాయతే,
ఇహలోకం పరిత్యజ్య జాతోఽపి పరమాంగతం॥

ఇదిసత్యమైనచో 66వ సంవత్సరములోపుగా నెన్నిగ్రంథముల ముద్రించగల్గుదునో !

జనన కాలము :– కీలకనామ సం. వైశాఖ శు. 14 గురువారం సూర్యోదయానంతరము 36 ఘడియలకు అనగా రాత్రి 8 గం॥ ధనుర్లగ్నములో జననము. స్వాతీనక్షత్ర రెండవ చరణము (క్రీ. శ. 1908 మే 14) రాహుమహాదశాశేషము, 10 సం. 7 మా. 15 దినములు. విదేశగమనముకూడ కలదని ఒకపండితుడు వ్రాసినాడు. ఏమిజరుగునో !





మోపర్రు
20-9-1967

ఇట్లు
కొడాలి లక్ష్మీనారాయణ

గ్రంథకర్త షష్టిపూర్తి (14-5-1968)

ఉత్సవ కమిటీ

1. శ్రీ వెనిగళ్ళ సత్యనారాయణ, గౌరవనీయులు,
   మద్యపాననిషేధశాఖామంత్రి, ఆ. ప్ర. ప్రభుత్వము.
   హైదరాబాదు.
2. ,, కాసు వెంగళరెడ్డి, రాజ్యసభాసభ్యులు, నరసరావుపేట.
3. ,, మేదూరి నాగేశ్వరరావు, జి. ప. ఛైర్మను, గుంటూరు.
4. ,, చేబ్రోలు హనుమయ్య, యమ్. యల్. ఏ. గుంటూరు.
5. ,, యడ్లపాటి వెంకట్రావు, యమ్. యల్. ఏ., తెనాలి.
6. ,, క్రొత్తపల్లి ఉమామహేశ్వరరావు, గుంటూరుజిల్లా
   యల్. యల్. ఏ., ఛైర్మను, గుంటూరు.
7. ,, కలపాల సూర్యప్రకాశరావు, కృష్ణాజిల్లా, యల్. యల్. ఏ.
   ఛైర్మను, మచిలీపట్టణము.
8. ,, కాట్రగడ్డ అనంతపద్మనాభ చౌదరి, మేనేజరు,
   శ్రీ భావనారాయణస్వామి దేవస్థానము, పొన్నూరు.
9. ,, నార్ల వెంకటేశ్వరరావు, ఆంధ్రజ్యోతి సంపాదకులు, బెజవాడ.
10. ,, విద్వాన్ గోగినేని కనకయ్య,
    హైస్కూలు కరస్పాండెంటు, తాడికొండ.
11. ,, కొడాలిగోపాలకృష్ణయ్య, డివిజనల్ పంచాయతీఆఫీసరు, బెజవాడ.
12. ,, కాకరపర్తి సుబ్బారావు, బి. డి. ఓ. పంచాయతీసమితి,
    సంతమాగులూరు.
13. ,, పాలడుగు బాపయ్య, బి. డి. ఓ. పంచాయితీసమితి, తాడికొండ.
14. ,, పాలడుగు వెంకటసుబ్బారావు,
    బి. డి. ఓ. పంచాయితీసమితి, ఈపురు.

15. ,, శేకి బ్రహ్మానందము, డిప్యూటీ పంచాయితీ ఆఫీసరు,
సంతమావులూరు.

16. ,, కొడాలి మస్తాన్ రంగారావు, స్టేట్ పి. డబ్ల్యు. డి.
సూపరువైజర్, కాళహస్తి.

18. ,, డా. యేజళ్ళ రామకృష్ణ, ప్రిన్సిపాల్,
ఆంధ్ర ఆయుర్వేద పశువైద్యకళాశాల, తెనాలి.

19. ,, వెలగా వేంకటప్పయ్య, ప్రిన్సిపాల్,
స్కూల్ ఆఫ్ లైబ్రరీసైన్సు, బెజవాడ.

19. ,, దావులూరి రామమోహనరావు, భూస్వామి, యలవర్రు.

20. ,, దేవరపల్లి వేంకటకృష్ణారెడ్డి, అభ్యుదయప్రియులు, ఉలవపాడు.

21. ,, కొల్లా సుబ్బారావు, అభ్యుదయ ప్రియులు, నాగులపాలెము.

22. ,, అవుతు రామిరెడ్డి, అభ్యుదయ ప్రియులు, వల్లభాపురము.

23. ,, ముమ్మనేని చలపతిరావు, ప్రభాత్ బైండింగువర్క్సు, తెనాలి.

24. ,, శరణు నరసింహారావు, ఫిజిక్సు లెక్చరరు, కావలికాలేజి.

25. ,, శ్రీ పెద్ది సత్యనారాయణ, హె. మా. హైస్కూలు, పాలపర్రు

26. ,, గద్దె వీరరాఘవయ్య, హె. మా.,
జి. సి. హై. సె. పాఠశాల, తురుమెళ్ళ.

27. ,, వాడ్రేవు సత్యనారాయణ, హె. మా.,
జి. ప. హైస్కూలు, కొల్లూరు.

28. ,, యల్.ముక్తేశ్వరరావు, హె. మా., మునిసిపల్ హైస్కూలు, తెనాలి.

29. ,, కొండవీటి వేంకటకవి, దేవస్థానము,
సంస్కృతకళాశాల పండితులు, పొన్నూరు.

30. ,, డాక్టరు కొడాలి పున్నయ్యచౌదరి, రాజవైద్యులు, తెనాలి.

31. ,, బోడపాటి వేంకటేశ్వరరావు, హె. మా,
జి. ప. ఉన్నతపాఠశాల, మోపర్రు.

చారిత్రక శ్రీశైలము

1. శ్రీశైలనామ విచారణ

శ్రీశైలము కర్నూలుజిల్లాలో నందికొట్కూరు తాలూకాలో నల్లమల పర్వతములమీద ఉన్నది. 16° 12' ఉత్తర అక్షాంశలోను 78° 5' తూర్పు రేఖాంశలోను ఈ ప్రదేశమున్నది. ఇది కృష్ణవేణీతీరమున నొకలోయలోనున్నది. గౌతమీపుత్ర శాతకర్ణి (క్రీ.శ. 117–142) అను ఆంధ్రశాతవాహనరాజు తన శాసనములో శ్రీస్థానమని పేర్కొనెను; కాని అది శ్రీశైలముకాదు. శాతవాహనరాజుల అనంతరము ఆంధ్రభూమిలో గొంతభాగము క్రీ. శ. 3వ శతాబ్దమున పాలించిన ఇక్ష్వాకురాజులు తమ శాసనములలో గుంటూరుజిల్లాలోని శ్రీపర్వతమును పేర్కొనిరి. వీరే శ్రీపార్వతీయులు. 18 శాసనములు వీరివి కలవు. వీరి రాజధాని విజయపురి అని పేర్గాంచినది. ప్రఖ్యాత బౌద్ధమతాచార్యులు 'నాగార్జునుడీ' పర్వతముమీదనే వసించి, గొప్ప ప్రయోగశాలలను, విశ్వవిద్యాలయమును స్థాపించుటచేత దీనికి నాగార్జునకొండయని పేరు గలదు. కనుక శ్రీశైలము వేరు, శ్రీపర్వతము వేరు, అని తెలిసికొనవచ్చును.

శ్రీశైలము గొప్ప శైవక్షేత్రము. శ్రీశైలము, ద్రాక్షారామము, కాళేశ్వరముల మధ్యప్రదేశమును 'త్రిలింగ'యని పేర్కొనిరని ఈ పదమునుండియే తెలుంగు ఆవిర్భవించిన

దని కొందరు పండితులు వ్రాసిరి. ప్రతాపరుద్రుని ఆస్థానకవి 'విద్యానాథుడు' ప్రతాపరుద్ర యశోభూషణమున దీనిని పేర్కొనెను. అప్పకవి కాళేశ్వరమునకు బదులు 'కాళహస్తి' యని పేర్కొనెను. ఈ నిర్ధారణకు మాకు చారిత్రకాధారములు లభ్యము కాలేదు. మొత్తముమీద శ్రీశైలమునకు పడమర కర్ణాటక దేశముండుటచేత, తూర్పున తూర్పునాడు అను పేరుతో తెలుగు దేశముండుటచేత, దక్షిణమున తమిళ లేక ద్రవిడదేశముండుటచేత ఆయా భాషారాష్ట్రములకు శ్రీశైలము పొలిమేరగా నున్నట్లు కాన్పించుచున్నది. సమతలముగానున్న శ్రీశైలముతూర్పు పడమరలు మూడుమైళ్ళు, ఉత్తర దక్షిణములు ఆరుమైళ్ళుండును. ఇచటి ప్రకృతిసౌందర్యము, దృశ్యములు, వాగులు, కొండలు, అడవి,పక్షులు, మృగములు మున్నగు వానిని జూచిన కన్నుల పండువుగా నుండును.

'దీనికి 'సిరిగిరి, శ్రీగిరి, శ్రీపర్వతము, శ్రీశైలము, మున్నగు నామములు గలవు. ఆంధ్రము, సంస్కృతము, కన్నడము, తమిళభాషలలోని గ్రంథజాలములో దీని ప్రశంస గలదు. శ్రీ అనగా సంపద (Wealth). శైలము అనగా పర్వతము, (Mount) కనుక శ్రీ పర్వతము అనగా సంపదగల పర్వతమని (Mount of wealth) చెప్పవచ్చును. ఆ సంపద ఏమిటో తరువాత విచారింతము. క్రీ. శ. 1313 లోని ఒక శాసనమునుబట్టి దీనికి శ్రీకైలాస (శ్రీశైలము) అని పేరున్నట్లు కాన్పించును. మహేశ్వరులు 'శ్రీకైలాసము' (శ్రీశైలము) పైన నివసించిరనియున్నది. మైసూరులోని కదంబ రాజుల తాళ్గుండి శాసనములో మొదటిసారిగా

శ్రీశైలముపేరు గాన్పించుచున్నది. ఈ శాసనము క్రీ. శ. 6వ శతాబ్దినాటిది. దీనినిబట్టి శ్రీశైలము క్రిందవరకుగల అరణ్యములు అతనిపాలనలో గలవని తెలియుచున్నది. అంతకు పూర్వమే క్రీ. శ. 5 వ శతాబ్దిలోని 'త్రిలోచన పల్లవుడు (ముక్కంటి కాడువెట్టి) శ్రీశైల పర్వతమునకు ఆగ్నేయభాగమున అరణ్యమును ఛేదించి, నివాసయోగ్య మగు ప్రదేశముగజేసి, బ్రాహ్మణాగ్రహారముల నెలకొల్పెనని, తరువాత చోళులు వీరినణచి, ఆక్రమించిరని, చరిత్రలు నుడువుచున్నవి. శైవకవియైన పాల్కురికిసోమన (క్రీ. శ. 14 శ.) తన 'పండితారాధ్య చరిత్రము' లో 'కరమొప్పు దక్షిణ కైలాసమనగ' అని పేర్కొనెను. దీనికి 'మల్లిపురము, మల్లికాపురము, మల్లికార్జునపురము' అను పేర్లుకూడగలవు. "ఇది శైవులకు ముఖ్యకేంద్రమని, ఆంధ్రదేశములోని కర్నూలు జిల్లాలోగలదని, 'తేవరం' పద్యములలో నిది 'తిరుప్పారు ప్పరం' (శ్రీపర్వత) అని పేర్కొనబడినదని విద్వాంసులు వ్రాసినారు*. 'తేవరం' (దేవహారము) అను తమిళ గ్రంథములో అప్పర్, సుందర్, సమ్మందర్' అను వారు శ్రీశైలమును గూర్చి గానము చేసిరి. వీరు గొప్ప శైవభక్తులు. వీరితోబాటు 'శిరుతొండార్' అను శైవభక్తుడుకూడ ఆ కాలమున ప్రసిద్ధి

---

* N. Subrahmanya - South Indian Temple Inscriptions-1 Sri Sailam - "The place, a famous pilgrim centre for the Saivites, is in the Kurnool District of Andhra State. This is referred to as Tirupparupparam. (Sri parwata in the Tevaram Hymns)"

గాంచెను. 'తేవరం' అను భక్తికావ్యము క్రీ. శ. 6, 7 శతాబ్దులనాటిది.

ఆదిమ పల్లవరాజులు జైనులు. తర్వాత వీరు శైవులుగా మారి కంచిలో శైవాలయముల గట్టించిరి. పల్లవరాజు సింహవిష్ణుకుమారుడు 1వ మహేంద్రవర్మన్ (క్రీ.శ. 600-630) ఆదిలో జైనుడు. కొండలు తొలిపించి గుహావిహారముల నిర్మించి జైన యోగులకునివాసయోగ్యములుగా జేసెను. ఈయనకందుచేత 'చైత్యకారి' యను బిరుదుండెను. 'అప్పార్, సంబందార్' అను శైవయోగులు జైనుల నోడించి జైనమతము నణచుటయే కాక, మహేంద్రవర్మను శైవునిగామార్చిరి. ఈరాజు శైవుడైన తర్వాత 'మత్తవిలాస ప్రహసనము' అను గ్రంథమును రచించి అందు కాపాలికుల పాశుపతుల విమర్శించెను. కనుక ఈ శైవయోగులు శ్రీశైలమునుగూర్చి గానముచేయుట చేత శ్రీశైలమును దర్శించిరని చెప్పవచ్చును. 'కలైక్ కలంచియం' అను తమిళ గ్రంథములో శ్రీశైలమునుగూర్చి వ్రాయుచు 'దీనికే మల్లిపురమని మరియొక పేరు గలదని, నందిదేవరకు సంబంధించిన పురాణకథను బేర్కొనుచు, 'పరుప్పదనాదర్, పరుప్పదనాయకీ' ఈ కొండపైన గలరని, వీరినిగూర్చి 'మువ్వారం' పాడిరని 'తిరుపరుప్పదమ్' (శ్రీశైలము) అని దీనికి పేరు గలదని, ఇదియే మల్లికార్జునపురమని వ్రాయబడి యున్నది*. తమిళభాషలో 'మువ్వారం' అను పేరు అప్పర్, సుందర్, సమ్మందర్' అనువారికే జెందును. 'మాణిక్య వాచకర్' అను మరియొక శైవభక్తుడు కలడు; కాని ఈయన

---

* పెరియసామిత్తురన్—కలైక్ కలంచియం—6 సం. — పుట 11

'ముఫ్వరం' అను వారిలో జేరదు. ఈప్రకారము క్రీ.శ. 5వ శతాబ్దములో ప్రస్తుతము శ్రీశైలమని పేరొ్కనబడు అరణ్య ప్రదేశముల త్రిలోచన పల్లవుడు (క్రీ.శ. 458-80) ఛేదించి బ్రాహ్మణులకు నివాసయోగ్యము లొనరించి బ్రాహ్మణుల కగ్రహారములుగా జేసెను. కావేరి పట్టణమును రాజధానిగా జేసికొని పాలించిన కరికాలచోళుడు ఈయననోడించి, ఆయన అధీనములోని రాజ్యమును లోబరచుకొనెను. అపుడు శ్రీశైలము చోళరాజుల క్రింద నుండవచ్చును. పిమ్మట కదంబ రాజులు శ్రీశైలప్రాంతమును స్వాధీనపరచుకొని అచటనేఉండి పల్లవ, బాణ, గాంగరాజులపైకి దండెత్తిరని 'తాల్గుండి శాసనాధారమున జెప్పవచ్చును.

("Mayura Sarma made Sriparavata Region for the base of his operations against Pallavas")

శాతవాహనుల తర్వాత ఇక్ష్వాకులు, బృహత్ఫలాయనులు, శాలంకాయనులు, ఆనంద గోత్రజులు, పల్లవులు, విష్ణుకుండిన వంశములవారు ఆంధ్రదేశములోని వేరు వేరు భాగముల బాలించసాగిరి. వీరిలో పల్లవులు, విష్ణుకుండిన వంశములవారు ఉత్తర భారతవర్షమును బాలించిన వాకాటకులు, గుప్తుల బోలినవారు; ఉభయులకు అనేక సామ్యములున్నవి. బ్రాహ్మణమత ప్రచారము, సంస్కృత భాషా వ్యాప్తి, యజ్ఞయాగాది కర్మకాండవ్యాప్తి ఉభయులలోను గలదు. ఇంకను బౌద్ధ, జైనమతముల విధ్వంసము కూడ పల్లవ, విష్ణుకుండిన రాజులవలన జరిగెను.

పల్లవరాజులు క్రీ. శ. 200-630 వరకు 21 మంది పాలించిరి. ఇందులో 'శివస్కందవర్మ' ఆంధ్రదేశమును జయించెను. వీరికాలములో బౌద్ధారామములుపోయి హిందూ దేవాలయములు వెలసెను. విష్ణుకుండిన రాజులు మొదట త్రికూటము, మలయాద్రి, ధాన్యకటకములలో నుండి, బలవంతులై వేంగినాక్రమించిరి. వీరు శైవులై ఆలయ నిర్మాణమునకు గడంగిరి. విష్ణుకుండినులకు పూర్వము ఆంధ్రలో బౌద్ధుల ఉపయోగార్థము, గుహావిహారములు, స్థూపములు, సంఘారామములు నిర్మించబడెను. అత్యద్భుతమైన బౌద్ధులశిల్పము అనేకచోట్ల వెలసినది. క్రీ. పూ. 300 – క్రీ. శ. 300 వరకు బౌద్ధమతము ఆంధ్రదేశములో నుచ్ఛస్థితిలో నుండెను. క్రీ. శ. 420-611 వరకు 9 మంది విష్ణుకుండినరాజులు ధాన్యకటకము రాజధానిగా జేసికొని పాలించిరి. వీరి శాసనములు 5 మాత్రము లభ్యమైనవి. ఈ శాసనములు ఈపూరులో 2, పొలమూరు, చిక్కుళ్ల, రామతీర్థములలో ఒక్కొక్కటి లభ్యమైనవి. వీనిలో 'త్రికూట మలయాధిపతి' అని 'భగవత్ శ్రీ పర్వతస్వామి పాదానుధ్యాతస్య' అని ఉన్నది. వీనినిబట్టి వీరు మల్లిఖార్జున స్వామి పాదభక్తులని శ్రీ పర్వతస్వామి వీరి ఇష్టదైవమని తేటతెల్లమగుచున్నది. విష్ణుకుండిన రాజగు 1వ మాధవవర్మ కాలమున ధాన్యకటకము అను బౌద్ధస్థూపముగల ప్రదేశము అమరేశ్వరస్వామిగల అమరావతిగా మారినది. ఈ కాలమున శైవమతము రాజమతముగా మారినది. బౌద్ధజైనుల నణగద్రొక్కుటకు కాలాముఖశైవులు విజృంభించిరి. కాలా-

ముఖులకు బెజవాడ, అమరావతి ముఖ్యకేంద్రములై యుండెను. శైవులు కాలాముఖ మఠముల స్థాపించి, మత ప్రచారముచేయుచు, ఉచిత విద్య, ఉచిత వైద్యము, ఉచిత భోజనము ఏర్పాటుచేసిరి.

విష్ణుకుండిన రాజులలోనివాడు 'విక్రమేంద్రవర్మ' క్రీ. శ. 500–525 వరకు ఉండెను. చివరివాడగు 2 వ విక్రమేంద్రవర్మ (క్రీ శ. 625 630) కాలమున చాళుక్య రాజగు పులకేసి దండయాత్రచేసి, విష్ణుకుండిన రాజుల నోడించెను. శ్రీ పర్వత దేవతారాధకులమని చెప్పుకొను ఈ విష్ణుకుండిన రాజుల కాలములో, అమరావతిలోని బౌద్ధ స్థూపము నాశనమాయెను. వీరు బౌద్ధ జైనులకు బద్ధవిరోధులని, ఆయామత నాశనమునకై వీరికాలమున సింహపరిషత్తులు ముఖ్యనగరములలో నేర్పడినట్లు కాన్పించుచున్నది. కాలాముఖము శైవములోని, 'లకులీశములో' నొకశాఖ. కాలాముఖులు అమరావతి మున్నగుచోట్ల నుండి శైవమత ప్రచారమొనర్చిరి. వీరిసింహపరిషత్తు బెజవాడలో నుండెను. 2వ అమ్మిరాజు తాడికొండ శాసనములబట్టి ప్రభుత్వరాశి యను కాలాముఖ సన్యాసికి మూడు చతుశ్శాలలుగల ఒక మఠము కట్టించెనని తెలియుచున్నది. ఈపూరు శాసనములలో గోవిందవర్మ (క్రీ.శ.540-546) 'భాగవత శ్రీ పర్వతస్వామి పాదానుధ్యాతస్య విష్ణుకుండినం మహా రాజస్య శ్రీ గోవిందవర్మనాః–" అని పేర్కొనెను. విష్ణుకుండినరాజులు, వారి వంశమునకు శ్రీశైలస్వామిని కుల దేవునిగా వర్ణించుకొనిరి. (E. I. XVII) శ్రీ పర్వతస్వామిన్

భక్తులమని యిందు పేర్కొనబడినారు. ("Rose to Power in the 5th century A. D. as the worshippers of the feet of the holy Lord 'Sree Parwatha swamy established on Sree Parwatha") మాధవ వర్మ శాసనములలోగూడ 'భాగవత శ్రీ పర్వతస్వామి పాదానుధ్యాతాః' అని కలదు. (who meditates on the feet of the holy Lord of Sreeparvatha) వారు శ్రీపర్వత స్వామి పాదముల నారాధించిరని తెలుచున్నది. వీరి వంశ వృక్షము ఈలాగున ఉన్నది.

1వ మాధవవర్మ :- (క్రీ. శ. 420-455) వాకాటకుల సాయమునఆంధ్రనుజయించి,వారి కుమార్తెనుపరిణయమాడెను.

|

దేవవర్మ :- (క్రీ. శ. 455-458)

|

2వ మాధవవర్మ :- (క్రీ. శ. 458-488)

|

1వ విక్రమేంద్రవర్మ :- (క్రీ. శ. 500-525)

|

ఇంద్రవర్మ - గోవిందవర్మ :- (క్రీ. శ. 540-546)

|

3వ మాధవవర్మ (క్రీ. శ. 546-611)

|

మంచన భట్టారకుడు

2వ మాధవవర్మకు సమకాలములో కంచిలో పల్లవ రాజు త్రిలోచన పల్లవుడు (485-510) కావేరిపట్టణము రాజ

ధానిగా కరికాలచోళుడు, వాతాపి రాజధానిగా చాళుక్య రాజు విజయాదిత్యుడు పాలించిరి. త్రిలోచన పల్లవుడు దక్షిణ దేశమును, ఆంధ్ర దేశమును జయించవలెనని తలంచెను. పశ్చిమ చాళుక్యరాజగు విజయాదిత్యుని ఓడించి, సామ్రాజ్యవిస్తీర్ణ తకు ప్రయత్నించు చుండెను. కరికాలచోళుడు ఆంధ్రదేశములోని రెండవ మాధవవర్మ కలసి త్రిలోచన పల్లవుని ఓడించి, అతని సామ్రాజ్యతృష్ణను ధ్వంసముచేసిరి. కావేరినది కానకట్టకట్టిన 1వ కరికాలుడు ఈయనయేయని కొందరు వ్రాసిరి; కానిఅదిసరి కాదు. ఇంకను మఱికొందరు కరికాలచోళులు కూడ గలరు. పల్లవరాజుల శాసనములలో శ్రీపర్వతస్వామిపేరు కన్పించదు. కదంబరాజుల శాసనములో శ్రీశైలము పేరు మాత్రమున్నది. కాని మల్లికార్జునలింగ ప్రస్తావనలేదు. కనుక ప్రప్రథమముగా విష్ణుకుండినరాజుల శాసనములలో శ్రీపర్వతస్వామిపాదభక్తుల మని యుండుటచేత వారే ఈ పూజకు ఆరంభకులుగా గాన్పించుచున్నారు. మరియొక విశేషమేమనగా వీరిశాసనము లలో 'మల్లికార్జునస్వామి' పాదభక్తుల మని ఎచటను తగులలేదు. కాన 'మల్లికార్జునస్వామిపేరు' క్రీ.శ. 5వశతాబ్దములో నావిర్భవించినట్లు కాన్పించదు. విష్ణుకుండినుల మొదటి శాసన ములగు 'ఈపూరు' శాసనములలో 'శ్రీపర్వతస్వామి పాద భక్తులమని ఉండుటచేత వారు శ్రీశైలములోని లింగము లేక స్వామి అనుగ్రహంబున తమకు రాజ్యప్రాప్తిగల్గినదని భావించి ఆస్వామి ఆరాధనకు గడంగిరని నేను ఊహించుచున్నాను. ఇది స్వయంభూదేవలింగమని, సోమనాధాదికవులు పేర్కొనుట చేత, బహుశ యిది సహజముగా లింగాకారముగా నేర్పడి

యుండుటచేత దీని పూజకు విష్ణుకుండిన రాజులు ఆరంభించి రని తోచుచున్నది. వృద్ధమల్లికార్జునలింగమే ఈ లింగమని విద్వాంసుల అభిప్రాయము. కనుక క్రీ. శ. 5వ శతాబ్దినాటికి శ్రీశైలముమీద లింగము ఒకటేగలదని దానిని శ్రీపర్వత స్వామి అని పిల్చుచుండిరని, తర్వాత క్రీ. శ 6వ శతాబ్దిలో సోమవంశరాజైన చంద్రగుప్తునికుమార్తె 'చంద్రవతి'స్వామిని మల్లికా పుష్పములతో బూజించి, మల్లికార్జునుని పేరును వెలయించెనని, తన పేరుతో భ్రమరాంబ విగ్రహమును ఎవరో ప్రతిష్ఠించిరని చెప్పవచ్చును. గోవిందవర్మ(540–546) శ్రీపర్వతస్వామిని బేర్కొనుటచేత అప్పటికే లింగము గలదని చంద్రవతికాలము నాటికే ఆమె మల్లికా పుష్పములతో బూజించుటచేత, మల్లికార్జునస్వామి అని పేరు వచ్చినదని చెప్పవచ్చును. ఇంతకు క్రీ.శ. 6వ శతాబ్ది మధ్యకాలమునుండి 'లింగము' శ్రీశైలముమీద కలదని చెప్పవచ్చును. బౌద్ధులు స్థూపములు నిర్మాణముచేసి పవిత్ర స్థలములుగాజేసి వానిని బూజించుచుండిరి. ఈ స్థూపములు లింగాకారముగా నుండుట చేత కాలాముఖ శైవులుకూడ లింగాకారముగా రాళ్ళనుజెక్కి వానిని స్వామిగా బూజించసాగిరి. ఇట్లు బౌద్ధులస్థూపముల ననుకరించి, శైవులు లింగముల చేయుచున్నట్లు, వాని పూజ నారంభించినట్లు విద్వాంసు లభిప్రాయపడుచున్నారు. ఈ ఊహాసత్యముగానేఉన్నది. "కనూజిగుప్తులుక్రీ శ. 4-5శతాబ్దులలో, ఆనాడు వ్యాప్తిలోనున్న మహాయానబౌద్ధములోని విగ్రహారాధనను తమమతములో గలుపుకొనిరని, బౌద్ధస్థూపములలో పాతిపెట్టిన శవముపైన మట్టిదిబ్బ పూజను కూడ

హిందువులు కలుపుకొనిరని, ఇదియే 'లింగపూజ' యని శైవులు దీని కారంభకులని" 'హావెల్' మున్నగు విద్వాంసులు వ్రాసి నారు. ఇది సత్యముగానే కాన్పించుచున్నది.

(Kanuj Guptas–4th and 5th century–absorbed the prevailing Mahayana and Buddhist idol worship of the burial mound or votive Sthupa, has also been held to have been absorbed into Hinduism in the form of the worship of the Linga by Saivas. Havell– The ideals of Indian art–1911)

కనుక బౌద్ధుల స్థూపాకారముల ననుకరించి, లింగాకార ముల నేర్పరచి, శివపూజ నారంభించుటయు క్రీ. శ. 5వ శతాబ్ద ములో నారంభమైనది. ఈసమయములోనే బ్రాహ్మణమతము హిందూమతముగా మారుచున్నది.

(M. Sreenivasayyamgar-,From the beginning of the 5th century of our era, when Brahmanism was passing into Hinduism' Quoted by James Hastings in 'Encyclopaedia of religions Vol. 11.)

సముద్రగుప్తుని దక్షిణదేశ దండయాత్రవలన (క్రీ. శ. 344) పల్లవులు చెల్లాచెదరై బలహీనులైరి. ఈసమయములోనే మానవ్య గోత్రులు, హారీతివంశీకులునగు బ్రాహ్మణులు, కదంబులనువారు శ్రీశైలారణ్యముననుండి రాజ్యస్థాపనచేసిరి. వారి మొదటి రాజధాని వైజయంతి (వనవాసి) తర్వాత రెండవ రాజధాని 'పాలాశికా'. బృహత్ బాణులనుండి పల్లవసామం తులనుండి వీరు పన్నులు వసూలుచేసికొని పాలించసాగిరి. బలవంతులైనందున కదంబరాకుమార్తెల గుప్తులకు వాకాటకు లకు పశ్చిమ గాంగుల కొసంగి తమ రాజ్యమును సుస్థిర

మొనరించుకొనిరి. వీరిలో చివర రాజైన 'మృగేశ్వరవర్మన్' పల్లవులతో గాంగులతో యుద్ధములు చేయుచుండెను. ఈయన విద్వాంసుడు. తన తండ్రి జ్ఞాపకార్థము ఒక జైనఆలయమును (పాలాశిక) అను చోట నిర్మించెను. వీరు మతమును రాజకీయములలో జొప్పించినట్లు కాన్పించదు. వీరి కాలములో మైసూరు ప్రాంతమున జైనమతము వర్థిల్లుచుండెను. ఆదిమ పల్లవులు "అప్పారు, సంబంధార్"వచ్చువరకు శైవమతమును స్వీకరించలేదు. వారు కూడ జైనమతము నాదరించుచుండిరి. అప్పార్, సంబంధార్ అనువారు క్రీ.శ. 6వ శతాబ్దిలో జైనుల వాదనలో నోడించిరి. రాజకీయములలో మతమును జొప్పించి బౌద్ధ జైనమతముల నణచి, అశ్వమేధ, రాజసూయ, నరమేధములను యజ్ఞముల జరిపి, అనేకమంది బౌద్ధ జైనుల వధించి, వారిస్థూప సంఘారామముల నాశనమొనర్చి, ఆయా చోట్ల శైవలింగముల ప్రతిష్ఠ చేసినట్టి, శ్రీపర్వతస్వామిని తమ కులదేవతగా జెప్పుకొన్న, అమరావతిని రాజధానిగా జేసికొని పాలించిన విష్ణుకుండిన ప్రభువులు శ్రీశైలములో లింగప్రతిష్ఠ చేసియుండ వచ్చునని, లేదా ఆచోట సహజముగా ఏర్పడిన జ్యోతిర్లింగమును (పర్వతలింగమును)పూజించుటఆరంభించిరని నేను తలంచుచున్నాను. మతసహనములేని ఈ ప్రభువుల మూలముగానే దక్షిణాపథములో బౌద్ధ-జైనమతములుఖిలమై పోయినవి.

పి. వి. జగదీశ అయ్యర్ తనగ్రంథములో (South Indian shrines) కృష్ణకు దక్షిణమున 'రుషభ గిరి' అను శ్రీశైలము లేక శ్రీపర్వతము గలదనెను. హిందువులు,బౌద్ధులు

దీనిని పవిత్రమైన దానినిగ జూచెదరనెను. రిషభ లేక శివుని పవిత్రమైన వృషభము తపసుచేసెనని, మల్లికార్జున భ్రమరాంబ ఆలయము వెలసెనని, శ్రీశైల రాజ్య అధికారి ఒక వృషభమును భృంగిని, బంగారు నిర్మితముల బహుమతిగా నొసంగెనని వ్రాసినారు. బౌద్ధుల కెట్లు పవిత్రక్షేత్రమో ఈయన వ్రాయ లేదు. బహుశ నాగార్జునుని శ్రీపర్వతమును గాంచి పొరపాటు పడియుండవచ్చును.

2. చంద్రగుప్తుడు, కుమార్తె చంద్రవతి కథ

(క్రీ. శ. 6 వ శతాబ్దము)

స్కాందపురాణమునుబట్టి "చంద్రగుప్తి" యను పట్టణము గలదని, దానికి రాజు"చంద్రగుప్తుడని",భార్య "విమలాదేవి" యని ఆయన కుమార్తె "చంద్రవతి"యని, ఆమెకు చిన్నతనమునుండి శివభక్తిగలదని, ఆమెను వివాహమాడుటకు పలువురు రాకుమారులువచ్చినను, ఆమె నిరాకరించెనని, శ్రీశైల మల్లిఖార్జున స్వామియందు ఆమెకు భక్తియుండుటచేత ఆయనను మల్లెపూలతో నిచ్చలు పూజించుచు కాలము గడపెనని, తెల్లనిమల్లెపూలమాలికలు ధరించుటవలన పర్వత లింగమునకు, 'మల్లికార్జున' అను పేరుగల్గినదని (అర్జున= తెల్లనిది) ఆమె కోర్కె ప్రకారము స్వామి ఆమెను భార్యగా గ్రహించెనని, చంద్రవతి తనతోబాటు జనులను భక్తులుగా జేయుటచేత ఆమెకు "భ్రమరాంబ" యను పేరు గల్గినదని

తెలియుచున్నది. ఈ పురాణగాథ క్రీ. శ. 16 వ శతాబ్దిలోని శిలాశాసనములోనికి కూడ ఎక్కినది. శ్రీశైలము కైఫీయతులో కూడ (L. R. XVI) బ్రహ్మగిరి, కనకశృంగముల గూర్చి చెప్పుచు చంద్రగుప్త పట్టణము నిర్మించబడెనని, కుమార్తె చంద్రవతీదేవియని, 14 ఏండ్లతరువాత తండ్రి వచ్చెనని, మోహావేశములో నామెను దాకబోగా ఆమె శాపమిచ్చెనని ఉన్నది. ఇచ్చటి మల్లికా గుండము దక్షిణకాశి అనదగినదని ఉన్నది. ఈ పర్వతమునకు శ్రీపర్వత మని, లింగమునకు మల్లిఖార్జున లింగమని పేర్లుగల్గుటకు కారణములు అనేకములు చెప్పబడినవి. భ్రమరాంబాదేవి అనుపేరు గల్గుటకు కూడ కారణములు దేవీభాగవతము మున్నగుచోట్ల చెప్పబడినవి. ఇంకను శ్రీ పర్వత పురాణాదులందు ఈ పర్వత మహాత్మ్యము భిన్నభిన్న విధముల వర్ణించబడినది. కాని యివి చారిత్రక దృష్టికోణముతో లిఖించబడనందున, వీనిని వదలినాను.

ఇక పైనచెప్పబడిన చంద్రగుప్తుడెవరు ? ఆయన కుమార్తె చంద్రవతి ఎవరు ? ఈ విషయమును చారిత్రక ఆలోచనా సరళితో విచారించగా (Historic way of thinking) కొన్నిసత్యములుబయల్పడినవి. ఈచంద్రగుప్తుడుమౌర్య చంద్రగుప్తుడని (క్రీ. పూ. 322–298) కొందరు వ్రాసిరి. కాని అదిచారిత్రకసత్యముకాజాలదు.ఏలననగామౌర్యచంద్రగుప్తుడు దక్షిణాపథమునకు చరమదశలో వచ్చియుండెను. మగధదేశములో 12యేండ్ల క్షామము వచ్చినపుడు ప్రజల, పశువుల మరణములు కండ్లారచూడ జాలక 'భద్రబాహుడను' జైనగురు

వుతో గలసి మైసూరులోని శ్రావణ బెల్గోలా కేగి అచటనేమర ణించి నట్లు జైనగ్రంథములు దెల్పుచున్నవి. (రాజావళికథ- కన్నడము) ఈయన పేరుతో చంద్రగుప్త పట్టణము కట్టబడుట కాని ఈయనకుమార్తె చంద్రవతియని కాని, ఈమె శ్రీశైలము లోని లింగమును బూజించుట కాని ఎచటను వ్రాయబడి యుండలేదు. కనుక పాల్కురికి సోమనాధకవి (క్రీ.శ.14వశతాబ్ది) వ్రాసిన వాక్యములు సత్యములుగావు. ఆంగ్లవిజ్ఞానసర్వస్వ ములోగూడదీని నాధారముచేసికొనివిద్వాంసులుమౌర్యచంద్ర గుప్తునికూతురు స్వామిని మల్లికాపుష్పములతో బూజించెనని వ్రాయ బడియున్నది. ("4th century B. C. the daughter of Chandra Gupta, that she presented Jessamine flowers") చంద్రగుప్తమునియని, మునిపతియని, చంద్రగిరియని చంద్రగుప్త బస్తీయని క్రీ.శ. 600నాటి శాసన ములో బేర్లున్నవి. గుప్తవంశపు రాజైన చంద్రగుప్తుని పేరుతో చంద్రగుప్త పట్టణము కట్టబడెనని, ఈయన కుమార్తె "చంద్రవతి" యని, ఈమె మల్లికార్జున లింగమును బూజించె నని కొందరు వ్రాసిరి కాని యిది కూడ వాస్తవముకాదు. 1వ చంద్రగుప్తుడు కాని, 2వ చంద్రగుప్తుడుకాని ఈప్రాంత మును జయించెనని కాని, ఇచటకు వచ్చిరనికాని తెలుపుటకు శాసనాధారములు, గ్రంథాధారములు లభ్యముకాలేదు. తర్వాత గుప్తరాజులలో చంద్రగుప్తుని పేరే కనిపించదు. కనుక ఈ చంద్రగుప్తుడెవరు ? విష్ణుకుండిన రాజు (ఈరాజుల కాలము 350-611) మూడవ మాధవవర్మ (క్రీ. శ. 546-611) అత్యంత పరాక్రమోపేతుడు. ఈయన మహాకోసల

(ద. కోసల) వరకు తన రాజ్యమును విస్తరింపజేసెను. ఆ కాలమున సోమవంశీయులు ఉత్తరకళింగను "త్రివరనగరమును" రాజధానిగా జేసికొని పాలించుచుండిరి. త్రివర రాజు సోదరుడే చంద్రగుప్తుడు. (555 – 590) సోమవంశపు రాజైన చంద్ర గుప్తుడు మాధవవర్మచే నోడింపబడి, తనకుమార్తె చంద్రవతీ దేవి"ని విష్ణుకుండిన రాజగు 1 'మాధవవర్మ కిచ్చి వివాహ మొనర్చెను. శాసనములలో నీయన "త్రివరనగర భవనగత పరమయువతీజన విహారణ రతిః"అని పేర్కొనబడెను. ఈయ నకు "త్రిపురసుందరీప్రియుడు" అన్న బిరుదుకలదు. తర్వాత కళింగరాజు లీయనకు కప్పము చెల్లించిరి. ఈయన కుమారు డగు 'మంచన భట్టారకుని' కాంచీపురరాజు పల్లవసింహ విష్ణువు (560-600) ఓడించుటచేత విష్ణుకుండిన రాజ్య మస్తమించెనని చరిత్రకారుల ఊహాయైయున్నది. సోమవంశ రాజయిన హర్షగుప్తుడు సూర్యవర్మ కుమార్తెయగు 'వాసతా దేవిని' బెండ్లాడెనని తెలియుచున్నది. ఈ ప్రకారము వివాహ సంబంధములు కాన్పించుచున్నవి. చంద్రగుప్తు డోడించబడి, చంద్రవతిని మాధవవర్మకిచ్చిన తర్వాత ఆమెకువివాహామందు యిచ్చ లేకపోగా, ఆమె తల్లిదండ్రులతో బాటు శ్రీశైలమునకు దగ్గరగానున్న పాతాళగంగ, (నీలగంగ)ప్రాంతమున కేగిఅచ్చట చంద్రగుప్తుని పేరులో నొక నగర నిర్మాణ మొనర్చి యుండ వచ్చును. పాతాళగంగకు వాయువ్యముగా 'మల్లికాపురము' అను పేరుగల చంద్రగుప్త పట్టణము గలదు. అది ఇపుడు కూడ కలదు. దానినీ నాడు చెంచులు 'ఈగలపెంట' యని పిల్చుచున్నారు. స్కాందపురాణములోని చంద్రగుప్త పట్టణ

మిదియే. క్రీ శ. 700 ప్రాంతపు విశాఖదత్తుని వాసస్థలము 'చంద్రగుప్తనగరు లేక చంద్రగుప్తపట్టణము' యిదియే కావచ్చును. కొందరు మైసూరులోని 'చన్ రాయి' పట్టణమనిరి. పాతాళ గంగకు ఎగువను దక్షిణముగా 'చుండుపెంట' అను ఊరు గలదు. అది శ్రీశైలము ప్రాజెక్టుకు, కాఫర్ డామ్‌కు చేరువనే యున్నది. ఆనాటి చంద్రగుప్తపట్టణము ఈనాడుశిథిలావస్థలో ఉన్నది. కొన్ని శిథిలమందిరములు, ఆలయములు, ఇండ్లతో నిది ఉన్నది ఉద్యోగస్థుల గృహములతో, విద్యుద్దీపములతో నేడిది శృంగారముగానున్నది. దీని వద్దకు హైద్రాబాదు నుండి, అచ్చంపేట మున్ననూరు మీదుగా బస్సులు నడచుచున్నవి. బ్రహ్మచర్యవ్రతముతో గాలము గడుపుచు, చంద్రవతీదేవి ఈ పట్టణమునుండియే బయలుదేరి పాతాళగంగలో స్నానమాచరించి. పాత్రతో నీళ్ళు, మల్లికాపుష్పములు గైకొనిపోయి, జ్యోతిర్లింగమును లేక స్వయం భూదేవలింగమును (పర్వతలింగమును) బూజించి యుండవచ్చును. ఈ లింగము నేడు 'వృద్ధమల్లికార్జున లింగము' అను పేర పిలువబడుచున్నది. ఇది మూలశిలాలింగము. ప్రస్తుతము ఆలయమునకు ఉత్తరదిశలోనున్నది. సోమనాథుడు మున్నగు కవులు దీనిని 'స్వయంభూదేవ లింగ'మని పేర్కొనిరి. ఇది కొండలో సహజముగా లింగాకారముగా నేర్పడినదైన కావచ్చును. లేదా అరణ్యమును గొట్టించి బ్రాహ్మణాగ్రహారములుగా జేసినపుడు బుద్ధిసంపన్నుడైన ఒక ధీశాలి, శైవభక్తితత్పరుడు అచట ఒక రాతిని లింగాకారముగా జెక్కించి, స్వయంభూదేవలింగమని పేర్కొని, దానికి పూజా పునస్కారము

లారంభించి యుండవచ్చును లేదా పాతాళగంగలోనుండి ఒక శైవుడు ఒక స్వయంభూలింగమును దెచ్చి భక్తి ప్రపత్తి వృద్ధి కాగలందులకచట ప్రతిష్ఠించియుండవచ్చును.

మల్లికార్జున దేవుడు తనకొక ఆలయమును గట్టించుమని స్వప్నమున గాన్పించి చంద్రవతీదేవితో జెప్పగా నామె ఈ ఆలయమును గట్టించెనని, అచటనే శివభక్తురాలై జీవితశేషమును గడపెనని, గుప్తరాజుల తర్వాత వ్రాయబడిన స్కాందపురాణాదులలోను, శ్రీశైల దేవాలయ ప్రాకారమునకు బయట ప్రక్కనున్న రెండు స్తంభముల మీాద నున్న శాసనములలో లిఖించబడియున్నది. దీనిని బట్టి క్రీ.శ.6వ శతాబ్దపు ఉత్తరార్థములోచంద్రవతీదేవి మల్లికార్జునాలయమును గట్టించి యుండవచ్చును కదంబరాజులు దీనిని కట్టించిరనుట కాధారములులేవు. క్రీ.శ.566వసంవత్సర ప్రాంతమున కదంబరాజ్యమస్తమించినది. త్రివరరాజు చంద్రగుప్తుడు(556-590)ఆయన కుమార్తె చంద్రవతీదేవి, ఈమెను పెండ్లాడిన 3వ మాధవవర్మ (546-611) సమకాలీనులు. కదంబరాజ్యమస్తమించుటకు పూర్వమువారిలో నెవరును మల్లికార్జున లింగప్రతిష్ఠగాని, ఆలయ నిర్మాణముగాని చేసిన ఆధారములు లభ్యముకాలేదు. అట్టి ప్రతిష్ఠలేమైన జరిగినచో క్రీ.శ. 450 ప్రాంతమున జరిగియుండవలెను. దీనికివిష్ణుకుండినులారంభకులు. చంద్రవతీ జీవితానంతరము ఈమె పేరుతో అనగా క్రీ. శ. 610 ప్రాంతమున భ్రమరాంబాలయము వెలసియుండవచ్చును. హిందువుల దేవాలయ నిర్మాణాదులుక్రీ.శ. 3వ శతాబ్దిలో నారంభమైనట్లు గాన్పించుచున్నదని శాసనా

ధారమున ఐతిహాసిక లేఖకులు వ్రాయుచున్నారు. దేవాలయ నిర్మాణముయొక్క శకము దక్షిణ హిందూస్థానమున క్రీ. శ. 500 ప్రాంతమున ప్రారంభమైనదని మధుర, రామేశ్వరములలోని గొప్ప దేవాలయములలో నిది గాన్పించుచున్నదని, క్రీ. శ. 7వ శతాబ్దిలో బ్రాహ్మణమత పునర్వికాస మారంభమైనది లగాయతు, మొత్తము ఉపఖండమంతయు నూత్నమైన కళానైపుణ్యమును వాంఛించుచుండెనని, ఇతిహాస పురాణములనుండి వీనిని గైకొనుచుండిరని చరిత్రకారులు వ్రాయుచున్నారు.

(Publication division – Temples of SouthIndia. P7 "The great era of temple building which started on modest lines about A. D. 500 and culminated in the great temple at Madhura or Rameswaram-with the revival of Brahmanism in the 7th century, the entire sub-continent craved for new art forms based on familiar times' from the epics and the Puranas")

ఇది సత్యముగానే యున్నది. కనుక క్రీ. శ. 6 వ శతాబ్దిలో మల్లికార్జునస్వామి దేవాలయ నిర్మాణము చంద్రవతీదేవి వలన జరిగెనని, తరువాత భ్రమరాంబాలయ నిర్మాణము చంద్రవతి అనంతరము జరిగెనని చెప్పవచ్చును.

(Madhava II-Epuru plates—"He ruled over Thrikuta and Malaya and was a great devotee of the Siva of Sriparwatha" – K. R. S – History of the Andhras.) మాధవ 2 యొక్క శివభక్తి నివి తెల్పును.

ఈ సోమవంశ చంద్రగుప్తుడు, చంద్రవతీదేవి కాక ఇంక నెవరికైన ఈ పేర్లు గలవా ? యని అనేక శాసనముల,

రాజుల సంబంధ బాంధవ్యముల బరిశీలించితిని కాని ఈ పేర్లెచట తగులలేదు. గుప్తచక్రవర్తి రెండవ చంద్రగుప్తునికి సమకాలీనముగానున్న, వాకాటక రాజు 1వ పృథ్వీసేనుని (క్రీ శ.(క్రీ.శ.348–375) సూనుడగు రెండవ రుద్రసేనునికి 375-395, రెండవచంద్రగుప్తుడు తనకుమార్తెయగు "ప్రభావతి గుప్త" నిచ్చి బహుశ క్రీ. శ. 390 ప్రాంతమున వివాహము చేసినట్లు కాన్పించుచున్నది. ఈమె కుమార గుప్తుని జ్యేష్ఠ సోదరీమణి. ఈమెపేరు చంద్రవతీదేవి కానందున, పైచంద్ర గుప్తుడు ఈ ప్రాంతములో నగరనిర్మాణము చేయనందున, వీరికేమి ఈ లింగముతో సంబంధములేదని దృఢముగా చెప్ప వచ్చును. పై రుద్రసేనుడు చనిపోగా 'ప్రభావతిగుప్త' యే తన కొమరుల కిద్దరికి గార్డియనుగా (395–415) వ్యవహరించెను. 'తాల్గుండి' శాసనమునుబట్టి పశ్చిమ గాంగరాజు 1వ మాధవ (తాడంగల మాధవ) కదంబరాజగు 'కాకుస్థవర్మ' కూతురును పెండ్లాడెనని తెలియుచున్నది. కృష్ణవర్మ(కొందరు కాకుస్థవర్మ అనిరి) కూతురగు 'అజితభట్టారక' ను వాకాటక నరేంద్రసేనుడు పెండ్లాడెను. ఈమెయే 2వ పృథ్వీసేనునితల్లి. కాకుస్థవర్మ కూతురును గుప్తరాజున కిచ్చినట్లు తెలియుచున్నది. వీరిలో నెవరు 'చంద్రవతీదేవి' కాన్పించలేదు. పశ్చిమ గాంగులు జైనులు. కదంబరాజులు బ్రాహ్మణులు. కదంబ చెట్టును తమ ఇండ్ల ఎదుటనుంచుటచేత వీరికి కదంబులను పేరు వచ్చినది. రెండుకనరాజిల్లాలు, మైసూరు పడమటి భాగము వీరి ఏలుబడిలో నుండెను. వీరి రాజధాని వనవాసి. (వైజయంతి) ఈవంశము "త్రిలోచనకదంబ" తో నారంభము.

మయూరశర్మన్, గురువువీరశర్మ, ప్రవచనము నేర్చుకొనుటకు కాంచీనగరములోని ఒకఘటిక కేగిరి. అచట అశ్వశాలలో నుండు సేవకుడు ఎగతాళి చేయగా వీరు శాస్త్రములు వదలి, శస్త్రములచేపట్టి, శ్రీపర్వతము ఎదుటఅడవిలో సైన్యములనుంచి మెరుపు యుద్ధమును సాగించి, పల్లవుల పైకి రాత్రివేళల దండెత్తుచుండిరి. పల్లవులోడి రాజీచేసికొనిరి. బాణరాజులు మున్నగువారి మీాద పన్నులువేసి, కదంబులు రాజ్యమేలు చుండిరి. పల్లవులు వారికి 'పట్టాబంధ' నొసంగి వారి జోలికి రాకుండ వాగ్దానముచేసి, పశ్చిమసముద్రప్రాంతమును వారికే సర్వహక్కులతో నొసంగిరి. 'మయూరవర్మన్' (345-370) అను మొదటిరాజు తమ దేశములో బ్రాహ్మణులు తక్కువగానుండుట గమనించి, ఆర్యావర్తము నుండి బ్రాహ్మణుల రావించి, దేశమును 64 భాగములుగా విభజించి వారికొసంగెను. కాకుస్థవర్మ క్రీ. శ. 435-450 ప్రాంతమున గుప్త, గంగరాజులకు తన కుమార్తెల నొసంగెనని తాళ్గుండిశాసనము తెల్పును. వీరు పల్లవరాజులకు బద్ధవిరోధులైయుండిరి. వీరు జైనమతాభిమానులై, జైనుల పోషించుచులనేకధర్మములొసంగిరి.వనవాసిలోని "మధుకేశ్వర" వారి కులదేవత. క్రీ. శ. 566 నాటికి పశ్చిమ చాళుక్యుల విజృంభణవలనకదంబరాజ్యమ స్తమించెను. ఈకదంబరాజులు శైవులనుటకుగాని, శివలింగముల బూజించిరనుటకుగాని, శ్రీశైలములోని స్వామిభక్తులనుటకుగాని ఆధారములులేవు. వీరి తాళ్గుండి శాసనములో "శ్రీశైలము" అను నామము మాత్రము పేర్కొనబడెను.

పల్లవరాజులకు, విష్ణుకుండిన రాజులకు సంతతము విరోధములున్న, బౌద్ధ జైన మతముల నాశనమే వారి ప్రధానాశయము. పల్లవరాజులు 21 మంది "కంచి" రాజధానిగా జేసికొని కృష్ణకు దక్షిణభాగమంత క్రీ. శ. 200నుండి క్రీ. శ. 630 వరకు పాలించిరి. వీరిలో రెండవ 'శివస్కందవర్మ' ధాన్యకటకము, విజయపురి, నాగార్జునకొండలను నాశనముచేసి అశ్వమేధ, రాజసూయ యాగములుచేసి, బౌద్ధస్థూపము లున్నచోట హిందూ ఆలయముల ప్రతిష్ఠ చేసిరి. వీరు శ్రీశైలస్వామిని ఆరాధించినట్లు ఆధారములు లేవు. ఆకాలమున కడప, కర్నూలు జిల్లాలను రేనాటి చోళులు పాలించిరి. వీరు స్వామిభక్తులని చెప్పవీలులేదు. విష్ణుకుండిన రాజులు పల్లవరాజుల నోడించి క్రీ. శ. 350 నుండి 610 వరకు రాజ్యపాలనచేసిరి. మాధవవర్మ మున్నగురాజులు అశ్వమేధ, రాజసూయాది యాగములు చేయుటయేగాక బౌద్ధులదగు అమరావతి స్థూపమును ధ్వంసముచేసి, ఆ స్థానములో 'అమరేశ్వరాలయము'ను నిర్మాణ మొనర్చిరి. త్రిలోచన పల్లవుని, కరికాల చోళుని, రెండవమాధవవర్మకలసి ఓడించిరి. వేదపండితులకు గోదావరి తీరములో ననేక అగ్రహారము లిచ్చినది, విష్ణుకుండిన రాజులే. అగ్రహార, దేవాలయాది ప్రతిష్ఠలవల్ల విద్యాసంపన్నులైన బ్రాహ్మణుల కుపాధి హెచ్చుగా గలుగునని ఉద్దేశించి, అనేకచోట్ల బ్రాహ్మణాగ్రహారముల నొసంగిరి. శ్రీశైలముమీద శివలింగపూజ వీరికాలమునుండి ఆరంభమైనట్లు కాన్పించుచుండుటచేత, వీరే శ్రీశైలస్వామి పాదభక్తులమని చెప్పుకొనుటచేత రేనాటిచోళులు పల్లవులు,

ఈవిషయమును పేర్కొనకుండుటచేత క్రీ. శ. 450 ప్రాంతము నుండి శ్రీశైలస్వామి పూజ ఆరంభమని, క్రీ. శ, 550 నుండి చంద్రవతీదేవి పూజవలన భ్రమరాంబపూజ ఆరంభమని నేను తలంచుచున్నాను.

3. శ్రీ శై ల రా జ్య ము

క్రీ.శ. 5వ శతాబ్దమునుండి, ఇచటఅరణ్యము ఛేదించ బడి ఒక పట్టణమేర్పడినట్లు కాన్పించుచున్నది. చోళులు, పల్లవులు, కదంబులశాసనములలోను, తమిళగ్రంథములలోను, కైఫీయతులలోను, "శ్రీశైలము"పేరు కాన్పించినది. శ్రీనాధుని కాలమునాటికిది గొప్పపట్టణమనిచెప్పవచ్చును. ఇదిఒకప్పుడు గొప్పనగరమని, ఇచటశిథిలముల, ప్రాచీన పట్టణముల, కోట గోడల, పవిత్రమైన ఆలయముల, చెరువుల, బావుల జూచి నపుడు ప్రాచీన పౌరులు మహోన్నతభాగ్యము ననుభవించి రని చెప్పవచ్చును.

(Kurnool Dt. manual–P 5 'Srisaila plateau which is in the vicinity of the above was in former times inhabited. The remains of ancient towns, fort walls, sacred temples, revived tanks and walls testify to the prosperity of the former residents.")

ఈమైదానము నెల్లూరు, కృష్ణాజిల్లాల వారికి పశువుల బీడుగాఉండెడిది. క్రీ. శ. 16వశ.రాగిశాసనములలోశ్రీశైలము తీర్థయాత్రాస్థలముగా పేర్కొనబడినది. శివాజిగోపురమునకు

వాయువ్యదిశగా నరణ్యములో బయనించగా నచట ఆలయములు, గుళ్ళు, శాసనములు కాన్పించినవని, నామిత్రుడొకడు చెప్పినాడు. ఈ శిథిలమందిరభాగములన్ని శ్రీశైలరాజ్యమునకు ముఖ్యనగరమైన శ్రీశైల పట్టణమునకు జెందియున్నవని చెప్పవచ్చును. కడప, చాగలమర్రి, సిరువేలు, నంద్యాల, శ్రీశైలముగలసి శ్రీశైలరాజ్యముగానున్నట్లు కాన్పించుచున్నది. అచ్యుత దేవరాయలకాలములో (క్రీ. శ. 1530) నిది ఆయున 17 రాజ్యములలో నొకటిగా గాన్పించినది. కృష్ణరాయల కాలములో శ్రీశైలరాజ్యమునకు ప్రత్యేకాధికారి 'చంద్రశేఖరు' డుండెను. క్రీ.శ. 1839 నాటికిది బ్రిటిష్‌వారి హస్తగతమైనది.

4. సాహిత్యములో శ్రీశైల ప్రశంస

ఆంధ్రభాషలో మొదటిసారిగా శ్రీశైల ప్రశంసచేసిన కవీంద్రుడు "నన్నయభట్టు". (క్రీ. శ. 1000–1050) అర్జునుని తీర్థయాత్రా సందర్భములో "వాగనుశాసను" డిట్లు వ్రాసెను.

దక్షిణగంగ నాదగ్గ యు నొప్పిన
    గోదావరియు జగద్వాదిద్యైన
భీమేశ్వరంబును బెడగగుచున్న శ్రీ
    పర్వతంబును జూచి యుర్విలోన
ననఘమై శిష్టాగ్రహార భూయిష్టమై
    ధరణీసురోత్త మాధ్వరవిధాన
పుణ్యసమృద్ధమై పొలుచు వేఁగీదేశ
    విభవంబుఁ జూచుచు విభుడు దక్షి

ణాంబు రాశితీర్థంబున కరిగి దురిత
హారియైన కావేరీ మహాసముద్ర
సంగమంబు భూసురేశ్వరుల కభిమ
తార్థదానంబు సేసి కృతార్థుడగుచు.

అని శ్రీపర్వతంబును బేర్కొనెను.

కవిరాజ శిఖామణి నన్నెచోడుడు క్రీ.శ. 1100–1135 తన 'కుమారసంభవము'లో తనగురువగు 'జంగమమల్లయ'ను శ్రీ శైలముతోబాటు వర్ణించెను. 'శ్రీనగోత్తుంగమణి శ్రీ సంగత మల్లికార్జున దేవతాకంబై జగంబులం బ్రత్యక్షంబై ప్రవర్తిల్లుట జంగమ మల్లికార్జున దేవుండై' తన గ్రంథమును గురువగు 'జంగమమల్లయ' కంకితమిచ్చుచు గురువుకు, మల్లికార్జున దేవున కభేదము జెప్పెను.

చ॥ గురువున కిష్టదైవమునకుం బతికి గృతిచెప్పిపుణ్యమున్
వరమును దేజముం బడయవచ్చు జగంబులనిశ్చయంబు మ
ద్గురువును నిష్టదైవమును గూర్చు నిజేశుడు దాన నాకుగా
కొరునకునిట్లు సేకురునెయొక్కటలాభములెన్నియన్నియున్.

దీనినిబట్టి గురువు, ఇష్టదైవము, నిజేశుడు అందరు ఒకేపేరు గలవారని, తనకు గాక మరెవ్వరికి యిట్టి లాభము చేకూరదని నన్నెచోడుడు వ్రాసెను. ఈ 'జంగమమల్లయ' శ్రీశైలములోనే తన జీవితశేషము గడపెను.

శైవకవి "పాల్కురికి సోమనాథుడు" తన బసవ పురాణములో పండితారాధ్య చరిత్రలో శ్రీశైల ప్రశంస చేసెను. ఈ రెండు గ్రంథముల నీయన త్రిపురాంతకము

లోను శ్రీశైలములోను ఉండి రచించెను. బసవ పురాణము తృతీయాశ్వాసములో

"శ్రీ గిరి కేగి సచ్చింతా సమాధి
నాగిరిబిల్వ వనాభ్యంతరమున."

అనికలదు. పిడపర్తి సోమన తన బసవపురాణములో "ఒల్లక శ్రీగిరి కరిగి మహోల్లాసత నచట యోగయుక్తుండగుచో." అనెను.

యిట్టి శ్రీగిరి పడమట నమరుచుండు
మేటి సంపదఁ బొదలి కర్ణాటకంబు.

అని బసవపురాణములో గలదు. "సకలేశ మాదిరాజయ్య కూడ కల్యాణి కటకములో బసవని కలసి,తర్వాత శ్రీపర్వతము మీద ఉండి అచటనే మరణించెను." తమిళ, కర్ణాట, ఆంధ్ర, మహారాష్ట్ర దేశములవారు మహాశివరాత్రికి శ్రీశైలమునకేగు చుండిరి. పండితారాధ్యచరిత్ర పర్వత ప్రకరణములో శ్రీగిరి వర్ణన గలదు.

సింగిరి మల్లికార్జునకె
ప్రాణేశ, నెమగె, శ్రీపర్వత దొడయ
మాణిదె నిన్నిభో మల్లికార్జునగె
సింగిరి మల్లయ్య ! శరణెన్నిరయ్య !

మల్లికార్జున పండితారాధ్యులు "శ్రీ మల్లికార్జున శతకము"రచించెను. దానిలో నొక పద్యమిట్లున్నది.

ఉ॥ లోకములెల్ల నీ తనువులో నివ, నీవట ఎంతగల్గుదో
నాకప పద్మసంభవ జనార్దనులాదిగ నెల్ల పెద్దలున్

నీ కొలదింత యంత యననేరక మ్రొక్కెదొడంగిరన్న ని
న్నే కరణిన్ నుతింతు పరమేశ్వర శ్రీగిరిమల్లికార్జునా.

శివపర్వత మల్లికార్జునా! అనుదాని మకుటమిట్లున్నది.

ఉ॥ శ్రీపతి వాక్పతి ప్రముఖదేవతగళ్ వేదసారవా
గ్రూప గళింద కాణదిహ శైవమహాత్వ్యమలన్పబుద్ధియిం
రూపిసలాసమర్థన కృతార్థన దంతహానల్ల దిర్కచి
ద్రూపన వాచ్యనం నుతిపనై శివపర్వత మల్లికార్జునా॥

భక్తులు మల్లికార్జునుని ప్రార్థించు విధానమును "పాల్కురికి సోమనాథకవి" పండితారాధ్యచరిత్రలో నిట్లు వ్రాసెను.

"చిక్కుచు మోకాళ్ళ జేతులూదుచు
వంగుచు వ్రాలుచు తొంగుచుఁ జనుచు
చేదుకో మల్లయ్య చేదుకొమ్మనుచు
గనుకని పాటలగట్టి పాడుదుము."

అట్లే కోటప్పకొండ ఎక్కునపుడు 'చేదుకో కోటయ్య' అని పాడుచుందురు.

పాల్కురికి సోమనాథుడు తన బసవపురాణములోనిట్లు వ్రాసెను.

'సకల తీర్థములకు జనయిత్రి యగుచు
బ్రకటింప నొప్పు శ్రీపర్వతేంద్రంబు.'

త్రిపురాంతకమున "మహేశ్వరులు" కూర్చుండిరి. సోమన పండితారాధ్య చరిత్ర వ్రాయ సంకల్పించెను.

కరమొప్పు దక్షిణకైలాసమనగ
జను సర్వపర్వత సార్వభౌమాధ్య

తను బేర్చ్ శ్రీగిరీంద్రంబు దానవియు
ఆ శ్రీశైలశిఖర
కలితత్రిలోక విఖ్యాతయశః ప్ర
పూర్తియా శ్రీస్వయంభూలింగ చక్ర
వర్తి.....శ్రీమల్లికార్జున లింగ
మూర్తి యొప్పారు సమున్నత మహిమ॥

త్రిపురాంతకములో సోమన బసవ పురాణము వ్రాసెను. (1267) మల్లికార్జునమంటప స్థలిలో శివగోష్ఠీసందర్భమున మహేశ్వరులుండ వారు పండితారాధ్యచరిత్ర వ్రాయుమన సోమన ఆరంభించెను. 'నాగులూటి శేషనారాధ్యుడు' నాగలూటివాసి. ఈయన 'శ్రీపర్వత పురాణము'అను 6 ఆశ్వాసముల గ్రంథము రచించెను. 'పిడపర్తి సోమనాథకవి',చామరసను కర్ణాటకకవి రచించిన 'ప్రభులింగలీల' అను గ్రంథమును ఆంధ్రభాషలోని కనువదించెను. అల్లమ ప్రభుని లీలలు, శ్రీశైలవృత్తాంత మీ గ్రంథమున గలదు. చక్రపాణి రంగనాథకవి "శ్రీగిరినాథ విక్రమము" అను గ్రంథమును రచించుచు శ్రీశైలక్షేత్రమును వర్ణించెను. ఈయ నింకను మల్లికార్జునుని బ్రశంసించుచు కొన్ని గ్రంథములు వ్రాసెను. పైవానిని నేను చూడలేదు.

ఇంకను శ్రీగిరికవి 'శ్రీగిరీశ' అను మకుటముతో నొక శతకమును, శివరాత్రి మాహాత్మ్యమను గ్రంథమును రచించెనని,అక్కనార్యుడనుకవి"శివరాత్రిమాహాత్మ్యమును" రచించి శ్రీశైలమల్లికార్జునుని కంకిత మిచ్చెనని, క్రీ. శ. 1750 ప్రాంతమున "అత్తలూరి పాపకవి" శ్రీశైలఖండమును రచిం

చెనని 'నూతలపాటి పేరరాజు'గారు వ్రాసిరి. శ్రీనాథుని శివ రాత్రి మాహాత్మ్యమును నేను జూచినాను. పింగళి సూరన్న తన 'ప్రభావతీ ప్రద్యుమ్నము' ను తన తండ్రికే కృతి యొసంగి అట్లొసంగుటకుగల కారణముల నిట్లు వ్రాసెను.

మ. గయలోఁ గాశిప్రయాగ శ్రీగిరిని గంగాద్వార, నీలాచలో
జ్జయినీద్వారకలంద యోధ్య మధురన్ సంస్తుత్య పుణ్యస్థలా
గ్రియతన్ వెండియు మించు నైమిశకురుక్షేత్రాదులందర్పణ
క్రియ చేనాపినతమ్ము డెర్రనయొనర్చెన్ దండ్రికాహ్లాదమున్.

పరలోకములోని తండ్రులకిట్లు తర్పణము లిడుటచేత వారు ఆనందము చెందుదురని ప్రాచీనులు నమ్ముచుండిరి.

ఒకకవి శ్రీశైలము నిట్లు వర్ణించెను.

రస, రత్న, ధాతుకందర
మసమాంబిక మందిరంబు - సకలైశ్వర్య
ప్రసవావనదము - భ్రమరా
వసథానము శ్రీ గిరీశ్వరము గిరిపంక్తిన్.

విన్నకోట పెద్దనకవి తన 'కావ్యాలంకార చూడామణి' లో నిట్లు వ్రాసెను.

క॥ ధరశ్రీ పర్వత, కాళే
శ్వర, దక్షారామ సంజ్ఞవరలఁ ద్రివాలిం గా
కరమగుట నాంధ్రదేశం
బగుదారఁ ద్రిలింగదేశ మనదగు గృతులన్.

అప్పకవికూడ శ్రీశైల ప్రశంస చేసెను.

శ్రీనాథుడు కాశీఖండమున నీక్షేత్రము నిట్లువర్ణించెను:—

"రససిద్ధి, రసాయనసిద్ధి, మూలికాసిద్ధి, పాదుకాసిద్ధ్యాదులగు సిద్ధిక్షేత్రంబుల చేతను, శోభితంబై దివ్యామృత నిర్మల శ్రీస్వయం జ్యోతిర్లింగ మూర్తియగు మల్లికార్జున శ్రీమన్మహాదేవునకు నిలవివాసంబై యధిరామంబై దివ్యంబు నగు శ్రీశైలంబు జేరవచ్చె."

బ్రాహ్మణ సంకల్పములో నిట్లున్నది:

'శ్రీశైల శిఖరాగ్ర...చంద్రగుప్త నిరుపమ సంభ్రమ చంద్రవతీ కన్యాపుష్ప...శిఖరేశ్వర, హాటకేశ్వర, ఘంటా సిద్ధేశ్వర...బహుదివ్యౌషధీనాం'... విశల్యకరణీ, సౌవర్ణ కరణీ, సంధానకరణీ,సంజీవకరణీత్యాది దివ్యమూలికాదీనాం.

కల్పతరు, కామధేను, చింతామణి,స్పర్శవేధి అనువీనిని బట్టి అచటి దివ్యక్షేత్రముల, మూలికల పేర్లు కాన్పించును. 'శ్రీగిరీశ్వరసన్నిధానౌ' అని కలదు. సంస్కృతగ్రంథములలో మహాభారతములోను,స్కాంద,బ్రహ్మాండ,వాయు,మత్స్య,పద్మ శివ పురాణములలో శ్రీశైలము పేరు కాన్పించినది. శ్రీశైల ఖండము (3426)శ్రీశైలస్థల రహస్య వివరణము (3432) అను గ్రంథములుగలవు. పురాణముల నన్నిటి బరిశీలించిన ఒక విద్వాంసు డిట్లు వ్రాసెను. (V. K. Ramachandra Dikshit Puranic Indix III) శ్రీపర్వతమొక కొండయని, భారత భూమిలోగలదని, శివునికి ప్రియమైన శ్రాద్ధాది క్రియలుజరుపుటకు అర్హమైనదని ఈయనవ్రాసెను. గుప్తరాజులకాలములో పురాణరచన ఆరంభమని విద్వాంసులు వ్రాయుచున్నారు. కనుక క్రీ. శ. 5వ శతాబ్ది నాటికే ప్రజలు శ్రీశైలము నెరింగిరని, తీర్థయాత్రాస్థలముగా గుర్తించిరని చెప్పవచ్చును. 'రస

రత్నాకరము' అను వైద్యగ్రంథములో గూడ శ్రీశైలముపేరు కాన్పించుచున్నది. రసఖండము, రసేంద్రఖండము, వాద ఖండము, రసాయనఖండము, మంత్రఖండము అని దీనిలో 5 భాగములున్నవి. నిత్యనాథసిద్ధుడు, సిద్ధనాగార్జునుడు అను వారు రసరత్నాకరమును వ్రాసిరి. నిత్యనాథుని రసరత్నాకర ములోని రసాయనఖండములో నిచటిమూలికల, రాళ్ళ, మట్టి వర్ణనగలదు. రసాయనఖండమునుబట్టి చూడగా ఇచట నొక పరిశోధనా కేంద్రముగలదని చెప్పవచ్చును. బ్రాహ్మణసంకల్ప ములో శ్రీశైలముపేరు పలుమార్లు తగులుచున్నది. భారతదేశ ములోగల ద్వాదశలింగములలో శ్రీశైలము పేర్గాంచియున్నది.

1. సోమనాథ (సౌరాష్ట్ర) 2. మహాకాళేశ్వర (ఉజ్జయిని) 3. మల్లికార్జున (శ్రీశైలము) 4. అమరేశ్వర (ఓంకార మంధాత) 5. వైద్యనాథ 6. భీమశంకర 7. రామే శ్వర (రామేశ్వరము) 8. నగేశ (దారుకావనం) 9. విశ్వేశ్వర (కాశి) 10. త్ర్యంబక 11. కేదారేశ్వర 12. ఘుశ్రునేశ. ఇంకను శైవక్షేత్రములు అని పేర్గాంచిన 1. శ్రీపర్వతము 2. ద్రాక్షా రామము 3. కాళేశ్వరములలో శ్రీపర్వతము ముఖ్యమైనది. వీనిని బట్టియే 'త్రిలింగ' యనుపేరు వచ్చినదని కొందరు వ్రాసిరి. 'శ్రీశైలశిఖరం దృష్ట్వా పునర్జన్మ నవిద్యతే' అను ఆర్యోక్తి చాలకాలమునుండి వచ్చుచున్నది. శంకరాచార్యుల వారువ్రాసిన 'ద్వాదశ జ్యోతిర్లింగ స్తోత్రములో శ్రీశైల ప్రశంస గలదు.

శ్రీ శైల సంగే విబుధాతిసంగే
తులాద్రి తుంగేఽతిముదా వసంతమ్

తమర్జునం మల్లిక పూర్వమేకం
నమామి సంసార సముద్ర సేతుమ్.

ఇంకను శ్రీశైల శిఖరమును దర్శించిన మాత్రమున జన్మరాహిత్యము గల్గునని ఆర్యోక్తి గలదు.

"దర్శనా దేవ శ్రీశైలే పునర్జన్మ న విద్యతే.

'భ్రమరాంబాష్టకము' అను చిన్న పుస్తకములో 'భ్రమరాంబాదేవి' ప్రశంస గలదు. "శిష్టచేతువు క్రూరజనులను శ్రీగిరి భ్రమరాంబికా!" అను పద్యపాఠములో భ్రమరాంబ స్తవముగలదు. ఇంకను కన్నడ భాషలో అక్కమహాదేవి, అల్లమ ప్రభువు, సిద్ధరామన్న మున్నగు వారు వ్రాసిన తత్వములు గలవని పండితులు వ్రాసినారు. అందు శ్రీశైలప్రస్తావన గాన్పించుచున్నది. 'హేమారెడ్డి-మల్లమ్మపురాణము, రేవణ సాంగత్యము, శివరాత్రి మహిమ, రేణుక విజయము, అక్కమహాదేవి రగడ మున్నగు కన్నడ గ్రంథములలోను ఈ క్షేత్ర మహిమ వివరింపబడినది' అని శ్రీ బులుసు వేంకటరమణయ్య గారు 'తన శ్రీశైలక్షేత్రము' అను గ్రంథమున వ్రాసినారు. ఈ కన్నడ గ్రంథములను నేను చూడలేదు.

తమిళములో 'తేవారం' (దేవహారము) అను గ్రంథములో అప్పర్, సుందర్, సమ్మందర్' అనువారు రచించిన పద్యములు గలవు. వీరు శ్రీశైలక్షేత్రమును బ్రశంసించిరి.

ఈ ప్రకారము సంస్కృత, ఆంధ్ర, కన్నడ, తమిళ భాషలలోని గ్రంథములలో శ్రీశైల ప్రశంసగలదు. ఆయా సందర్భములలో శాసనములలో నీవేరెట్లు ఉదాహరింపబడినది వ్రాయబడినది.

5. తే వ రం

(క్రీ. శ. 7వ శతాబ్దము)

క్రీ. శ. 6వ శతాబ్దములో జైనమతము వృద్ధిలో నుండెను. 1వ మహేంద్రవర్మ (క్రీ. శ. 600–630) మొదట జైనుడు. ఈయన 'మత్తవిలాసప్రకరణము' లో కాపాలికుల, పాశుపతుల విమర్శించెను. కొండరాళ్ళతో దేవాలయము లారంభముచేయుటము ఈయనకాలములో నారంభమాయెను. 'అప్పార్' అను శైవయోగివలన 'మహేంద్రవర్మ' అను పల్లవ రాజు శైవుడాయెను. సంబందార్ అను శైవయోగికూడ జైనుల సిద్ధాంతముల ఖండించుచు మధుర ప్రాంతముల దిరుగు చుండెను. అప్పార్ (తిరునావుక్కారసర్) పల్లవదేశములో శైవమత ప్రచారము చేయుచుండెను. అప్పార్, సంబందార్, సుందరార్, అనువారు కొన్ని భక్తిరస సంబంధమగు పద్య ములు రచించిరి. ఇవియన్ని 'తేవరం'లో నున్నవి. శ్రీశైల మల్లికార్జునస్వామిని గూర్చి పాడిన పద్యములు 'తేవరం'లో నుండుటచేత, అప్పార్, సంబందార్ 'అనువారు శ్రీగిరిస్వామిని దర్శించిరని స్పష్టముగా జెప్పవచ్చును. మాణిక్యవాచకర్ అను మరియుక శైవభక్తుడు 'తిరువాచకము' అను గ్రంథ మును లిఖించెను. ఈయన శ్రీశైలస్వామిని జూచినట్లు అందు లేదు. కనుక శ్రీశైల దేవాలయము ప్రథమముగా నేర్పడిన తరువాత, క్రీ. శ. 7వశతాబ్దములో ప్రథమపర్యాయము శ్రీశైల స్వామిని దర్శించిన భక్తులు, 'అప్పార్, సంబందార్' అను వారుగా గాన్పించుచున్నారు. మహేంద్రవర్మ గొప్ప మేధావి,

యని, సైనికుడుగానుండి కవియాయెనని, సంగీత విద్వాంసు డని, శిల్పియని, మతసంస్కర్తయని, కాలాముఖుల ఆచార ముల దన గ్రంథమున బేర్కొన్నవాడని, ఈయననుగూర్చి విద్వాంసులు ప్రశంసించిరి. ఈయన కాలమున శైవభక్తుల గేయములు తేవరములో గూర్చబడినవి.

6. శ్రీ శంకరాచార్యులు
(క్రీ. శ. 788-820)

మండన మిశ్రుని ఓడించిన తర్వాత, శ్రీ శంకరుడు ఆయనను సురేశ్వరాచార్యుడను పేరుతో శిష్యునిగా స్వీకరించి దిగ్విజయమునకు బయలుదేరెను. ఈయన వెంట ఇతర శిష్యులుకూడ నుండిరి. కొంతకాలమునకు శంకరుడు శ్రీశైలమునకు జేరెను. హాటకేశ్వరముకు దగ్గరగా ఈయన తపస్సుచేసికొనెను. (పాలధార, పంచధార-మఱ్ఱిచెట్టుగలదు) మనోహరమైన ఈ ప్రదేశములోజేరి, శ్రీశైలమల్లికార్జునుని, భ్రమరాంబను సేవించి, మల్లికార్జునునిమీద "శివానంద లహరిని' 'భ్రమరాంబమీద' భ్రమరాంబాష్టకమును రచించెను. శివానందలహరిలోని రెండుశ్లోకములలో శంకరుడీ క్షేత్రమును ప్రశంసించెను.

సంధ్యారంభ విజృంభితం శ్రుతిశిరస్థానాంతరాధిష్ఠితం
సప్రేమ భ్రమరాభి రామమసకృత్ సద్వాసనాశోభితం
భోగీంద్రాభరణం సమస్త సుమనః పూజ్యంగుణావిష్కృతం
సేవే శ్రీగిరి మల్లికార్జున మహాలింగం శివాలింగితమ్.

క్రీ. శ. 8 వ శతాబ్దమున నీ ప్రాంతమున 'కాపాలికులుండిరి. వారినిగూర్చి మహేంద్రవర్మ (క్రీ. శ. 600-630) అనుపల్లవ రాజు తన 'మత్తవిలాస ప్రహసనము'లో నుల్లేఖించెను. 'కాపాలి' పేరుతో వీరు శివునారాధించుచు నరుల బలి యిచ్చుచుండిరి. "హుయాన్ సాంగు" వ్రాతలబట్టికూడ ఆయన లోకాయతుని 40వాదనల ఖండించెనని, హర్షునిసభలో భూతులు నిర్గ్రంధులు, కాపాలికులు, సాంఖ్యులు, వైశేషికులుండిరని తెలియుచున్నది. ఒకనాడు శ్రీశైలములో శంకరుడు ధ్యాన నిమగ్నుడై యుండెను. కర్ణాటక ప్రాంతము కాపాలికా కీర్ణమై యుండెను. ఒక కాపాలికుడచట కేతెంచి, శంకరుని సుందరాకృతిని గాంచి, ఆనందము జెంది 'కాపాలికి దగిన నరబలి దొరకినదని, మనంబున దలచి, శంకరుని ధ్యానము నుండి లేపి, ఒక చక్రవర్తి శిరంబునుగాని, గొప్పసన్యాసి తలనుగాని ఒసంగినచో 'కాపాలి' దేవుడు ప్రత్యక్షమగునని చెప్పి అతనిని బలియిచ్చుట కనుమతి కోరెను. శంకరుడు మందస్మిత సుందర వదనారవిందుడై, తనకు సంబంధించినంత వరకు తనకెట్టి అభ్యంతరములేదని, తనశిష్యులేదైన అభ్యంత రము పెట్టవచ్చని, వారిని దొలగించు ఉపాయము చేసికోవలె నని చెప్పెను. కాపాలికుడు దీని కంగీకరించి, ఒక ఖడ్గమును దెచ్చి శంకరుని శిరంబును ఖండింప బోయెను. ఆ సమయ మున శంకరుని శిష్యుడు "పద్మపాదుడు" ఆయనకు రక్షకు డుగానుండెను. తన గురువు కేదో ఆపదగల్గనున్నదని ఆయన యోగశక్తివలన నెరింగి, నృసింహ మంత్రమును జపించి శంకరుని చెంత కరిగెను. లక్ష్మీనృసింహాస్వామి వెంటనే

ప్రత్యక్షమై, కాపాలకుని దేహమును ఖండించి, శంకరుని కాపాడెను. నరసింహస్వామి సగము సింహము, సగము మనుష్యుని ఆకృతిలో నుండెను. శంకరుడు చూచి ఆనందించి ఆశువుగా 'నృసింహస్తోత్రమును' జదివెను. తరువాతఅహోబలమేగి నృసింహస్వామిని దర్శించి వచ్చెనని కొన్ని గ్రంథములు, శ్రీశైలమునుండి గోకర్ణమేగెనని కొన్ని గ్రంథములు తెల్పుచున్నవి. 'చిద్విలాసీయ శంకర విజయము' లోను, ఆనందగిరి శంకర విజయము' లోను శంకరుడు శ్రీశైలమును దర్శించిన వృత్తాంతము గలదు.

శంకరుని జన్మ తేదీని గూర్చి భిన్నాభిప్రాయములు గలవు. 'శంకర మందార సౌరభమును'బట్టి ఈయన క్రీ. శ. 788 విభవనామ సంవత్సర వైశాఖ శు. 10 న జన్మించెనని తేలుచున్నది. పాశ్చాత్య విద్వాంసు లనేకులు దీని నంగీకరించిరి. కనుక శంకరుని శ్రీశైలయాత్ర క్రీ.శ. 815 ప్రాంతమున జరిగి యుండును. కాపాలికుడు శంకరుని వధించబోయిన వృత్తాంతము 'ఉజ్జయినీ'ప్రాంతమున జరిగెననికొన్ని గ్రంథములు వ్రాయుచున్నవి; కాని శ్రీశైలప్రాంతముననే జరిగెనని నేను తలంచుచున్నాను. 'శ్రీశైలశిఖరం దృష్ట్వా పునర్జన్మ వివర్జతీ' అని చాలకాలమునుండి వినవచ్చుచున్నది.

శ్లో॥ శ్రీశైల శృంగే వివిధ ప్రసంగే
శేషాద్రి శృంగేఽపి సదావసంతమ్
తమర్జునం మల్లిక పూర్వమేనం
నమామి సంసార సముద్రసేతుమ్.

శంకరులవారు శ్రీశైలమును గూర్చి యిట్లు గానముచేసిరి.

> సిద్ధిం తథా విథమనో నిలయాం సమాధౌ
> శ్రీశైల శృంగకుహరేషు కదోపలప్స్యే
> గాత్రం యదామమంతా పరివేష్టయాతి
> కర్ణే యదా విరచయంతి ఖగాశ్చసిద్ధమ్॥

నాదేహమును శ్రీశైలములో మొలచిన తీగలు ఎపుడు కప్పునో, నా చెవిగూడలలో గూళ్ళుకట్టుకొని ఎప్పుడుండునో! శ్రీశైలశిఖరములోని గుహలలో మనోలయము అయ్యే సమాధిసిద్ధిని ఎపుడు పొందుదును ?

7. కల్యాణి ప్రభువు త్రైలోక్య మల్లచాళుక్యుడు
(క్రీ. శ. 1058)

శ్రీశైలమును దర్శించిన రాజులలో మొదటివాడు ఈ ప్రభువుగా గాన్పించుచున్నాడు. క్రీ. శ. 1058 మాఘ బ. ౨ న ఈ స్వామిదర్శనము చేసికొన్నట్లు శాసనాధార ములు లభ్యమగుచున్నవి. స్వామికి కొన్ని ఈనాము లిచ్చుటయే కాక, యాత్రికులమీాద పన్నులు వసూలుచేయు వ్యాపారనరించెను. ప. చాళుక్యరాజు సోమేశ్వర త్రైలోక్య మల్ల (క్రీ. శ. 1042–1068) చోళరాజ్యమును జయించి, కాంచీనగరమును దగ్ధముచేసి, కంచి చోడరాజు నోడించి కుంతలదేశ దక్షిణసరిహద్దులలోనికి బ్రవేశించెను. వెనుకకుతిరిగి సిద్ధవాడినాడు (సిద్ధవటం) దాటి తన ముఖ్యసేనానికి కొన్ని

గ్రామములొసగి శ్రీశైలమున కేగెను. అచట ఈయన భార్య "మైలాలదేవి" ఒకసత్రమునుస్థాపించి, వేదపఠనమునకొక పాఠశాల నేర్పరచి, వీని పోషణార్థము శివపురము, జూటూరు, కలుగొట్ల గ్రామముల నొసంగెను. ఈయన కుమారుడు 'భువనైకమల్లుడు' ఈ దానమును తిరిగి స్థిరపరచి, (క్రీ. శ. 1059) ఎర్రమరం గ్రామ ఆదాయమును గూడ పైవానికి జేర్చెను. 1922మార్చి Annual Epigraphyలో నీ విషయము గలదు. "ప. చాళుక్య ప్రభువు 1వ సోమేశ్వరుని పట్టమహిషి మైలాలదేవి, సేనాని, బల్లవరుస అనువారు శ్రీశైలములోని మల్లికార్జునదేవుని, పాతాళగంగను దర్శించి, కాలాముఖాచార్యుడగు గంగరాశి భట్టారకుని శిష్యుడగు 'సురేశ్వర పండిత దేవుని' హస్తములలో నుదకమును బోసి, దేవుని ఎదుట అనేక దానధర్మములుచేసిరి. ఈఆచార్యుడు మోసంగిలోని బ్రహ్మేశ్వర ఆలయమునకు ప్రధాన అర్చకుడు. రెండవ సోమేశ్వర భువనైకమల్లుడు కూడ (1068-76) శైవభక్తుడు. జైనుల నణచుటకు కాలాముఖ శైవుల నత్యధికముగా నాదరించసాగెను. ఆకాలములో కాలాముఖ శైవులు విశేషమైన పలుకుబడి గల్గియుండిరి వీరి నివాసము 'శ్రీశైలము' అగుట చేత ఆ క్షేత్రము కాలాముఖులకు నిలయమైయుండెను. ద్రవిడ, కర్ణాటక దేశములోని బౌద్ధ జైనమతముల నణచుటకు దక్షిణమున శ్రీశైలమును, కృష్ణకు దక్షిణముగా బౌద్ధ జైన మతములనణచుటకు ధాన్యకటకమును, (అమరావతి) కృష్ణకు ఉత్తరముగా ఆ మతప్రచారము జరుగకుండుటకు విజయవాడను, (బెజవాడ) తీవ్రవాద శైవులైన కాలాముఖులు శైవ

కేంద్రములను, కాలాముఖ మతముల నేర్పరచిరని తెలియు చున్నది.

శ్రీశైలము కైఫీయతులో త్రిభువన మల్లరాయలు జగదేక మల్లదేవరాయలు, గర్భగుడి, ముఖమంటపములోను స్తంభాలపైన 'హాళె కన్నడము'లో వ్రాయించిరని, అవి జిడ్డు తగిలి ఉన్నవని వ్రాయబడియున్నది.

ఇంకొకచోట ' త్రైలోక్య మల్లరాయలవారి పాదపద్మ శ్రీమత్ప్రియరశి మైళాదేవియరు శక 980 విళంబి వైశాఖ పౌర్ణమి సోమవారము - శివపురం శిలాశాసనము, కందనోలు, శివపురం ఉ. చెరువు, సిద్ధేశ్వరుని దేవాలయము ఉత్తరము ధారాపూర్వకముగా పాతిఉన్నరాయి-కన్నడ అక్షరములు" అని ఉన్నది.

2వ భాగము : బ్రహ్మేశ్వరాచార్యరు గంగరాశి భట్టారక శిష్యరు సురేశ్వరా పండితులు - గ్రామములు. చతుర్దిశలు - పొలిమేరలు.

3వ శాసనము : కపిలహా దేవి.

991 - సౌమ్య సం. ఆషాఢ 30 మంగళవారము సూర్యగ్రహణము - శ్రీశైల సత్రము, శివపురం సత్రము - గంగరాజు శిష్యుడు సురేశ్వరాచార్యులు - ఉభయులకు బ్రహ్మేశ్వరాచార్యులు శివపురము యిచ్చెను." కొలది దోషములున్నను, పాశ్చాత్య విద్వాంసులు 150 ఏండ్లనాడు శ్రీశైలములోని వివిధభాషలలోని శాసనముల బరిశీలించి, కైఫీయతులోని కెక్కించిరి. పాల్కురికి సోమనాధకవి

'పండితారాధ్య చరిత్ర'లో పర్వత ప్రకరణములో 'బల్లాళ మహారాజదంపతులు శ్రీశైలమును దర్శించి యిచట మఠము లను గట్టించిరని వ్రాసినారు. ఆలయముకు దగ్గరనే ఈమఠము లున్నవి.

8. జంగమమల్లయ్య

(క్రీ. శ. 1050-1150)

ఈయన 'నన్నెచోడుని గురువు. జంగమమల్లికార్జును డని, జంగమ లింగంబగు మల్లికార్జునుడని, జంగమమల్లయ యని, జంగమ మల్లికార్జున దేవుడని, మల్లికార్జునమునియని, మల్లికార్జున మునినాథుడని, నన్నెచోడుడు కుమారసంభవ ములో ప్రశంసించెను. కవీంద్ర గాయకబుధస్తుతుడని, ముని పుంగవుడని, సుజనస్తుతుడని, అఖిల జగద్గురువని, నిఖిల విద్యాగురుండని, నిర్వాణ యోగియని, సువర్ణసవర్ణ శరీరు డని, ఆత్మతత్వజ్ఞుడని, నిర్మలమతియని, సదాకల్యాణి అని మునిశిఖామణియని, హంసుండు, పరమహంసుండు అని, అచల భావముగల జంగమ మల్లయయని, సంసార పద విముక్తుడని, వేదషడంగ శాస్త్రపురాణేతిహాసాగమాది సకల కళాస్వరూపా పార వాణీధరుడని, భూదేవకుల శేఖరుడని, సద్భూసుర ముఖ్యుడని, విప్రమునిపుంగవుడని, మునీంద్రవర శిఖామణియని, సన్మునీంద్రారాధ్యుడని, శివయోగతత్పరు డని, మితభాషియని, సుధీలోక స్తుతుడని, మహాత్ముడని

నన్నెచోడుడు తనగురువును వర్ణించెను. కొన్నిచోట్ల శివునితో నభేదమును వర్ణించెను. ఈ వర్ణనలబట్టి జంగమమల్లయ్య కాలాముఖ తపోధనుడని ఎచటనులేదు. శివయోగి యని ఆరాధ్యుడని ఉండుటచేత శైవమతములోని మరియొకశాఖకు జెందిన వాడని స్పష్టపడుచున్నది. కాలాముఖమను పదము నన్నెచోడుని కుమారసంభవములో నెచటను గాన్పించదు. కాలాముఖమునకు మహావ్రతమని నామాంతరముగలదు. ఈ పదమొక్కచోట మాత్రము తగులుచున్నది.

మ॥ హరికంకాలము చేతిముద్రదివిజేంద్రాస్థుల్ సుభూషావళుల్
గరళం బభ్యవహార మంతక తనుక్షారంబు మైపూత పం
కరుహాసీన శిరః కపాల మురు భిక్షాపాత్రగా విశ్వసం
హరువర్తించుమహావ్రతోపహతిసేయుంబూననీప్రాప్తియే.

ధ్యానముద్వారా నిర్వాణము లభించునని దానికి ఆరు ముద్రలు గలవని క్రీ శ. 12వ శతాబ్దిలోని శ్రీరామానుజాచార్యులు వర్ణించిరి. అవి 1) హారము, 2) స్వర్ణభూషణము, 3) చెవిపోగు, 4) శిరోభూషణము, 5) బూడిద, 6) పవిత్రమైన జన్నిదము. మల్లయ్యకు నిర్వాణయోగిఅని పేరుండుట చేత, పైవానిని ధరించి ధ్యానయోగముద్వారా నిర్వాణము పొందుటచేత ఈయన కాలాముఖయోగికాదు.

కాలాముఖులకు ఈ క్రింది వ్రతములున్నట్లు రామానుజాచార్యులవారు వ్రాసిరి. (1) పానార్థమై మనుష్యుని పుఱ్ఱె (2) మృతులైన వారి భస్మమును శరీరముమీద పూయుట (3) నరమాంసము భక్షించుట (4) ఒక గదను చేత ధరించుట (5) మద్యముతో నిండిన పాత్రను దేవతా

రాధన కుపయోగించుట. వీరి ముఖ్యదేవాలయము శ్రీశైలములో గలదని పాశ్చాత్య విద్వాంసులు వ్రాసినారు.

(James Hastings - Ency. of religions. II.)

కాని ఈఆలయము సమస్త శైవులకు పూజ్యస్థానము. దక్షిణ దేశములోని ఈ ఒక్క దేవాలయములోనే సమస్త జనులు అన్ని మతములు, కులములవారు, స్త్రీ పురుషు లెల్లరు లింగ భేదము లేకుండా, ఈ స్వామి పూజలో పాల్గొందురు. ("It is however, the only temple in the south where all castes and creeds, both men and women can join in the worship.") శ్రీశైలములో లింగమునుకూడ తాకి ప్రతిభక్తుడు, భక్తురాలు పూజించటను నేను కండ్లార గాంచినాను. అట్టి పవిత్రస్థలమునకు 'జంగమమల్లయ్య' వచ్చి యిచట జీవితశేషమును గడపెను. కాలాముఖుల వ్రతము లేమి జంగమమల్లయ్య కున్నట్లు కాన్పించవు. క్రీ. శ. 5-11 శతాబ్దమువరకుఉన్న 63మంది శైవభక్తులవలెనే జంగమమల్లయ్య యోగానుష్ఠానపరుడై కాలము గడపెను. క్రీ శ 2వ శతాబ్ది నుండి అనేక శైవశాఖలు భారతావనిలో నావిర్భవించినవి. లకుల (లకులిన్, లకుటిన్, లకులీశ, నకులీశ) పాశుపత, మహేశ్వర, ఆరాధ్య, కాపాలిక, కాలాముఖ మున్నగు శాఖలు శైవములో గాన్పించుచున్నవి. ఇందులో జంగమ మల్లయ్య ఏ శాఖకు జెందినవారు? "పరమ శ్రీనగోత్తుంగ మణిశ్రీసంగత మల్లికార్జున దేవతాకంబై జగంబులం బ్రత్యక్షంబై ప్రవర్తిల్లుట జంగమ మల్లికార్జున దేవుండె" అను నన్నె చోడుని వచనమునుబట్టి మల్లికార్జునస్వామియే జంగమ మల్లి

కార్జునుడై వెలసెనని, ఆయన కూడ శ్రీశైలమున నుండెనని స్పష్టపడుచున్నది.

ఈ మల్లయ్య శ్రీశైలములోని 'బిల్వవనము' లో నున్నట్లు కాన్పించుచున్నది. ఈ గురువే నన్నిచోడునికి వివిధ భాషలు, కవిత్వము, ఆధ్యాత్మిక విద్య బోధించియుండెనని తోచుచున్నది. 'మల్లయ్య' ఎవరో మనము పరిశోధించి కని పెట్టవలయును. కె. వెంకట నారాయణగారు, ఈ మల్లయ్య పశ్చిమచాళుక్యులయొద్ద దండనాథుడుగా నుండెనని తనఆంధ్ర వాఙ్మయచరిత్రలో వ్రాసెను. బసవపురాణమునుబట్టి ఈయన కర్ణాటక దేశీయుడని కొన్నాళ్ళు 'కల్లకురికిప్రభువుగా' జేసెనని, తర్వాత సన్యసించి శ్రీశైలములో దపం బాచరించి శిష్యుల కుపదేశ కర్తయాయెనని తెలియుచున్నది. చిలుకూరి వీరభద్రరావుగారిట్లు వ్రాసిరి. "ఈయన పశ్చిమచాళుక్యుల కడ దండనాథుడుగానుండి సన్యసించిశ్రీశైలక్షేత్రమున మల్లికార్జున దేవునిసమ్ముఖంబున నివసించుచు ననేకమందిశిష్యులకు వీరశైవ మతంబును బోధించి మతవ్యాపనముకై, వారిని దేశదేశములకు బంపెను. బసవేశ్వరుడీయన శిష్యుడు. ఈయన శిష్యుడు పాల్కురికి సోమనాథుడు." నారాయణరావుగారు, శివతత్వసార గ్రంథకర్త 'పండితారాధ్య మల్లికార్జునుడని'నన్నెచోడుని గురువు 'మల్లికార్జునయోగి యని ఈయన పశ్చిమచాళుక్యుల యొద్ద దండనాథుడుగానుండి సన్యసించి శ్రీశైలములో దపం బాచరించి శిష్యుల కుపదేశ కర్తయాయెనని, క్రీ. శ. 1030-1140 వరకుండెనని నన్నెచోడు డితనిని గురువుగాను, కృతి కర్తగాను చెప్పుకొనెనని ఇంకను బసవేశ్వరుడు కూడ యితని

బోధనామృతము గ్రోలెనని, శైవవాఙ్మయమునకు బ్రహ్మ యని, ప్రథమ కవిశిష్యుడు నన్నెచోడుడని వీరు వ్రాసిరి. ఈ విషయములు కొంతభాగము చారిత్రక సత్యములుగాగాన్పించినవి. బసవేశ్వరుడు క్రీ.శ. 1167 లో మరణించుటచే ఈయన తండ్రి క్రీ.శ. 1100 ప్రాంతముననుండియుండవలెను. ఈయన జంగమమల్లయ్యతో క్రీ. శ. 1100 ప్రాంతమున మాటాడి యుండవచ్చును. వీరభద్రరావుగారు, వేంకట్రావుగారు వ్రాసినట్లు మల్లయ్య శిష్యుడు నన్నెచోడుడు క్రీ. శ. 1130–1140 ప్రాంతపువాడని చెప్పవచ్చును. కానిదండనాథుడైన మల్లయ్య ఈయన ఒక్కరేనా ? ఈ విషయము చాలాకాలమునుండి నామనంబున ఘనంబుగ బాధించుచున్నది.

పాల్కురికి సోమనాథ కవి రచించిన బసవపురాణము ద్వితీయాశ్వాసములో నిట్లున్నది.

మల్లరసను నొక మండలేశ్వరుడు
దొల్లి యిట్టుల రాజ్యమొల్లక విడిచి
శ్రీగిరికేగి సచ్చిం తాసమాధి
నాగిరి బిల్వవనాభ్యంతరమున
నున్నవారని వారి యురుభక్తిగుణమ
హోన్నతికయు, ధ్యానయోగసంపదయు
శివభక్తి తత్త్వానుభవ సమగ్రతయు
శివభక్త గణములచే వినఁబడుడు
నప్పుడు శ్రీగిరి కరుదెంచి రర్థిఁ
జొప్పారు మల్లరసును జూచు వేడ్క
రయమందగా మాది రాజయ్యగారు."

ఈయన "సకలేశ్వరు మాది రాజయ్య; పిడపర్తి సోమన" కూడ నీ విషయమును తన 'పద్యబసవపురాణము' లో నిట్లు ల్లేఖించెను.

క॥ మల్లరసన తొల్లి మహీ
వల్లభుడీ రీతి రాజ్యవైభవము మదిన్
ఒల్లక శ్రీగిరి కరిగి మ
హోల్లాసత నచట యోగయుక్తుండగుచున్.

క॥ ఆగిరి బిల్వవనంబున
యోగంబున శంభుభక్తి యోగంబును జె
న్నౌ గరిమంబుగ నొందుట
బా గొప్పగ వినియె శంభుభక్తులచేతన్.

సకలేశమాది భూపాలుడు వచ్చి, మూడేండ్లుండెనని ఆయనను 'మల్లరసతి భక్తిని గౌగిలించెనని, మాదిరాజు, మల్లరాజుతో నిట్లనెనని, తరువాత భాగము వ్రాయబడెను. వీరి వంశవృక్షమిట్లున్నది.

మల్లరసు(శివయోగిమల్లికార్జునుడు-కల్లకురికిప్రభువు)
|
సకలేశమాదరసు (కల్లకురికి ప్రభువు)
|
మాయిదేవుడు (భార్య మంగళ)
|
కెరెయపద్మరసు (భార్య మాదేవి)
|
కుమార పద్మరసు

కనుక దీనినిబట్టి 'మల్లరసు' మహీవల్లభుడని, కల్లకురికి ప్రభువని, వైరాగ్యభావము గల్గగా శ్రీగిరికేగి బిల్వవనంబులో నుండి ధ్యానయోగముచేత సమాధినిబొంది కాలముగడపెనని అనేకమంది శిష్యులు చేరుచుండిరని, తెలియుచున్నది. కనుక ఈ మల్లరసు పశ్చిమచాళుక్యుల రాజగు 'త్రైలోక్యమల్లుని' దండనాథుడు కావచ్చునని ఊహగల్గుచున్నది. ఇక తెలుగుచోడ రాజులలో కోడూరు శాఖకు జెందినవారు, త్రిభువన మల్లుడను పశ్చిమచాళుక్యచక్రవర్తియొద్ద 'మహామండలేశ్వరుడుగా' నున్న వారు అయిన 'మల్లరస చోడరాజు' పశ్చిమ చాళుక్యరాజుల సేనాధిపతిగానుండి అనేక యుద్ధములలో పాల్గొన్నట్లు జయములు పొందినట్లు, సర్వజిత్తు సంవత్సరములో మప్పళపూడి శ్రీ బ్రహ్మేశ్వరస్వామికి పంచోపచార పూజకై 'వితరణేంద్ర రాశి' యను పండితునికి కొంత భూదాన మొసంగి శాసనము లిఖించినట్లు తెలియుచున్నది. ఈ శాసనములు 'తెలంగాణా శాసనములలో' నున్నవి. కనుక వీరభద్రరావుగారు, నారాయణరావు గార్లు దండనాథుడని పేర్కొన్న 'మల్లరసచోడ రాజు' ఈయనయే. కొన్నాళ్ళు పాలించి, సన్యసించి శ్రీశైలమునందుండి శిష్యులకు విద్య నేర్పినేమో అని తెలిసికొనుట కాధారములు లభించలేదు. ఈచోడరాజు బిరుదులలో మహామండలేశ్వర, కోడూర్పురవరేశ్వర, కల్కుడీపురవరేశ్వర, అనేక సమర సంఘట్టనోపలబ్ధ విజయలక్ష్మీసమాలింగిత విశాలవక్షస్థలం, క్షత్రియకుల పవిత్ర, భువనత్రినేత్ర' అను బిరుదులు కాన్పించుచున్నవి. కనుక ఈ 'చోడరాజు' బిరుదులబట్టి క్షత్రియుడుగా గాన్పించుచున్నాడు. నన్నెచోడుని గురువు జంగమ

మల్లయ్య 'హంస, పరమహంస' అని పేర్గాంచిన బ్రాహ్మణో త్తముడు. మల్లరసు కల్లకురికి ప్రభువని బసవపురాణము పేర్కొనుచున్నది. ఈయనబిరుదులలో 'కల్కడీపురవరేశ్వర' అని ఉన్నది. కల్కడీ పురము కల్లకురికి ఒక్కటియా ? ఉభయులు క్రీ. శ. 11వ శతాబ్దిలోనివారే ! కాని పైభేదముచేత జంగమ మల్లయ్య మల్లరసచోడరాజు కాడేమో అని శంకించుచున్నాను. ఇంకను ప్రబలమైన పరిశోధనలుచేయవలసి యున్నది. ఈ దండనాథుడు శ్రీశైలమున కేగిన ఆధారములు లభ్యము కాలేదు. కనుక బసవపురాణములో వర్ణించబడిన జంగమమల్లయ్య 'మల్లరసు' అని నేను తలంచుచున్నాను. త్రైలోక్యమల్లుడు శ్రీశైలమునకు క్రీ. శ. 1058లో వచ్చుట చేత, ఈయన వెంట సామంతుడు 'మల్లరసు' కూడ వచ్చి యుండి, తర్వాత సన్యసించి ఉండవచ్చును.

నన్నెచోడుడు కుమారసంభవములో 'తత్ప్రభునాజ్ఞ పెంపున' అని ఈ క్రింది పద్యములో వాడెను.

ఉ॥ పూని మహాగ్రహార పురపుత్ర సమున్నతి దేవతాలయో
ద్యాన తటాక సత్కృతి నిదానము లాశశితారకంబు సు
స్థానములై మహింబరఁగు జంగమ మల్లయపేర సప్తసం
తానము లొప్పసల్పుదుముదంబునఁదత్ప్రభునాజ్ఞపెంపునన్

ఈ ప్రభువెవరు? మరితోంటదార్య రచితంబగు 'వీర శైవానంద చంద్రిక'లో (క్రీ. శ. 15 శ.) శ్రీశైలములోని శైవ పీఠాధిపతుల పేర్లున్నవి. వారు వరుసగా 1. గజకర్ణః 2. త్రిరంగుష్టః 3. మంచెణ పండిత 4. సంగమ 5. అవ్యయ

6. కల్యాణపండిత 7. కేశి 8. మాధవ 9. శ్రీపతి 10. ప్రభువు 11. మల్లికార్జున. శ్రీపతికి మల్లికార్జునునికి మధ్య నున్న ప్రభువే క్రీ శ. 12వ శతాబ్దిలోని జంగమమల్లయ్య అని నేను తలంచుచున్నాను. ఈయన కల్లకురికి ప్రభువగుట చేతకాని, లేక పీఠాధిపతులలో ప్రభువని పేరుండుటచేతకాని ఈయనను నన్నెచోడుడు ప్రభువుగానే సంబోధించియుండెను. ఈ చారిత్రక సత్యము నింతవరకు ఏ చరిత్రకారుడు కనిపెట్టి యుండలేదు. కనుక జంగమమల్లయ అను ప్రభువు నన్నె చోడుని గురువు, పశ్చిమ చాళుక్య ప్రభువగు త్రైలోక్య మల్లునితో (క్రీ. శ. 1058) వచ్చి శ్రీశైలములోని బిల్వవన ములో స్థిరపడి శిష్యులకు విద్యనుజెప్పుచు శైవమత ప్రచా రముచేసెనని తోచుచున్నది. నన్నెచోడచరిత్రలో నితర మల్లి కార్జునుల ప్రశంసకలదు. కాన నిచట వదలినాను. నన్నె చోడుడు "జంగమమల్లయ్య" అని తనగురువును పేర్కొనెను. జంగములకే మహేశ్వరులను పేరుగలదని, బ్రాహ్మణులు హిందువులలో నెట్లు పూజ్యనీయులో అట్లే లింగాయతు లలో వీరు పూజ్యనీయులని, లింగధారులైన అన్ని జాతులు, కులములవారితో వారు భోజనపానీయాదులు జరుపుదురని, మాంసాహారమును భుజించు 'గణయతెస్స' అను వారితో గలసి భుజించరని 'కర్నూలుజిల్లా మాన్యుయల్' లోనున్నది. కనుక మహేశ్వరుడైన మల్లయ్యయే జంగమమల్లయ్యగా నన్నెచోడునిచేత పేర్కొనబడినట్లు కాన్పించుచున్నది.

9. మల్లికార్జున పండితారాధ్యులు
(క్రీ. శ. 1100-1170)

పాల్కురికి సోమనాథకవి పండితారాధ్య చరిత్ర, బసవ పురాణము మున్నగు గ్రంథముల రచించెను. పండితారాధ్య చరిత్రలో పర్వత ప్రకరణములో, బసవపురాణములో శ్రీశైల వృత్తాంతము గలదు. తూర్పుగోదావరి జిల్లాలోని ద్రాక్షారామము 'దక్షిణకాశి' వంటిది. ఇచట భీమేశ్వర లింగమును పూజించుచు, భీమనపండితుడు పూజారిగానుండి కాలము గడపుచుండెను. ఈయన భార్య గౌరాంబ. వీరికి పండితారాధ్యులు గల్గెను. వీరికి మొదట సంతానములేదు. భీమన, గౌరాంబకలసి సంతానాపేక్షతో శ్రీశైలయాత్ర చేసి, అచట మల్లికార్జునస్వామిని సేవించి, తమకు సంతానముగల్గిన స్వామి పేరు పెట్టుకొనెదమని మ్రొక్కి ఇంటికి వచ్చిరి. కొన్నాళ్ళకు సంతానము గల్గుటచేత, ఆనందించి ఆస్వామిపేరును కుమారునికిబెట్టిరి. ఈయనవిద్యావంతుడై, పెరిగి పెద్దవాడైన తర్వాత స్వామిపేరుతో 'శ్రీగిరిమల్లికార్జున శతకమును' రచించెను. కాని ఈనాడది లభ్యము కాదు 'శివతత్వసారము' అను గ్రంథము కందపద్యములలో రచించెను. దీనిలో నేడు 489 కందము లున్నవి. ఈయనను పండితారాధ్యులని పిల్వసాగిరి. పండిత త్రయములో అనగా శ్రీపతి, మంచెనకవి, పండితారాధ్యులు అను వీరిలో నీయన చివరివారు. ఈయన గురువు కోటిపల్లి ఆరాధ్యదేవరయని, ఆయన గురువు 'అవాంతరయ్య' అని తెలియుచున్నది. కాలాముఖ మల్లికార్జునుని గురువు తపో

రాశి, క్రీ. శ. 1050 లో 'వనవాసి' లో నొక కాలాముఖ మఠమును స్థాపించెను. ఈ కాలాముఖ మల్లికార్జునుడు, నన్నె చోడునిగురువుజంగమమల్లయ్య,ఒక్కరుకాదనితోచుచున్నది.

పండితారాధ్యులు తన దేశమందుండగా, కర్ణాటకము నుండి శైవభక్తులగు 'బెలిదేవ వేమనారాధ్యుడు, పోరండ్ల సూరసానమ్మ వచ్చి బసవేశ్వరుని మహిమలు చెప్పగా విని ఆయన బసవేశ్వరుని జూడ వాంఛించుచుండెను. కొన్నాళ్ళకు బసవేశ్వరుని జూడ కల్యాణి నగరమునకు బయలుదేరెను. మధ్యలో, వెలనాటికి ముఖ్యనగరమగు 'చందవోలు'లో నాగెను. 'రెండవ వెలనాటి రాజేంద్ర చోడప నాయకుడు' (క్రీ. శ. 1161–70) దీని పాలకుడు. ఈ ప్రభువు, ఈయన బావమరది "కొండపడమటి బుద్ధరాజు" బౌద్ధులు అని చంద వోలు కైఫీయతు, పండితారాధ్య చరిత్ర తెల్పుచున్నవి. బౌద్ధపండితులైన 'బౌద్ధపదాచార్యుని' పండితారాధ్యుని శిష్యులు 'రేమయ్య, దోమయ్య' అనువారు చంపుటచేత 'కొండపడమటి బుద్ధరాజు' ఆగ్రహావేశపరవశుండై పండితా రాధ్యుని నేత్రద్వయంబును పీకించెను. అంతట పండితా రాధ్యులు 'చోడరాజ్యవంశము' నశించునట్లు శపించెను. పండితారాధ్యులు క్రీ. శ. 1165 ప్రాంతమున చందోలు వచ్చి యుండవలెను. అచటనుండి 'పండితారాధ్యులు' అమరావతికి జేరి అమరేశ్వరుని గూర్చి 'అమరేశ్వరాష్టకము' రచించెను. ఈయనకు స్వామి అనుగ్రహంబున ఊర్ధ్వనేత్ర లాభము గల్గె నని, సోమనాథుడు పండితారాధ్యచరిత్ర "మహిమ ప్రకరణ ములో" వ్రాసెను. ఇది సత్యమైయుండదు. తర్వాత పండితా

రాధ్యులు 'నిడుముగుల, పానుగల్లు, వనిపురము' మీదుగా వెల్లటూరు కేగెను. పానుగంటిలో ధవళేశు నామయ్యను గలసికొనెను. తరువాత శ్రీశైల ప్రాంతముచేరు నప్పటికి 'బసవేశ్వరుడు' లింగైక్యము (1167) చెందెనని విని పండితుడు చింతించెను. తరువాత కొద్దికాలమునకు పండితారాధ్యులు శ్రీశైలప్రాంతమున వెల్లటూరులో జనిపోయెను. చనిపోవు ముందు దోనయ్యను గిరిప్రదక్షిణముకు బంపెనని, సమగ్ర ముగా విని దానిని వర్ణించుచు శిష్యులకు చెప్పెనని తెలియు చున్నది. కండ్లు లేనందున ఈయన శ్రీగిరి ప్రదక్షిణము చేయ లేకపోయెను. శ్రీగిరి మల్లికార్జునశతకములోని ఈ పద్యము లభ్యమగుచున్నది.

ఉ. లోకములెల్ల నీ తనువులోనివ, నీ వటయెంత కల్గుదో
నాకపపద్మసంభవ జనార్దనులాదిగనెల్ల పెద్దలున్
నీ కొలదింత యంతయన నేరక మ్రొక్కఁగ దొడంగిరన్న ని
న్నే శరణి న్నుతింతు పరమేశ్వర శ్రీగిరిమల్లికార్జునా.॥

వినుకొండ తాలూకా తంగెడు మల్లి గ్రామ కైఫీయతునుబట్టి 'మలరాజు పెదసూరన్న' బాకీపడి వాసిరెడ్డిచంద్రమౌళిగారికి దీనిని విక్రయించెనని, ఈ గ్రామము కర్ణాటకములో శ్రీపతి పండితపండితారాధ్యులవారి కగ్రహారముగానడచెనని తెలియు చున్నది. (L. R. Vol 56–తంగెడుమల్లె కైఫీయతు) ఇది సత్య మగుచో, పండితారాధ్యునికి అగ్రహారము లివ్వబడినట్లు తేలుచున్నది. దోనయ్యద్వారా శ్రీశైలమునుగూర్చివినిదానిని వర్ణించెనని పాల్కురికి సోమనాథుడు పండితారాధ్యచరిత్రలో వ్రాసెను. కండ్లులేకుండుటచేత శ్రీశైలముమీదతిరిగియుండలేదు.

10. బ్రహ్మనాయుడు

(క్రీ. శ. 1140-1182)

క్రీ. శ. 12 వ శతాబ్దములో వెలమవీరులు బ్రహ్మనాయుడు మున్నగువారు మాచెర్ల రాజునకు అనగా నలగామరాజు సవతి తమ్ములగు మలిదేవాదులకు బదులుగా పాలించుచుండిరి. నలగామరాజుకు మంత్రియైన నాయకురాలు నాగమ్మకు, బ్రహ్మనాయుడుకు జరిగిన కారంపూడి యుద్ధము క్రీ. శ. 1181-1182 ప్రాంతములో జరిగినట్లు కాన్పించుచున్నది. కాకతీయ రుద్రుడుకూడ నలగామరాజుకే సహాయపడెను; కాని వెలమవీరులధాటికి వీరు ఆగలేకపోయిరి. ఈ నలగామరాజు వెలనాటి చోడరాజగు రెండవ రాజేంద్ర చోడుని మేనల్లుడు. (క్రీ. శ. 1161-1170) కల్యాణి రాజగు వీరసోముడు, శివపురి కోటలోనుండి తనరాజ్యమును పాలించుచుండెను. శత్రుసేనలు వచ్చి కోటను ముట్టడించి ఆరాజును పారదోలుటకు విశ్వప్రయత్నముల జేయుచుండిరి. వీరసోముడు తనకీ ముప్పును దప్పించ సమర్థుడైన వీరుడు ఒక్క బ్రహ్మనాయుడేయని మిత్రులద్వారా తెలిసికొని ఆయనకు జాబువ్రాసి చారులద్వారా పంపెను. 'బ్రహ్మనాయుడు' అపుడు మాచెర్లనగరములోనే ఉండెను. జాబు చూచి సంతోషిత స్వాంతుడై తనతల్లి 'శీలమ్మ' చెంతకరిగి, తనకు భోజనము పెట్టి శివపురికోట యుద్ధములో తాను గెల్చునట్లు తల్లిని దీవించుమని కోరెను.

ద్వి. "వినవమ్మ ! యోతల్లి ! విన్నపం బొకటి
శివపురి కోటను శీఘ్రంబె గెలువ
నన్ను దీవింపుము ననుకన్నతల్లి!"

షడ్రసోపేతమైన భోజనమును శీలమ్మ, వీరాగ్రేసరుడైన బ్రహ్మనాయునికి వడ్డించెను. ఆయన భుజించి తల్లి ఆశీస్సుల గైకొని, అనేకమంది వీరుల తోడ్కొని శివపురికి బయలు దేరెను. మనోవేగంబున బయనించి బ్రహ్మనాయుడు తన బలగంబుతో 'వెలుగోటి కనుమ' చేరెను.

ద్వి. అచ్చోట వెడలియు నతి రయమ్మునను
శ్రీగిరి చేరిరి శ్రీ వీరవరులు
జాజుల మల్లెల సంపెంగ పూల
మల్లెల మందార్ల మంచిగన్నేర్ల
కొల్లగా పూచిన గొజ్జంగి విరుల
శ్రీశైలనాథుని చెలగిపూజించి
శివపురికోటకు చేరిరి వేగ.

కోటను గెల్చి, శత్రురాజుల సైనికులను చీల్చి చెండాడి కోటను రాజు కప్పగించి, బ్రహ్మనాయుడు స్వసైన్యంబులతో నిజరాజధానికి వెంటనే బయలుదేరెను. మధ్యలో వెలుగోటికనుమను దాటెను.

ద్వి. అడవి చెంచులపల్లి అవలీల దాటి
చెన్నుమల్లునిపల్లె చెలువమరగడచి
మల్లికార్జునిపల్లె మహాదేవి వీడి
కోనసింగరి తరలి కొండలు దాటి
శ్రీశైలమునకును శీఘ్రంబె రాగ
అంతట నస్తాద్రి కరిగె భానుండు

అప్పుడా బ్రహ్మన్న యతులితభక్తి
మల్లికార్జున ముఖమంటపము చేరి
హస్తముల్ ముకుళించి యతులితభక్తి
దేవ! మహాదేవ! దేవతారాధ్య!
నన్ను కరుణచూడు నగపుత్రితోడ.॥
అని యిట్లు నుతియించి యా బ్రహ్మనీడు
యామముల్ నాలుగు నచ్చోట గడుప
కుక్కుటంబులు కూసె గువ్వలు కూసె
చుక్కతా బొడిచెను సూర్యుడుదయించెను
అంతట బ్రహ్మన్న యతి వేగమునను
పర్వతమ్ముల పల్లె ప్రాంతముల్ గడచి
ఎగువ పల్లెను దాటి యెనసిన వేడ్క
మొగుళపల్లెకు వచ్చి మోలేరు దాటి
దిగువపల్లెలు గడచి దీమసం బొప్ప
త్రిపురాంతకమునకు దిన్నగా వచ్చి
ఆవేళ మహాదేవు నతి . . మ్రొక్కె.॥

ఈ ప్రకారము శ్రీనాథుడు, బ్రహ్మనాయని శివపురము కోట యుద్ధమును వర్ణించుచు, శ్రీశైలస్వామిని దర్శించిన విధమును వర్ణించెను. బ్రహ్మనాయుడు మరణించి దాదాపు 800 ఏండ్లు అయినను, తల్లి శీలమ్మ పేరుతో 'చీరాల', బ్రహ్మనాయుని పేరుతో 'నాయుడుపేట' పేరినీడు పేరుతో 'పేరాల' గుంటూరు మండలములో తీర్థయాత్రాస్థలములై విలసిల్లుచున్నవి. పై వర్ణనల జూడగా శ్రీనాథుడు కూడ ఈ మార్గముననే త్రిపురాంతకము వచ్చి, శ్రీశైలమునకు జేరెనని తెలిసికొనవచ్చును.

11. కుళోత్తుంగ చోళగొంకరాజు

(క్రీ. శ. 12 వ శతాబ్ది)

వెలనాటి రాజైన ఈయన రాజ్యము శా. శ. 1022 (క్రీ. శ. 1100) నాటికి నందికొట్కూరు తాలూకా వరకు వ్యాపించియున్నది. 'ఆయలూరుగుడికాట్' ప్రకారము సదరు గ్రామము విస్తృతము చేయబడెనని, ఒక చోళమహారాజుచే నిది శ్రీశైలస్వామికి ధర్మార్థ మివ్వబడినదని కర్నూలుజిల్లా మాన్యుయల్ తెల్పుచున్నది. ఇంకను సదరు మాన్యుయల్ లోనే పాండవ ఉత్తుంగభోజుని సూనుడు నందనచక్రవర్తి కలి 2000ల సంవత్సరమున ఈఅరణ్యమును ఛేదించి శ్రీశైలమును నివాస ప్రాంతమొనర్చెనని వ్రాయబడియున్నది. ఈయన ఎవరో సరిగా తెలియకున్నది. శాలి 856 (క్రీ.శ. 934) శాలి 1030 (క్రీ. శ. 1108) శాలి 1045 (క్రీ. శ. 1123) శాసనములబట్టిచోళమహారాజు సిద్ధేశ్వరం(నందికొట్కూరుతాలూకా) అను గ్రామమును శ్రీగిరిస్వామి కిచ్చినట్లు తెలియుచున్నది.

ఇంకను వెలనాటి రెండవ గొంకరాజు గోదావరి యుద్ధములో 'గోవిందదండాధిపుని' జయించెను. ఈ యుద్ధమున ఈయన చూపిన బలపరాక్రమములకు మెచ్చి, చాళుక్య విక్రమచోడుని కుమారుడు రెండవకుళోత్తుంగచోడుడు ఈయనను శ్రీశైల ప్రాంతదేశమునకు గూడ పాలకుడుగా నియమించినట్లు తెలియుచున్నది. అందుచేతనే ఈయనబిరుదు "త్రిశతోత్తర షట్సహస్రావనీ నాథ సంపాదిత' అని కనబడుచున్నది. శ్రీశైలప్రాంతమున వీరి శాసనము లేమి కాన్పించు

లేదు. తూర్పుచాళుక్యరాజులకాలములో శ్రీగిరిస్వామికి ధర్మ ములుచేయు పద్ధతి కలదని చెప్పవచ్చును.

12. హోయసలరాజు సామంతుడు

(క్రీ. శ. 12 శ.)

శివభక్తుడైన ఒక సామంతరాజు 'నరసరాజు' లింగ ప్రతిష్ఠకు శ్రీశైలములోని నీలగంగ (పాతాళగంగ) నుండి లింగములు తెప్పించెనని ఒక శాసనప్రమాణము గలదు. ఈ లింగములు 'స్వయంభూలింగములు' అని పేరువడసి యున్నవి. వీనిని రాజప్రతినిధియగు "నరసరాజు" శ్రీశైల ములో 8 దిక్కుల 8 శిలాలింగముల ప్రతిష్ఠించెను.

13. సాగి రెండవ పోతరాజు

(క్రీ. శ. 13 వ శతాబ్ది)

ఈయన గుడిమెట్టసీమ ప్రభువు. బెజవాడ రాజధాని గా జేసికొని పాలించెను. ఈయన శాసనములు క్రీ. శ. 1197–1230 వరకు గలవు. ఈయన త్రిపురాంతకము మున్నగుచోట్ల బంగారు కలశముల బెట్టించెను. శ్రీగిరిమల్లికార్జునదేవుని ముందర నందికేశ్వర విగ్రహమును స్థాపించి, స్వామిభోగముల నిమిత్తము "కంభముపాడు, ముచ్చింతలు, బూదవాడ" మున్నగు గ్రామములను ధర్మముచేసెను.

14. కాకతీయ రాజులు

(క్రీ. శ. 12–14 వ శతాబ్దము)

కాకతీయ ప్రభువు 1వ ప్రతాపరుద్రుడు (క్రీ.శ. 1158 1195) త్రిపురాంతక శ్రీశైలముల గెల్చెను. ఈయన క్రీ. శ. 1162వ సంవత్సరమున "వెలనాడు" పై దండయాత్రచేసి పిమ్మట దక్షిణదేశ దండయాత్రల కేగెను. ఈసమయము లోనే దక్షిణమున శ్రీశైలమును గెల్చియుండెను. క్రీ.శ. 1162 నాటి అనుమకొండ శాసనములో నిట్లున్నది. ఆనాటిహద్దులు కూడ దీనినిబట్టి తేలుచున్నది.

రాజ్యం ప్రాచ్యాం లవణ జలధే
స్త్రీర పర్యంత మస్య శ్రీశైలాన్తం
ప్రచరతి సదా దక్షిణాశాం సమగ్రాం
ప్రాతీచ్యాన్తా కటకనికట స్థాయినీ రాజ్యలక్ష్మీః
కాబేర్యాశాతట విలసితే మాల్యవంతం ప్రదేశే.

కనుక క్రీ. శ. 1162 నాటికి ఈయన రాజ్యము శ్రీశైలము వరకు వ్యాప్తిచెందెనని చెప్పవచ్చును. తరువాత 'శ్రీశైలము' కాకతీయరాజులపాలనలో నుండెను. కాకతీయ గణపతి త్రిపు రాంతకమేగి క్రీ. శ. 1260 లో నొక శాసనము వేయించెను. ఈయన గురువు 'విశ్వేశ్వర శివాచార్యులు'. ఈయన శ్రీశైలములో శివాలయములు, మఠములను గట్టించెను. గణపతి కుమార్తెయగు రుద్రమదేవి (1261–1295) ఆంధ్ర దేశమును సమర్థవంతముగా పాలించెను. చోళ, పాండ్య రాజులు అసూయాయత్త చిత్తులై దక్షిణదేశముపై దండెత్తి

రాగా, వారిని వెనుకకు బారదోలెను. శ్రీశైలములో నీమె, ఆసమయమున ఒకకల్యాణమంటపమును గట్టించినట్లుచరిత్రలు నుడువుచున్నవి.

ఈమె మనుమడు 'వీరప్రతాపరుద్ర దేవుని' (క్రీ. శ. 1295–1323) కాలమున అగస్త్యమహాకవి యుండెను. ఈయననే 'విద్యానాధుడ'ందురు. ఈయన 'ప్రతాపరుద్రయశో భూషణము' అను గ్రంథమును రచించి, ఖ్యాతిగాంచెను.

''యైర్దేశ స్త్రిభిరేవయాతిమహతీంఖ్యాతింత్రిలిఙ్గాఖ్యయా
యేషా కాకతి రాజకీ ర్తి విభవైః కై లాస శైలాఃకృతాః
తేదేవాః ప్రసరత్ప్రసాద మధురా శ్రీ శైల కాళేశ్వర
ద్రాక్షారామ నివాసినః ప్రతిదినంత్వచ్ఛ్రేయసేజాగ్రతు".

ఆంధ్ర సామ్రాజ్య వైభవమును వర్ణించు నీకవి శ్రీశైలమును చేర్కొనెను. ప్రతాపరుద్ర మహారాజు శ్రీశైలయాత్రచేసి, కొన్ని ఉత్సవ విగ్రహములను బహుమతిగా శ్రీశైల దేవాలయమున కొసంగెను. ఈయన గొప్పభక్తుడు. ("He was of a religious turn of mind") శ్రీశైలమువరకు ఈయన రాజ్యము గలదు. శ్రీ పర్వతస్వామిని దర్శించి తూర్పువైపుగా కనుమలగుండా దిగి, కంబము, బద్వేలు లోయల మీదుగా గండికోటరాష్ట్రము దాటి వచ్చెను. ఈ ప్రాంతమునకు అతని మంత్రి'గొంకయను'పాలకునిగా జేసెను. రుద్రవరములో నాగి, నరసింహ విగ్రహమును 'అహోబలము'లో ప్రతిష్ఠించెను. కొచ్చెర్లకోటలో నాగి, తన విలుకాండ్రయిన 'ఇరికప్ప, కేతినాయక' అనువారిని అరణ్యమును ఛేదించుమనిచెప్పి ఆ ప్రదేశమున 'దుప్పిపాద' (దూపాడు) అను గ్రామమును

నిర్మించెను. అనుమకొండ వాసియగు "శ్రీనాథ రాజు"ను దీని పాలన కప్పగించెను. ఆరాజు అచట నొక గృహమును గట్టించెను. ఈ కొండదొరపాలన 15వ శతాబ్దిలో గజపతి రాజులు వచ్చువరకు కొన్నాళ్లు సాగెను.

శ్రీ శై ల ము కైఫీయతునుబట్టి (L. R. XVI) ఈ రాజ్యము కాకతి గణపతి వశములో నున్నట్లు, తర్వాత ప్రతాపరుద్రుడు మహామహేశ్వరులకు గణమఠము, వీరభద్ర దేవుని ముఖమండపము కట్టించెనని, మఠపోషణకు శివపురం మొదలైన కర్ణాటకములోని 18 గ్రామములను, కమ్మనాడు లోని 8 గ్రామములను, అయిజనాడు, రేనాడు, మురికినాడు లోని కొన్ని గ్రామములను మల్లికార్జునదేవుని కిచ్చెనని తెలియుచున్నది. ఈయన మొత్తము 70 గ్రామములను స్వామి కిచ్చినట్లు తెలియుచున్నది. శా. శ. 1240 కాళయుక్తి మాఘ శు. 2న ప్రతాపరుద్రుడు తన దేవితో వచ్చి ఇచట తులాభారము తూగెనని, ధర్మములు నడిపించే లాగున నిర్ణ యించెనని కందనవోలి తాలూకా వెలుగోడి కైఫీయతు తెల్పుచున్నది.

కాకతీయ ప్రతాపరుద్ర మహారాజు మహాప్రధాని శాసనమొకటి శా. శ. 1234 పరీధావి ఫాల్గుణ శు. 5 గురు వారము నాటిది కాన్పించుచున్నది. వేపటి కమ్మయ్య అను మంత్రి, కమ్మనాడులో కొంత భూదానమును, శ్రీగిరిస్వామి వారికి మధ్యాహ్ననైవేద్యముల కొసంగెనని తెలియుచున్నది. మరియొక శాసనమునుబట్టి శ్రీగిరిమీద భీమవిగ్రహమును రాజమండ్రి గౌరవర్తకుడైన ముద్దనశెట్టి గంగమల్లిశెట్టి

యిచ్చినట్టు తెలియుచున్నది. మరియొక శాసనమునుబట్టి భృంగీనాథ విగ్రహమును ఈ వర్తకుడే ప్రతిష్ఠించెనని, తన సూనుడు గౌరముద్దనశెట్టి మల్లిశెట్టి కొరకు దీనినేర్పాటుచేసె నని తెలియుచున్నది.

శా. శ. 1382 విక్రమ ఆషాఢ శు. 15 గురువారము చంద్రగ్రహణము రోజున యివ్వబడిన దానినిగూర్చి వ్రాయ బడిన శాసనము అసంపూర్తిగా నున్నది. దక్షిణపువైపు స్తంభమువిూద విరోధి శ్రావణ బ. 30 నాటిది తెలుగులో గాన్పించుచున్నది. ఇందులో తూర్పువైపున స్తంభమువిూద కృష్ణరాయలవారి ప్రశస్తి ఉన్నది. చివర 'కీర్త్యాయస్యశమంత రాహా' అని కలదు. ఇది తరువాత కాలము నాటిది. ఒకా నొక యల్లసాని అన్నప ఆయపఅనువాడు మల్లికార్జున, భ్రమ రాంబలకు ఆలయములలో నిత్యకైంకర్యముల కేర్పాటుచేసి నట్లున్నది. సిద్ధేశ్వరునికి ముందు 'ముఖమండపము' నిర్మించె ననిదక్షిణమునప్రాకారముమరమ్మత్తుచేసెనని,లోహ స్తంభముల నిర్మించెనని తగిన స్థలములలో శిలలవేయించెనని, దక్షిణ గోపురమంటపమును మరమ్మత్తు చేయించెనని ఇందున్నది. ఈ శాసనభాగము కాకతీయ ప్రతాపరుద్రదేవ మహారాజు కాలమునాటిది.

'ప్రతాపరుద్రదేవ మహారాజు' కాలమునాటి తెలుగు శాసనమొకటి శా. శ. 1235 ప్రమాదీచ చైత్రశుద్ధ పాడ్యమి సోమవారము నాటిది కాన్పించుచున్నది. శ్రీశైలమువిూది గొప్ప మహేశ్వరులందరుకలసి గణపతి ఆలయముప్రక్కనున్న వీరభద్రస్వామి ఆలయము ముఖమంటపములో గలసి, మల్లి

కార్జునస్వామి ఆలయ వ్యవహారముల గూర్చి: చర్చించుటకు గూర్చుండగా 'ఈశ్వర శివాచార్య, ఆరాసఆరాధ, ఆరాధ్య ప్రగ్గడ' అనువారు ఒక ప్రకటనను జేసిరి. పూర్వకాలములో మల్లికార్జునస్వామి పూజకు, క్రొత్తగా వచ్చిన భక్తులకు, సన్యాసులకు భోజనవసతులు గల్గించుటకు, చక్రవర్తులు, మహామండలేశ్వరులు, ఇతరులు యిచ్చిన 70 గ్రామముల పేర్ల జాబితాను వారు అందరి సమక్షములో జదివిరి. ఆకాలమున అరసి శైవమఠాధిపతి ఈశ్వర శివాచార్యులని తెలియుచున్నది.

ఆలయమునకు ఈశాన్యదిశలో నొక బలిపీఠముగలదు. రాజమహేంద్రవరము వాస్తవ్యుడైన 'గౌరముద్దన శెట్టి మల్లి శెట్టి కుమారుడగు గంగమల్లిశెట్టి' చేత నిది నిర్మించబడెనని యిచటి శాసనము తెల్పును. వీరభద్రస్వామి ఆలయముకు ఎదురుగానున్న రాతిబండమీద శా.శ. 1237 (క్రీ.శ. 1315) రాక్షస శ్రావణ బహుళ దశమి మంగళవారము నాటి తెలుగు శాసనముగలదు. దీనినిబట్టి 'మహేశ్వరులు శ్రీకైలాసము' (శ్రీశైలము)మీదనివసించుచుండిరని, గాన మఠమునకుజెందిన వీరభద్రస్వామి ముఖమంటపములో అందరును గలసికొనిరని స్వామివారి పూజారులు, అరసి మఠము, కాలామఠమునకు జెందిన ప్రగ్గడలు కూడ గలరని వారందరిముందు వారు స్వామివారి పూజాపునస్కారములు, ఉత్సవములు నిత్యము జరిపించెదమని వాగ్దానము లొసంగిరని తెలియుచున్నది. ఈశాసనములన్ని కాకతీయ ప్రతాపరుద్ర మహారాజుకాలము నాటివి.

15. కొండవీటి రెడ్డిరాజులు
(క్రీ. శ. 1325-1428)

కాకతీయ ప్రతాపరుద్రుడు పడిపోయిన తర్వాత రెడ్డి ప్రభువులు పాలనకు వచ్చిరి. రెడ్డిరాజులలో మొదటివాడు ప్రోలయ వేమారెడ్డి, అద్దంకి రాజధానిగా.జేసికొని నిర్వక్ర పరాక్రమముతో బాలించుచుండెను. కొండపల్లినుండి బంగాళా ఖాతము వరకు ఈయన జయించెను. గుంటూరుమండలము, కందుకూరు ప్రాంతము, తర్వాత త్రిపురాంతక, శ్రీశైల అహోబలముల స్వాధీనపరచుకొని, దక్షిణ హద్దుగా శ్రీశైలము నేర్పరచెను. (1335) తరువాత తురుష్కులతో యుద్ధముచేసి, నల్లగొండ దగ్గరనున్న పద్మనాయకులతో బోరాడి, శ్రీశైలము మీదుగా నద్దంకి చేరెను. తన తండ్రి సంపాదించిన ద్రవ్యముతో నీయన సైన్యమును కూర్చుకొనె నని వ్రాసెను. క్రీ. శ. 1335 చీమకుర్తి శాసనములో 'మద్భుజా దండ పరిపాలనమయిన సామ్రాజ్యమందు శ్రీశైలభూమిని అమ్మనబ్రోలి సీమలో రామతీర్థం సర్వాగ్రహారంగా నొసం గితినని దానపత్రం వ్రాయించెనని ఉండుటచేత అప్పటికే శ్రీపర్వత, అహోబల పర్వత సోపానముల నిర్మాణము పూర్తియై యుండెనని చెప్పవచ్చును. ఈయన వీరుడే కాకుండా గొప్ప భక్తుడుగా గూడ పేరొందెను. శ్రీశైలము నకు పాతాళగంగ (నీలగంగ) దగ్గర సోపానముల నిర్మించెను. దీనికి శాసనాధారములు లభ్యమగుచున్నవి.

శ్లో॥ సోపానాని కృతానివేన కృతినా పాతాళ గంగాతటే
శ్రీశైలస్య మహేశమౌళి మణినా తాన్యేవ చిత్రం పునః
సోపానాని భవన్తి మేరుశిఖరారోహాయ నాకాపగా
శాహాయ త్రిదశాంగనా జనమహా సౌధాధిరోహాయచ.

ఈ రెడ్డిప్రభువు అహోబలమునకు కూడ భవనాశి నదీ తీరమున సోపానముల నిర్మించి ఆచంద్ర తారార్కముగు కీర్తి గడించెను. (S. I. I. - VI. No. 243, and Epi. Indi vol. IV) శ్రీశైలమునందలి మల్లికార్జునస్వామి భక్తుడగు 'ఘూడెరాయగంగ' అను గురువుకృపాకటాక్ష వీక్షణములచేత నీయన సామ్రాజ్యస్థాపన చేసెనని "ఎత్రాప్రెగడ" హరి వంశము తెల్పుచున్నది.

క. శ్రీ పర్వతేశ భక్తి
ఖ్యాపిత గుణఘూడెరాయ గంగగురు కృపా
స్థాపిత సామ్రాజ్య సము
ద్దీపిత వేమక్షితీశ దీప్తి నరేంద్రా॥

Ep. Indi. Vol- 21 Chimakurthi plate of Vema. ("He gave food in charity houses, (Satra) in many places & built steps to the famous shrines of Sri Parvata and Ahobalam, the Lord of the Eastern sea - Bala Saraswathi court-poet.)

(G. Mackenzie -K. D. M.—P. 11 - Polaya Vema-reddy dedicated 108 temples to the worship of Siva.)

శ్రీశైలస్వామి భక్తుండగు ఈ గురువు "ఘోడెరాయ గండు" ప్రోత్సాహమువనే ఆ యా తీర్థస్థలములలో నీరెడ్డి భూరమణుండు యాత్రికుల సౌకర్యార్థము సోపానమార్గముల నేర్పరచెను. అద్దంకిరాజు వేమయరెడ్డి శిలాశాసనము శ్రీశైలములోని గర్భగుడి తూర్పుద్వారానికి ఎదురుగానున్న మంటప స్తంభముమీాద నున్నది. అదియిట్లున్నది. "అనవరత పురోహిత కృత సోపాన, శ్రీపర్వత అహోబల నిర్మాత సోపాన పంచారామ పతిసేవిత" - ఇంకను అనేకాగ్రహారము లిచ్చినవాడని యున్నదని కైఫీయతులో వర్ణించబడినది. ఈ శాసనము శా.శ. 1281 ప్లవసంవత్సరమునాటిది. అమరావతి యందలి శాసనములో గూడ యిందలి కొంతభాగ మున్నది. శ్రీనాధ మహాకవి రచించిన హరవిలాసములో గూడ శ్రీ పర్వతసోపాన స్థాపకుడగు రెడ్డి "వేమజగతీపతికిన్" అని ప్రోలయ ప్రశంసించబడెను. ప్రోలయ వేమారెడ్డి "చీమకుర్తి శాసనముల''లో నున్న (Epi. Indi. Vol. 21 P. 269) ఈయన ధర్మములగూర్చి విద్వాంసులిట్లు వర్ణించిరి. ''ఈయన అనేకపుణ్యస్థలములలోని సత్రములలో నుచితముగా భోజనము పెట్టించుచుండెను. ప్రఖ్యాతిగాంచిన శ్రీపర్వతము, అహోబలములోని ఆలయములకు సోపానములు గట్టించెను. ఈయన పూర్వసముద్రాధీశ్వరుడు." ఈయన దైన ఇంకొక శాసనము శ్రీశైలములో గలదు. ఇది 1915 వ సంవత్సరపు Annual reports లో ప్రకటితమైనది. హేమాద్రి చెప్పిన ప్రకారము అన్ని ధర్మముల జేయుచుండెనని ఈయన శాసనములలో గలదు.

'Prolaya Vema who constructed the flight of steps leading to Sri Saila and made all the gifts enumerated by Hemadri'' (V—4)

ఇది అన పోతారెడ్డి శీర్షిక క్రింద వ్రాయబడినది. L. R. 57 లో ప్రోలయ వేమారెడ్డి కుండినీనగరములో 108 శివాలయములు కట్టించెనని, చెదలవాడలో రాఘవస్వామికి శ్రీరామ సింహాసనమును గట్టించెనని, గజపతి ఖిల్లాలు మరమ్మతు చేయించి శ్రీశైల అహోబిల పర్వతాలకు సోపానములు కట్టించి 14 దుర్గములు నిర్మాణము చేయించి 12 సంవత్సరములు ప్రభుత్వము చేసెనని యున్నది. దొంతివారు అను యింటిపేరుగల ఈ కొండవీటి రెడ్డిరాజుల మూల నివాసము తెనాలి తాలూకాలోని 'చదలవాడ' అని, పొలముదున్నుచుండ నిక్షేపము దొరకెనని, అచటి ప్రజలు పీడించుటచేత అనుమకొండకేగిరని, తర్వాత దొంతి అల్లారెడ్డి కొండవీటికి వచ్చి అటనుండి కొండపల్లి దగ్గర ఉన్న "కవులూరు" చేరి వింధ్యపర్వతములకేగి వచ్చుచున్న 'వేమన' అను కోమటివల్ల పరుసవేది సంపాదించుకొని ఆ కోమటిపేరుతో 100 ఏండ్లు రేడ్లుపాలించిరనిL. R. 57 తెల్పుచున్నది. 'ప్రోలయవేమారెడ్డి' జ్యేష్ఠకుమారుడు అనపోతారెడ్డి (1353) తర్వాత రాజ్యపాలనకు వచ్చెను. అద్దంకినుండి ఈయనయే తన రాజధానినగరమును కొండవీటికి మార్చెను. శాసనములబట్టి ఈయన కూడా శ్రీశైలమునకు కొన్ని సోపానముల నేర్పరచెనని తెలియుచున్నది. బాలసరస్వతి వ్రాసిన శాసనమిట్లున్నది.

"హేమాద్రి దానై ర్ధరణీ సురాణాం
మహాచలం హస్తగతం విహాయ

యశ్చారు సోపాన పథేన చక్రే
శ్రీపర్వతం సర్వజన ప్రగమ్యమ్."

'అనపోతారెడ్డి' తర్వాత, ధర్మ వేముడని పేర్గాంచిన 'అన వేమారెడ్డి' రాజ్యమునకువచ్చెను. ఈయనకు 'జగనొబ్బగండ' అనుబిరుదుగలదు. ఈయన శ్రీశైలములో క్రీ.శ. 1377లో వీర శిరోమంటపము గట్టించెను. ఈయన 'దూపాడు' గెల్చిన తర్వాత ఈ వీరమంటపమును గట్టించెనని, తెలియుచున్నది. ఈయన కూడ శ్రీశైలములో గొన్ని సోపానములు గట్టించి యుండెను. ("Ana Vemareddy conquered Dupadu. He is said to have built the cause way on Sri Saila.") ఈవిషయము 'మన్యమాపురశాసనము' బట్టి తెలియుచున్నది. శ్రీశైలములోని శాసనమునుబట్టి 'అనవేమారెడ్డి' రాజమహేంద్రవరము, నిరవాద్యపురము మున్నగు స్థలదుర్గముల నాశనముచేసెనని (1351–62) తెలియుచున్నది. ఉత్తరమున రాజమండ్రి, దక్షిణమున కంచి, పడమట శ్రీశైలము వరకు ఈయన రాజ్యము కలదని, అమరావతి దేవాలయము పునరుద్ధరణచేసెనని, శ్రీశైలములోని సోపానముల మరమ్మత్తు చేసెనని తెలియుచున్నది.

(G. Mackenzie—K. D.M. "Brother Anavema Reddy extended to Rajahmundry North, Kanchi South, SriSailam west. He repaired the temple of Amarawathi and the cause way at Srisailam.")

ఈయన విజయనగర రాజుల పారదోలి శ్రీశైలమువరకుపాలించెను. శ్రీశైలములోని 'వీరశిరోమంటపము' వద్దనున్న శాసనములో పైవిషయ మిట్లున్నది.

సింహాచలాది వింధ్యపాద ప్రతిష్ఠాపిత కీర్తి స్తంభ
సాగర గౌతమీ సలిల సంగమ సకల జలదుర్గసాధన
బలరామ రాజమహేంద్రవర నిరవద్య నగరాది
బహువిధ స్థలదుర్గ విదళన బలరామ.''

వేమారెడ్డి, దండయాత్రలుచేయు సమయములో శ్రీశైలము (శ్రీపర్వతము) లో నుండెను. బ్రహ్మచారి, శైవగురువైన శ్రీ విశ్వనాథునికి, కౌశికగోత్ర సంజాతునికి, శ్రీపర్వత వాసికి శా.శ. 1277లో 'ఖాండవకోలను' అను గ్రామమును ధర్మము చేసెను. ఈ సమయములోనే 'ఆతుకూరు' అను గ్రామమును శ్రీ మల్లికార్జునస్వామియను పర్వతేశ్వరునికి ధర్మముగా నిచ్చెను. శైవభక్తుడు శ్రీశైలవాసియగు శాంతభిక్షావృత్తి యతీశ్వరుని ముఖ్యసేవకుడైన 'పోలిదేవయ్య' ప్రార్థనమీద ఈ ధర్మము జరిగినట్లు కాన్పించుచున్నది. ఈ శాసనము క్రీ. శ. 1356 నవంబరు 7 నాటిదని (కార్తీకశుద్ధ 15 సోమవారము) తెలియుచున్నది. (Sri M. S. Sarma – History of the Reddy kingdoms.)

L. R. 23 లో క్రీ. శ. 1361 శాసనములోని కొంత భాగమువ్రాయబడినది.

వేమ భూపతిః అన్నమాంబా తనూజేన
కృతినా వేమ భూభుజా
అహోబలో నస్యగిరౌ నిత్య శ్రీపర్వ తేపిచ
జాపానానాం మనారభ్యే సుదృఢా పంక్తి రాత్మనః
సమా రురుక్షో కైలాసం నిశ్రేణ రివ నిర్మితౌ.

L. R. 49 కొండవీడు లేక గోపీనాథ పురము కైఫీయతులో

"వేమ భూపతి అన్నమాంబా తనూజేన
అహోబలే సస్యగిరౌ నిత్య శ్రీపర్వతే పిచ"
అని కలదు. దీనిలో త్రిపురాంతకము పేరున్నది.

ఈ దేవాలయములో నంది మంటపమువద్ద కుడి ఎడమ ప్రక్క స్తంభముల మీద ఈ శాసనమున్నది. ఇది శా. శ. 1299 పింగళ మాఘశుద్ధ సప్తమి బుధవారము నాటిది. ఈ శాసనము సంస్కృతము, తెలుగుభాషలలో నున్నది. ప్రోలయ వేమారెడ్డినుండి రెడ్డి వంశవృక్షమున్నది. తనతండ్రి అన్నయ్యరెడ్డి అక్షయ పుణ్యముకొరకు ఈ వీరమంటపము నిర్మించబడినదని, ఈ మంటపములో ననేకమంది వీరులు ఇచ్ఛాపూర్వకముగా దమ శిరస్సులు, నాల్కలు ఛేదించు కొనిరని యున్నది. కుడివైపు స్తంభము రెండు తలముల మీద అన్న వేముని బిరుదావళితోబాటు శాసనకాలము పేర్కొనబడినది. ఆనాటి భాష తెలిసికొనుటకీ శాసన భాగమును జూడుడు – శ్రీపర్వతస్థలి చెలువగు శ్రీ మల్లిఖార్జున స్వామి గేహాంగణమున మహనీయ్యమగు వీరమంటపం అనేక ప్లవిలసితంబగు పుణ్యస్థలి నొప్పకట్టించి జగనొబ్బగండన్న –

"వేమభూవిభుని...శ్వర ధర్మ విభవకీర్తిన్ సకల దిక్కులు నిండి సాంద్రమై ఆచంద్రతారక స్థితినుర్వి తనర జేసె శంకరా ... అన్న వేమయ్యరెడ్డింగారు తమ తండ్రి అన్నయ్య రెడ్డింగారి పుణ్యముగా కట్టించె...మంటపము."
ఈ మంటపములోనే 'కొంగువీరులు' తమతలల, నాల్కల ఛేదించుకొని బొందితో కైలాసమునకు బోవుచుండిరట!

క్రీ. శ. 1377 లో శ్రీశైలయాత్రచేసి గొప్ప మంటపమును 'అనవేముడు' నిర్మించెనని, కర్నూలుజిల్లా మాన్యుయల్ నుడువుచున్నది. ఈ వీరమంటపము కట్టిన శిల్పినామము 'పంచభిక్షుంమల్లయ్య'. ఈయన రామనకుమారుడు; శైవాగమ వేత్త మంటపదాత అన్నయరెడ్డి సూనుడు 'అన్నవేమయ'; బాలసరస్వతి శాసన లేఖకుడు. క్రీ. శ. 14వ శతాబ్దములోని నరబలులగూర్చిన ఈ వృత్తాంతమును 'కృష్ణశాస్త్రి' అను విద్వాంసుడిట్లు పేర్కొనెను.

"కొంగువీరులు మతావేశ పరవశత్వంబున తమ శిరసుల, నాల్కల దేవునికి బలిగా నర్పించుకొని, కావలసిన అంగములతో ప్రత్యక్షమగుచుండిరి. మరుక్షణములోమూడు నేత్రములు, ఐదుముఖములు, ఐదునాల్కలు గల్గి అష్టవిధాకృతి కలిగిన శివునిరూపమగుచుండిరి."

("Krishna Sastry–Indian images of Gods and Goddesses. "Hosts of Kongu heroes highly excited under religious fervour, cut off their heads and tongues as offerings and obtained a brilliant body of blessed limbs The next moment they shine with 3 eyes 5 faces and 5 tongues and become the eight embodied Siva.")

ఈ విధముగా గండకత్తెరలతో శిరసులను, నాల్కలను కత్తిరించుకొని కైలాసమున కేగుచుంటిమని వారుతలంచుచుండిరి. ఈ శాసనములోని పూర్తి తెలుగు పద్యము ఇట్లున్నది.

సీ. శ్రీపర్వతస్థలి చెలుఁగగు శ్రీమల్లి
కార్జునస్వామి దేవాంగణమున

మహానియ్యమగు వీరమంటపం అనేక శ్ల
విలసితంబగు పుణ్యస్థలి నొప్ప
కట్టించి జగనొబ్బ గండన్న వేమవిభుని
......శ్వరధర్మకీర్తి
సకల దిక్కులనుండి సాంద్రమై ఆచంద్ర
తారకస్థితి నుర్వి తనరచేసె
శాంకరాగమ మంత్రదీక్షావిభూతి
దంచి తాచారుండగుచున్న పంచభిక్షుం
రామన సుతుండు-నిర్మ— వంశుండు
మల్లనాఖ్యుండు శివభక్తి మార్గరతుండు.

'ప్రోలయ వేమన' కాలమున పాతాళగంగకు సోపానములు కట్టిన 'పంచభిక్షుంరామలింగం' కొడుకు మల్లన, ఈ వీరశిరో మంటపము గట్టియుండెను. ఈ వంశీకులు గొప్ప శిల్పులుగా గాన్పించుచున్నారు. శ్రీశైల, అహోబల సోపానముల కట్టించిన ఈ ముప్పురు రెడ్డిప్రభువులు అనగా ప్రోలయ వేమా రెడ్డి, అన పోతారెడ్డి, అన వేమారెడ్డి' అనువారల నామములు ఆచంద్రతారార్కము చరిత్రలో వెలయుచుండును. ఇంకను

'శ్రీపర్వత సోపాన స్థాపకుండగు రెడ్డివేమ!
శ్రీపర్వత సోపాన స్థాపక వేమక్షితీశ!

అని అనేకచోట్ల తగులు చున్నది. ప్రోలయ వేముని కాలములో అద్దంకిలోనుండి ఎర్రాప్రెగడ హరివంశ, రామాయణాదుల ముగించెను. 'ఎర్రాప్రెగడ' తన ప్రభువుతో శ్రీశైల

యాత్రచేసె నేమో తెలియకున్నది. శ్రీనాథుడు మాత్రము అనేక తీర్థయాత్రలు తన ప్రభువుతో చేసెనని చెప్పవచ్చును. రెడ్డిరాజులలో నైదవవాడు పెదకోమటి వేమారెడ్డి; (1402–1420) శ్రీనాథుడీ వేమారెడ్డి ఆస్థానమున విద్యాధికారియై వెలసెను.

విద్యాధికారీ శ్రీనాథో వీరశ్రీ వేమభూపతేః
ఆకరోదాకరో వాచాం నిర్మలం ధర్మశాసనమ్ ॥

ఈ శ్లోకమునుబట్టి పైవిషయము తేటతెల్లమగుచున్నది. 'పెదకోమటి వేమన' కాశీవిశ్వేశ్వరస్వామి భక్తుడు. ఈయన కాశీరామేశ్వరయాత్రలనుచేయుచుమధ్యలోనున్న 'శ్రీశైలము, పంచారామము, సింహాచలము' మున్నగు యాత్రలను జేసెను. క్రీ. శ. 1405న పెదకోమటి వేమనతో శ్రీశైలమునకు శ్రీనాథుడేగెను. యాత్రా స్థలములలో వేమన అనేకధర్మము లొనరించి, కాశీలో విశ్వేశ్వరస్వామికి నిత్యనైవేద్యమున కేదియో ధర్మముచేసినట్లు కాన్పించుచున్నది. ఈయాత్రలలో కవిసార్వభౌముడు శ్రీనాథుడు, మంత్రి మామిడి సింగనామాత్యుడు పాల్గొనియుండవచ్చును. శాసనములలోని కొన్ని పంక్తులు పై విషయముల జెప్పుచున్నవి. సూరాంబ వ్రాయించిన శా.శ. 1331 విరోధి ఫాల్గుణ బ. విదియనాటి ఫిరంగిపురము శాసనములో నిట్లున్నది.

శ్లో॥ శ్రీశైలే స్థిరమూలతామవగతావృద్ధింకుమారాచలే
పంచారామతలే ప్రతాననుషమా సింహాచలేంద్రే శతః
శ్రీకూర్మేపురుషోత్తమే కుసుమితా యద్ధర్మకీర్తిర్లతా
కాశ్యాం విశ్వపతేః పురం ఫలవతీ నిత్యోపహారోచితమ్.

ఇంకను మరియొకచోట ఇట్లున్నది.

"కావేర్యాం త్రిపురాంతకే జయపురే కాశీపురే గోకులే
పంచారామ పురేషు పట్టనపురే మార్కండశంఖోఃపురే
చాళుక్యామయుతాన్న దారనిరతశ్శ్రీ వేమభూపప్రభుః"

శా. శ. 1327 పార్థివ సం. మాఘ శివరాత్రి దినంబున తెనాలిలోని పినపాడును, ఈరాజు, శంకర గురునకు ధర్మము చేసి శాసనము వ్రాయించెను.

"కాలశ్చేచ్ఛివరాత్రి పుణ్యసమయస్సాక్షీమహాన్ శ్రీగిరి
శ్శ్రీయం కిం నతువర్ణ్యతే సుకవిభిశ్శృణ్వంతుతచ్ఛాసనమ్"

ఇందు శ్రీగిరి పేరువచ్చినది. కోమటి వేమారెడ్డి భక్తుడు, దానవంతుడే కాకుండా ప్రజోపకార్యముల నెక్కింటినిజేసెను. "ఈ చుట్టూవున్న కొండలలో యతులైన సన్యాసులకు మఠాలు ఏర్పరచిరి. అడ్డీలు, కాల్వలు, తూములు, కొండల మీద రాతికట్టు, ఒక 'పుష్కరిణి' కట్టించిరి." అని L.R. 57 లో ఉన్నది. వీనినిబట్టి రెడ్డిప్రభువుల ఉదారభావము తేట తెల్లమగుచున్నది. ఈనాడుకూడ వీరిలో నిట్టి భావముగలదు.

మద్రాసు చిత్రవస్తు ప్రదర్శనశాలలో గొన్ని తామ్ర శాసనములు లభ్యమైనవి. క్రీ. శ. 1416 ఫిబ్రవరి 13వ తేది తామ్రశాసనమునుబట్టి, బ్రాహ్మణ క్షత్రియ వైశ్యులకు శ్రీగిరిలోతగాదా గల్గినదని, అందు బ్రాహ్మణ క్షత్రియులొక పక్షమున, వైశ్యులొక పక్షమున నుండిరని కొన్ని హక్కులు, అధికారములగూర్చి ఈతగాదా వచ్చినదని, తీర్పు వైశ్యుల కనుకూలముగా నివ్వబడినదని తెలియుచున్నది.

(T. V. Jagadisa Ayyar–South Indian shrines)

శ్రీశైలము క్రింద ప్రత్యేక అధికారిని విజయనగరరాజు లేర్ప రచిరి; ఆయన ఒక నందిని, భృంగిపీఠమును బంగారుతో తయారుచేయించెను. ఈభృంగికి మూడు కాళ్ళుగలవని, పై గ్రంథములో వ్రాయబడియున్నది. కృష్ణరాయల పాలిగాపు చంద్రశేఖరయ్య వీనిని సమర్పించెను. పైన చెప్పబడిన తీర్పు క్రీ. శ 14 6లో జరుగుటచేత అది రెడ్డిప్రభువులకు సంబంధించిన తీర్పు అయి ఉన్నదని చెప్పవచ్చును.

కొండవీటి రెడ్డిరాజులుగాక, మరియొక రెడ్డిరాజుల శాఖవారుకూడ శ్రీశైలములో గొన్ని పుణ్యకార్యములొనరించినట్లు కాన్పించుచున్నది. శా.శ. 1327 (క్రీ.శ. 1405) పార్థివ సంవత్సర చైత్ర శు. 10 న శ్రీశైలమల్లికార్జునుని దక్షిణ ద్వారమునుండి శిఖరేశ్వరమువరకు మెట్లను 'కుమారవేమా రెడ్డి తనయుడైన 'కాటయ వేమారెడ్డి' నిర్మించినట్లు శాసన ప్రమాణము లభ్యమగుచున్నది.

రెడ్డిరాజుల తర్వాత అన పోతానాయుడు గోదావరి శ్రీశైలపర్యంతము ఆంధ్రను పాలించెను. కాని శ్రీశైలస్వామికి ఈయన చేసిన పనులు తెలియకున్నవి.

16. విజయనగరరాజులు

(క్రీ శ. 14 వ శతాబ్దము-17 వ శతాబ్దము)

కాకతీయరాజులు పడిపోయిన తర్వాత క్రీ. శ. 1336 లో 'సంగము' యొక్క ఐదుగురు సూనులలో మొదటి ముప్వురు 'హరిహర, కంప, బుక్క' అనువారు శృంగేరి

మఠాధిపతి 'మాధవవిద్యారణ్యుని' సాయంబున విజయనగర నిర్మాణ మొనర్చిరి. మూడు శతాబ్దుల కాలము ఈ నగరము హిందూధర్మమునకు నిలయమై వర్ధిల్లెను. 1వ హరిహర రాయలు, తర్వాత బుక్కరాయలు, తర్వాత 2వ హరిహర రాయలు (క్రీ.శ. 1377-1404)విజయనగర సామ్రాజ్యమును పాలించిరి. చివర రాజు 27ఏండ్లు పాలించెను. ఈయనగొప్ప శైవభక్తుడు. సంస్కృత కర్ణాటక భాషలను, సర్వమతములను సమదృష్టితో జూచిన రాజు. మొదటివారు 'హరిహర-1, బుక్కరాయలు-1 అనువారు పాశుపత శైవశాఖకు జెందిన 'క్రియాశక్తి'అనువాని శిష్యులు. రెండవ హరిహర రాయలు 'వనవాసి' ప్రభువగు ఒక కదంబ రాజకుమారుని తనయను పెండ్లాడెను. ఆమె శ్రీశైలమును దర్శించి, దేవాలయము దగ్గర మైదానమునుండి నీలగంగవరకు 1000 అడుగులలోననున్న నదియొక్క పడకవరకు సోపానపంక్తిని నిర్మించెను."

(Kurnool Dt. Manual P-24)

ఈమెయే చరిత్రలో 'కదంబ విఠలాంబ' యని పేర్గాంచి యున్నది. శా. శ. 1315 శ్రీముఖ మాఘ బ. 15 న ఈ సోపాన నిర్మాణము జరిగినది. శా.శ. 1315 శ్రీముఖ మాఘ బహుళ 14శివరాత్రి సోమవారమున(1393)దేవాలయమునకు ముందు ముఖమంటపము కట్టబడి స్వామివారికి సమర్పించ బడినది. ఇది విజయనగరప్రభువు రెండవహరిహర దేవ మహా రాజుచే నిర్మించబడినది. దక్షిణముననున్న మంటపమును శా.శ. 1328 ధాత మాఘ బ. 14 సోమవారము దినమున (1404) హరిహర దేవ మహారాజు నిర్మించెనని ఒకశాసనము

తెల్పుచున్నది. ఈయన తనసోదరీమణి, పరిచారకులతోగలిసి యిచటికి వచ్చెను. ఈయన అనంతరము మరియొక శాసనము శా. శ. 1344 శుభకృత్తునామ సం. కార్తీక శు. 5 గురువారము నాటిది. (క్రీ. శ. 1422) ఉదయగిరి దేవనయ్యంగారి కుమారుడు అప్పణయ్యంగారు దక్షిణముఖద్వారములో (గవని)నున్న నంది స్తంభమునుండి, దుర్గాదేవి ఆలయమువరకు సోపానములునిర్మించెనని ఇందుఉల్లేఖించబడియున్నది. ఈశాసనము పెద్దచెరువుకు పోయేత్రోవలోనున్నది. ఇది తెలుగులోనున్నది. దక్షిణభాగమున ధ్వజస్తంభమువీద క్రీ. శ. 1328 ధాతనామ సంవత్సరమునాటి శాసనముగలదు. చోళమండల రాజ్యమున 'గోపయదేవ మహారాజు కుమారుడు 'సాళువ తిరుమలయ దేవమహారాజు బంగారు ధ్వజస్తంభమును ప్రతిష్ఠించెనని కైఫీయతులో నున్నది.

పాతాళగంగకుబోవు మార్గములో కదంబ రాజకుమారి విరలాంబ శాసనములు సంస్కృత నాగరి, తెలుగు లిపిలోనివి నాల్గు కాన్పించినవి. అందొకటి శా. శ. 1315 (క్రీ. శ. 1393) శ్రీముఖ సంవత్సరము నాటిది. ఈమె కొకనాటి రేయి ఒక స్వప్నము వచ్చెను. ఆ స్వప్నములో మల్లికార్జునస్వామి ప్రత్యక్షమై, పాతాళగంగకు సోపానములు గట్టించుమని కోరగా నామె సోపానముల గట్టించెనని, ఒక రాతి స్తంభమువీద నున్న శాసనములో నున్నది పాతాళగంగకుబోవు త్రోవలో నొక పెద్ద రాతిబండమీద నాల్గు తలములలోను వ్రాయబడిన మఱియొక శాసనము గలదు. ఇంకొకటి మరియొక స్తంభము నాల్గుముఖములమీద ఉన్నది.

ఇంకొకటి మెట్లకు దగ్గరగానున్న పెద్దరాయిమీద నున్నది. ఇది చాల-శిధిలావస్థలోనున్నది. దీనినిబట్టి విఠలాంబ అను రాకుమార్తె శా. శ. 1318 లో మెట్లకు దగ్గరగా 'విఠలేశ్వర' విగ్రహమునుకూడ ప్రతిష్ఠించెనని తెలియుచున్నది. ఈశాసనముసంస్కృతములో నున్నది. Brown XV-పుట 324 యిట్లు తెల్పుచున్నది. 'కదంబకులము' హరిహరరాజు - శ్రీ మల్లికార్జున పర్వతానికి పాతాళగంగకు మధ్యలో సోపానాలు కట్టించెను. నాగర, కన్నడ, అరవములో శిలాశాసనములు వ్రాయించెను. మల్లికార్జున దేవాలయాన్నుంచి పాతాళగంగకు పోయే మార్గమందు వేయించినారు. అందులోను సోపానాలు కట్టించినారు.'' కైఫీయతులోని వాక్యములు భిన్నముగా నున్నవి. శివభక్తుడైన హరిహరరాయలు దేవాలయము ముందు ముఖమంటపము కట్టించెనని, ఆలయమునుండి నీలగంగలోనికి మెట్లను కదంబరాజకుమారివిఠలాంబ కట్టించెనని చెప్పవచ్చును. ఇట్లీపుణ్యదంపతులు, తీర్థయాత్రికులుండుటకు ముఖమంటపమును, పాతాళగంగ కేగుటకుసోపానపంక్తినితయారుచేసి ఆశశితారకంబగుకీర్తిని గడించిరని చెప్పవచ్చును. శ్రీశైలముకైఫీయతులో మరియొకచోట నిట్లున్నది. "బుక్కరాయల కుమారుడు హరిహరరాయలు - సౌరాష్ట్రపాలకుడు కదంబకుల సంభూతుడు 'బసవదేవరాజుకుమారుడు కామదేవుడు, ఆయనభార్యపద్మళాదేవి, కుమార్తె 'విఠలాంబ' ను హరిహరరాయల కిచ్చిచేసిరి ఈ 'విఠలాంబ' శ్రీశైలమందు పాతాళగంగకుపోయే మార్గములో సోపానములు కట్టించినది. నాగరం, తెలుగు, సంస్కృతములో శక. 1315 శ్రీముఖనాటి

శాసనములున్నవి. దక్షిణవైపు ముఖమంటప స్తంభానశాసనము స్వల్పముగా నున్నది. హరిహరరాయలు విస్తారముగా కట్టించెను." మరియొకచోట "బుక్కరాయలు-ఇచట ధర్మములు, స్వామి భోగములు నడిపిరి అని, భార్య గౌరమాంబవలన హరిహరరాయలు కట్టెనని" ఉన్నది. కైఫీయతులో నందందు దోషములుగాన్పించుచున్నవి. మల్లికార్జునస్వామి ఆలయముకు దక్షిణమున ధ్వజస్తంభముమీాద శా. శ. 1378 ధాతనామ సం. నాటి శాసనముగలదు. చోళమండలమును పాలించు రాజప్రతినిధి,గోపదేవరాజు కుమారుడు సాళువ తిరుమలరాజు విజయనగరపాలకుడైయుండెను. ఆయన ఒక ధ్వజస్తంభమును ప్రతిష్ఠించెను.

ప్రౌఢదేవరాయలు అని పేర్గాంచిన (క్రీ. శ. 1426-1446) ఇమ్మడి దేవరాయలు గొప్ప వీరశైవమతాభిమాని. శ్రీ నా థు డు కవిసార్వభౌమ బిరుదును, కనకాభిషేకమును బొందిన దీయన ఆస్థానమున నేయని తెలియుచున్నది. ఈయన ఆస్థానమున వీరశైవలేఖకుడు "చామరస" అనువాడు 'ప్రభులింగలీల' అను గ్రంథము రచించెను. దేవరాయలు తన సోదరీమణితో వచ్చి శ్రీశైలస్వామిని దర్శించినట్లు తెలియుచున్నది. సాళువవంశరాజులు కూడ కొన్ని తటాకములు త్రవ్వించి స్వామి పేరున నప్పగించిరి. 2వ దేవరాయలు మేనల్లుడు 3వ విరూపాక్షుడు, మల్లికార్జునుని బారదోలి క్రీ.శ.1466 (శా.శ. 1388)లో సింహాసనమధిష్ఠించెను. శ్రీశైల శాసనములుగూడ ఈసంవత్సరములోనివే. 3వవిరూపాక్షుడు ఆసమయమున కొన్ని ధర్మములుచేసెను. శా. శ. 1379 సం.

ఈశ్వర మాఘ. బ. పంచమి గురువారము రోజున వీర ప్రతాప ప్రౌఢదేవరాయ మహారాయుల కాలమున వ్రాయ బడిన శాసనము కన్నడములో నున్నది. రాయలవారి రాజ మందిరములోని నౌకరు 'దేమరసయ్య' అనువాడు కొంత భూమినిగొని, దాని నాలయము కొసంగి, ప్రతిదినముస్వామికి ఒక పళ్ళెము నైవేద్యమిచ్చునట్లు, ప్రతిదినము ఐదుగురు జంగ ములకు భోజనము పెట్టునట్లు ఏర్పాట్లుచేయుచు శాసనము వ్రాయించెను. ఇది మంటపములోని ఒక స్తంభముమీద దక్షిణపు వైపుననున్నది. గర్భగుడికితూర్పునపెద్దనందికూటము గలదు. ఈశ్వర మాఘ బ. విదియ గురువారము దినమున శ్రీ ప్రౌఢదేవ మహారాయలు, స్వామికి నైవేద్యముపెట్టునట్లు ఐదుగురు జంగములకు భోజనము పెట్టునట్లు ఏర్పాట్లు చేయుచు ఒక శాసనము వ్రాయించెనని, శ్రీశైలము కైఫీయతులో నున్నది. ఇంకను గర్భగుడికి తూర్పున ఈశ్వర మాఘ బ. పంచమినాడు, ప్రౌఢదేవరాయలు ఐదుగురు జంగములకు భోజనము పెట్టునట్లు ఏర్పాట్లు చేసెనని, ప్రమాది ఫాల్గుణశుద్ధ విదియ సోమవారము నాటిది మరి యొకటి గలదని, వీరసాళువ నరసరాయుల శాసనముగలదని, ఈ కైఫీయతులోనే ఉన్నది. 'వీరప్రతాప ప్రౌఢమహాదేవ రాయలు' తనసోదరితో, పరివారముతో శ్రీశైలమువచ్చి స్వామిని దర్శించినట్లు శాసనాధారమున జెప్పవచ్చును.

వీరప్రతాప ప్రౌఢదేవరాయ మహారాయలవారి క్రీ.శ. (1419-1449) రాజభవనములోని పరిచారకురాలు శా.శ. 1379 సం.లో కన్నడభాషలో వ్రాయించినశాసనము మంటపములోని

ఒక స్తంభముమీద వేయబడినది. ఐదుగురు జంగమదేవర్లకు ఉచితముగా భోజనము పెట్టుటకు, ఒక పళ్లెము నైవేద్యము నిత్యము స్వామికి ఆరగింపు చేయుటకు ఈ పరిచారకురాలు కొంత భూదానము చేసినది. ఈ మంటపములో ఐదవ స్తంభము మీద పడమటి తలమున శా. శ. 1381 ప్రమాది నామ సం. ఫాల్గుణశుద్ధ తదియ సోమవారము దినమున వేయించిన కన్నడశాసనమున్నది. దీనినిబట్టి 'వీరప్రతాప విజయరాయ మహారాయల 'కూతురు' లఖుమాజిఅయ పాండ్య పెరుమాలదేవభార్య కొంతభూమినికొని, మల్లికార్జున స్వామికిదానము చేసెనని, దీని ఆదాయములో ఒకపళ్లెము నైవేద్యము స్వామి కారగింపు చేయుటకు, ఐదుగురు జంగములకు నిత్యము ఉచితభోజనము పెట్టుటకు ఏర్పాట్లు చేయుచు ఈశాసనము వేయించెను. శా.శ. 1407 విశ్వావసు భాద్రపద శు. పౌర్ణమి గురువారము చంద్రగ్రహణ పుణ్యకాలమున 'ఎరమ్ కండయ దేవ మహారాజు' సూనుడు, 'పెదమల్లప రాజు' సాళువ వంశీకుడు దేవాలయావరణములో తూర్పు వైపున పగిలిన రాతిమీద తెలుగులో ఒక శాసనము వేయించెను. దీనినిబట్టి మల్లికార్జునస్వామికి ధూపదీప నైవేద్యములకు ధర్మముగా ఒక చెరువు, దానిక్రింద సాగు మన్న భూములు యిచ్చినట్లు తెలియుచున్నది. 'సాళువ మహా మండలేశ్వర సాళువ ప్రౌఢరాయదేవ మహారాయ' కాలమునాటి శాసనము శా. శ. 1389 సర్వధారి మాఘ బ. చతుర్దశి సోమవారము నాటిది కాన్పించినది. ఈ రాజు సిద్ధపురమువద్ద 'గంగసముద్రము' అను తటాకము త్రవ్విం

చెను. దీని క్రిందనున్న మాగాణిభూములను దేవాలయము లోని స్వామి నిత్యనైవేద్యముల కీరాజు ఒసంగెను ఇంకను బ్రాహ్మణుల, జంగమయ్యల పోషణకొరకు శ్రీగిరిమీాది సిద్ధసముద్ర చెరువు వద్దనున్న ఒకతోటను, రెండు భవనముల, పాలిచ్చుధేనువుల నొసంగెనని తెలియుచున్నది. క్రీ. శ. 15 శతాబ్దిలో సాళువవంశరాజులు చెరువులు త్రవ్వించి, ఆలయమున కప్పగించినట్లు శాసనములు తెల్పుచున్నవి. Brown XV – 330 పుటలో మన్నాని అన్నపయ్య ధర్మాలు వ్రాయబడి ఉన్నవి. "మల్లికార్జున, భ్రమరాంబకు నిత్య నైవేద్యములు – సిద్ధేశ్వరుని ముఖమంటపము కట్టించి దేవుని ప్రాకారం, కోట దక్షిణ దిక్కున కోటకొమ్మలు పడిపోయి ఉండగాను తిరుగా ఎత్తించి ఇనుము స్తంభమున్ను దక్షిణ గోపుర మంటపము రాయివిరిగి ఉండగా, తిరుగాకప్పు రాళ్ళువేయించిరి."

శా. శ. 1425 రక్తాక్షి మాఘ బ. చతుర్దశి సోమవారమునాడు (క్రీ. శ. 1504) నాగిశెట్టి, లక్ష్మమ్మ కుమారుడగు వీరయ్య మల్లికార్జునస్వామి ఆలయ ముఖమంటపమునకు దక్షిణపు వాకిలి భాగమున బంగారుతో తాపడము చేసినట్లు ఒక శాసనము తెల్పుచున్నది. ఆవరణములోని 4వ స్తంభముపై ఈశాసనమున్నది. అదే ఆవరణములో ఐదవ స్తంభముమీాద శా. శ. 1452 (1530) విరోధి శ్రావణ శు. పౌర్ణమి సోమవారము దినమున వ్రాయబడిన తెలుగు శాసన మున్నది. శ్రీపర్వతమునకు జెందిన స్థలకరణము 'యేరి కంటి కామరాజు' ఛండి ఉన్న స్థలములో ఒక నంది

విగ్రహముమీద, స్వామివారి వంటశాలలో 'అన్నపూర్ణ భామినీ' విగ్రహమును ప్రతిష్ఠించినట్లు తెలియుచున్నది. స్వామి ఆలయ ఆవరణములో 'బలిపీఠమునకు దగ్గరగానున్న 'వీరకల్లు' మీద నొక బొమ్మగలదు. 'భండారు వీరమరాజు' సేవకుడైన 'నాగరాజు తిమ్మన్న' ఒక బెబ్బులితో డీకొని దానిని వధించినట్లు దీనినిబట్టి తేలుచున్నది. ఆ కాలమున శ్రీగిరి అరణ్యములలో బెబ్బులు లుండెడివి. దేవాలయము తూర్పు గోపురము మీదనున్న రాతి పలకమీద, తెలుగు శాసనమొకటి శా. శ. 1370 విభవ ఆషాఢ శు. పౌర్ణమి సోమవారము నాటిది కాన్పించును. మల్లికార్జునుని ఆలయములో శివరాత్రి ఉత్సవము జరుపుటకు వర్తక సంఘము వారు కొంతరుసుమును ధర్మముగా నిచ్చినట్లు దీనినిబట్టి తేలుచున్నది.

వీరనరసింహరాయలు క్రీ.శ. 1505–1509వరకు పాలించెను. విజయనగర శాసనములలో 'వీరప్రతాప వీరనరసింగరాయ మహారాయని' శాసన మొకటి మల్లికార్జునాలయము మధ్యలోనున్నది. ఈ శాసనము కన్నడభాషలో నున్నది. దీనినిబట్టి ఈరాజు మల్లికార్జునదేవుని ఆలయమును దర్శించెనని, ఈశ్వరునికి గొరవాడు లొనర్చెనని తెలియుచున్నది.

శ్రీకృష్ణదేవరాయలకాలము (క్రీ. శ. 1509–1530)లో శ్రీశైలదేవాలయము మహోన్నత వైభవమనుభవించినది. రథమార్గాని కిరువైపుల ఈయన మంటపములు కట్టించి, గ్రామములదానముచేసెను. వీరప్రతాపకృష్ణదేవమహారాయలు వారి శాసనము శా. శ. 1438 యువ శ్రావణ శు. ది. 15

బుధవారము చంద్రగ్రహణము దినమునాటిది. ద్వారమునకు కుడివైపున రాళ్ళమీద ఈ శాసనమున్నది. ఈ శాసనము తెలుగులోనున్నది. దీనిని అలెగ్జాండర్ 'రీ'కూడ పేర్కొనెను. కృష్ణదేవరాయల దండయాత్రల పేర్కొని,అమరేశ్వరస్వామికి ధర్మములుచేసిన అనంతరము రాయలవారు శ్రీపర్వతమునకు వేంచేసిరని, రథవీధిలో అనేక మంటపములు గట్టించిరని, ఈ పని శ్రీముఖ వైశాఖ శు. ఏకాదశి గురువారము దినమున జరిగెనని, ఈసమయమున పారుమూంచాల, ఆతుకూరు అను గ్రామములను మల్లికార్జునస్వామి ఆలయమునకిచ్చిరని, ఇంకను కావడులు, బరువువేసిన గుర్రములు, ఎద్దు, గాడిదలు, నెత్తి మూటలు మున్నగు వానిమీద వచ్చు పన్నులను స్వామివారి ఆలయము కిచ్చునట్లు చేసిరని ఈశాసనము తెల్పును. ఎడమ వైపున ఈ శాసనము కన్నడములో నున్నది. కృష్ణరాయలు అనేకచోట్ల కాళహస్తి, తిరున్నామలై, చిదంబరం, శ్రీశైలం, తిరుపతి అనుచోట్ల అనేక నూత్న ప్రతిష్ఠలుచేసి, భూదాన ములు చేసెను.

("The Raya erected numerous additions to the great temples at Kalahasti,Thirunnamalai,Chidambaram, SreeSailam and Thirupathi.")—KurnoolDt. Manual-"On his return, he visited the holy shrine of Sree Sailam and made a grant to it of the villages of Atmakur and Parumanchala as an offering of success.")

ఇదే విషయము శ్రీశైలము కైఫీయతులో నిట్లున్నది. "శా.శ. 1428 యువశ్రావణశు.పౌర్ణమిబుధవారము చంద్రగ్రహణము

దినమున కృష్ణరాయలు భార్యతో సహా వచ్చెనని, ఈ దేవునికి తేరువీథిశిలామంటపాలు కట్టించి శ్రీముఖ వైశాఖ శు. దశమి గురువారము – మధ్యాహ్న అవసరము, మహానైవేద్యానికి పారుమంచాల గ్రామము, ఆత్మకూరు యిచ్చిరని, కాశికావడి సుంకం, గుఱ్ఱం, పెద్దగాడిదె, తలమోపు మొదలగు వానిచేత సుంకం కొనకుండా మన్నించి శాసనము వ్రాయించెను." అని ఉన్నది. శాసనముకు కైఫీయతుకుకొంచెముభేదముకాన్పించినది. కృష్ణరాయల నౌకర్లశాసనములు కొన్ని ఉన్నవి. శా. శ. 1448 సర్వధారి మాఘ బ. దశమినాటి శాసనమొకటి మంటపములోని మూడవ స్తంభమువిూద పడమటి ముఖముపై నున్నది. ఈ శాసనము కన్నడములో నున్నది. 'అబ్బరాగి' కి జెందిన 'మల్లపన్న' అనువాడు, కృష్ణరాయల రాజభవనములో బరిచారకుడు ఈ శాసనము వేయించెను.

శా. శ. 1451 విరోధినామ సం॥ మార్గశిరశుద్ధ పౌర్ణమినాడు ద్వారమునకు కుడివైపున మంటపములో లిఖించిన ఒక శాసనము గలదు. ఇది సంస్కృతము, తెలుగులో నున్నది. 'దేవ యొక్క అల్లుడు, కృష్ణరాయలకు నమ్మినబంటు, గొప్పమంత్రియైన 'చంద్రశేఖరామాత్యులు' మల్లికార్జునాలయమునకు ఉత్తరపు వైపున కల్యాణమంటపము నిర్మించెనని, దానిపైన స్వర్ణకలశమును నిర్మించెనని, ఈ లింగమునకు ఒక ఆలయ నిర్మాణ మొనర్చెనని, దీనికి 'దేమెళ' అనిపేరని, యిందున్నది. దీని తర్వాత ఒక తెలుగుశాసనము శా. శ. 1452 వికృతి చైత్ర బ. అమావాస్య దినమునాటిది కన్పించినది. దీనినిబట్టి పైమంత్రి 'చాగలమర్తి' సీమలోని

'క్రొంగోతె' అను గ్రామమును ఒక సేవకునికి ధర్మము చేసినట్లు తెలియుచున్నది. శా. శ. 1452 వికృతి ఆషాఢ శు. పౌర్ణమినాడు కృష్ణరాయల అల్లుడు చంద్రశేఖరయ్య ధ్వజపునఃప్రతిష్ఠగావించెనని కైఫీయతులో నున్నది. ఈచంద్రశేఖరయ్య శ్రీశైలరాజ్యమును రాజప్రతినిధిగా (అవసరం) పాలించుచు మల్లికార్జునస్వామి శయనమందిరమున కెదురుగా ఒక మంటపనిర్మాణ మొనర్చెనని, నందీశ్వర, భృంగీశ్వర బంగారు విగ్రహములను బహుమానముగా నొసంగెనని, ఆ మంటపములో తనయొక్క, తన ప్రభువైన కృష్ణరాయల, తన మామయైన 'దేమరుసు' యొక్క విగ్రహముల బ్రతిష్ఠించెనని, ఆమంటపములో స్వామివారి పూజాపునస్కారములకగు ఖర్చులను భరించుటకు, తన రాజ్యములోని "ముసలిమడుగు సీమ" లోని "శివపురము" అను గ్రామమును చంద్రశేఖరయ్య దానము చేసెనని తెలియుచున్నది ఇంకను ఒక బంగారు నందిని, భృంగిపీఠమును దేవునికిచ్చెనని, మల్లికార్జున స్వామికిఉత్తరపువైపున 'దేమయ్య' పేరుతో నొకవిగ్రహప్రతిష్ఠ చేసెనని, దాని కెదురుగా ఒకబంగారు స్తంభమును నాటించెనని తెలియుచున్నది. ఇంతేకాకుండా, శ్రీగిరికి దిగువభాగమున 'నాగులూటి' అను గ్రామమువద్ద 'వీరన'(వీరభద్ర) పేరుతో నొక దేవాలయమును గట్టించి, 'దేమయ' అను పేరుతో నొక లింగమును దానిలో బ్రతిష్ఠించెనని, 'దేమసముద్ర'అను గ్రామమును బ్రాహ్మణుల కగ్రహారముగా నొసంగెనని తెలియుచున్నది. అచటనే ద్వారమునకు ఎడమవైపున శా. శ. 1451 విరోధి కార్తీక శు. పౌర్ణమి ఆదివారము దినమున తెలుగులో

వ్రాయబడిన చంద్రశేఖరయ్య శాసనము కాన్పించినది. దీనిని బట్టి 'గతిరాజుపెంట' యను గ్రామమును బసవమఠమునకు జెందిన 'రాబోలి వీరనొడయ'అనువానికి 'చంద్రశేఖరయ్య' తనక్షేమము, దేవరసయ్య క్షేమము, తనప్రభువగుకృష్ణరాయల క్షేమముకొరకు ధర్మము చేసెనని తెలియుచున్నది. ఈప్రకారము మంత్రియైన చంద్రశేఖరయ్యధర్మములుమిక్కుటముగా నున్నవి. మరియొక కన్నడ శాసనమునుబట్టి కృష్ణరాయల సేవలో (ఊలిగ) నున్న 'మాదయ్య, మల్లరస' అనువారు శ్రీగిరిస్వామిని బూజించినట్లు తెలియుచున్నది. ఇది మంటపములోని కుడివైపుననున్న స్తంభముమీద పడమటి ముఖము మీద ఉన్నది. ఇంకను కృష్ణరాయల కాలమునాటి మరియొక శాసనము శా.శ. 1433 ప్రజాపతి మాఘ బ.చతుర్దశి సోమవారము నాటిది (కలి 4611) మంటపములోని కుడివైపు పశ్చిమవైపుననున్న స్తంభములమీద తూర్పువైపుననున్నది. దీనినిబట్టి 'శాంతకుమారుడు లింగ' అను వీరశైవుడు ఒక ముఖ్యనాయకుడు, శ్రీగిరిస్వామికియిచ్చిన ధర్మములు వరుసగా తెలియుచున్నవి. ఈయన పుణ్యకార్యములలో నొకటి శ్వేతాంబర జైనుల శిరచ్ఛేదన మని ("The one of the pious acts being beheading of the Swethambara Jainas") తెలియుచున్నది. శాంతయ్య కుమారుడులింగయ్య రాయల సామంతుడు. గర్భగుడికి కనక పూతపూయించెనని కైఫీయతులోనున్నది. ఇంకను విరోధిశ్రావణబహుళదశమిలో "మన్నాని అన్నపయ్య ధర్మాలు-కంబాలు ఎత్తించిరి. కోట

కన్నాలు పడినది. దక్షిణపురాయివిరుగ మరమ్మత్తులుచేసిరి" అని కైఫీయతులోనున్నది.

శాంతలింగయ్య కుమారుడు ప్రాకారము కట్టించి, ఏనుగుల, గుఱ్ఱముల, భటుల, మృగపక్షిజాతుల బొమ్మలు లిఖించెనని కైఫీయతులో నున్నది. క్రీ. శ. 1512 ప్రజోత్పత్తి సం.లో వీరశైవుడైన శాంతలింగము ఒక కాల్వను త్రవ్వించెను. ఆయన కుమారుడు ముఖమంటపము కప్పుపైన బంగారు తొడుగులు వేయించినట్లు తెలియుచున్నది. శివకథలు సూచించు బొమ్మల నీయన గోడలపైన చెక్కించినట్లు కాన్పించుచున్నది. శాంతలింగయ్యను గూర్చి శ్రీశైలము కైఫీయతు (XVI) లో నిట్లున్నది. "మల్లికార్జునుని ధర్మకర్త భిక్షువృత్తి శాంతలింగయ్య" అనేజంగము. అతను విశేషంగా చదువుకొన్నవాడున్నూ జ్ఞానవంతుడున్నూ అయి ప్రవేశించి, అక్కడ మునుపు స్వల్పంగా ఉన్న ఆలయంవద్ద తాను ఒక మంటపం కట్టించి పేదలకు సత్రం సాగించెను. బ్రాహ్మణులకు అధ్యయనం చేయించెను. అతిథిపూజలు, అరణ్యము బయలుచేయించి, గ్రామములు, మల్లిఖార్జునుని భోగములకు, శాంతయ్యగారి శివలింగమఠములకు సత్రానకు నడిచే గ్రామములు అన్ని ఈయన పరామర్శిస్తు ఉండెను- చేరువగా ఒక దుర్గము కట్టించి, కొంతమందిని ఉంచి, గ్రామములకు ఉపద్రవము లేకుండా కాపాడెను. రాజులకు నడిచే బిరుదులు, మర్యాదలు, జంగాలకు గురువు-మర్యాదలు బిరుదులు - స్వస్తిశ్రీ భువనైక త్రిలక్షు గ్రామగోళక మహామఠస్య సామ్రాజ్య పట్టభద్ర శ్రీమద్రాజ గురుచరణ సరసీరుహా

భూషితము స్తకులు శ్రీ త్రిపురాంతక దేవదివ్య శ్రీపాద పద్మారాధకులైన శ్రీ పర్వతామల బసవగోళక మారను శ్రీమంతు నిజగురు శాంత ప్రాజ్య శివదేశికులు అనే బిరుదుగలదు."

వీరశైవుడు, లింగాయతుడు అయిన ఈ 'శాంతలింగను' బొండతో కైలాసమేగుటకు అనేకమంది శ్వేతాంబర జైన మతాచార్యుల వధించెను. కృష్ణరాయల కీవిషయములు తెలిసి ఈ ఘోరకృత్యమున కసహ్యించుకొనెను. రాయలు వైష్ణవుడైనను శైవమతపోషణచేసిన, మతసహనముగల మహాప్రభువు. జైనుల వధ విని దీని నాపుటకు 'వెలుగోటి నాయకుడగు గని తిమ్మానాయుని' పంపగా ఆయన మతిమాధ్యము గల ఈ లింగాయతుని వధించెను.

(Sri N. V. R. — Vijaya Nagar – the third dynasty "Velugoti chief Gani Thimma Naidu attacked the bigoted Lingayat and slew him.")

రాయలు మతభేదము పాటించకుండ తిరుపతి, కంచి సింహాచలము, అహోబిలము, కాళహస్తి, శ్రీశైలము, అమరావతి మున్నగుచోట్ల అనేక భూదానములు చేసెను. వీరశైవసిద్ధ భిక్షావృత్తి, మతస్థాపనచేసెను. అతని భార్య, శిష్యుడు పర్వతయ్య క్రీ. శ. 1518 (శా. శ. 1440) లో స్వామికి కొన్ని ధర్మములు చేసెరి క్రీ. శ. 1516వ సంవత్సరమున అనేక విధములైన వాహనములమీద, జంతువులమీద సరకులనుంచి, శ్రీగిరిమీదకు యాత్రికులసౌకర్యార్థము చేర్చుచుండిరని కైఫీయతులఆధారమున జెప్పవచ్చును. కడపజిల్లాలోని 'వామనూరు' గ్రామ కైఫీయతునుబట్టి క్రీ.శ. 1536వ సంవత్సరములో పెన్నం

బాడి,ముర్కినాడు,రేనాడు, సకిలిసీమ, అవుకు,కోయిలకుంట్ల, పెదనంద్యాల, పులివెందలలోనున్న మగ్గములమీద రావలసిన బాకీలను 56 దేశములకు జెందినశ్రేష్ఠులు శ్రీశైల మఠముమీద ఆధిపత్యము వహించిన స్వామికి ఉచితముగా మంజూరు చేసినట్లు L. R. 18 లోని 'వామనూరు' కైఫీయతు తెల్పుచున్నది. క్రీ. శ. 1542-43 (శా.శ. 1464) వ సంవత్సరమున రామరాజు శ్రీశైలములో నున్నట్లు శాసనాధారమున చరిత్రకారులు వ్రాసినారు. ఇంకను క్రీ. శ. 16 వ శతాబ్దములోని తామ్రశాసనములబట్టి దక్షిణ హిందూస్థానమునగల పుణ్యస్థలములలో (1) చిదంబరము (2) విరూపాక్షం (3) కాళహస్తి (4) తిరుపతి (5) కంచి (6) శ్రీశైలము (7) తిరువన్నామలై (8) హరిహర (9) అహోబల (10) సంగమేశ్వర (11) శ్రీరంగ (12) కుంభకోణ (13) మహానంది (14) గోకర్ణ (15) రామేశ్వర అను శైవ, వైష్ణవ క్షేత్రములు గలవని తెలియుచున్నది. ఈ శతాబ్దములోనే శైవ, వైష్ణవ, జైన మఠములు వ్యాప్తిలోగలవని, ఇందులోగొన్నిబ్రాహ్మణులకు, కొన్నిబ్రాహ్మణేతరుల కుపయోగించుచున్నవని, కొన్నిలింగాయతుల మఠములు లింగాయతులుకాని వారి కుపయోగించబడుచుండెనని, అందులో ముఖ్యమైనమఠములు, శ్రీశైలము, సంగమేశ్వరము, ఉమ్మత్తూరు' అనుచోట్లగలవని శ్రీ వేంకటరమణయ్యగారు వ్రాసినదిసత్యముగానేయున్నది. శ్రీశైల కైఫీయతులో శా.శ 1414 ప్రజోత్పత్తి మాఘ బ. చతుర్దశి సోమవారము దినమున 'ఈ కోటి చిన్నిశెట్టి' సదాశివలింగము ప్రతిష్ఠచేసి, రంగసముద్ర గ్రామమిచ్చెనని, దక్షిణమున చతు

ర్మాఖ బ్రహ్మా ఆలయమువద్ద శా. శ. 1425 శ్రీముఖ మాఘ బ. చతుర్దశి గురువారమున గర్భగుడి, ముఖమంటపము కట్టించెనని రాయలసేవకుడు పర్వతనాయుడు బంగారుపూత పూయించెనని యున్నది.

ఇంకను దక్షిణమున ఒక శాసనము గలదని శా. శ. 1452 వికృతి సంవత్సరములో మంత్రి చంద్రశేఖరయ్య విమానముపై బంగారుపూత పూయించిరని కృష్ణరాయలు బంగారు రేకులు వేయించెనని సంస్కృతమున అష్టకలు వ్రాసిరని, చంద్రశేఖరయ్యగారి రాగిరేకుల శాసనముగలదని, తూర్పువైపున నున్న శాసనమునుబట్టి పరమాన్నం నైవేద్యము కొరకు 'పల్లవోలి' గ్రామము సమర్పించిరని, భక్త శేఖర నాయని పౌత్రుడు తిప్పానాయని పుత్రుడు మల్లానాయుడు ఈ పనులు చేసెనని, విమానం, బంగారు పనులు చేసినవాడు, కంసాలి నందికుంట నాగాబత్తుని కుమారుడు కొండాబత్తుడని, గర్భగుడి ద.శాసనమునుబట్టి మంత్రి అయిన చంద్రశేఖరుడు స్తంభం తిరుగ గట్టించెనని, నాగలూటివనం, వీరభద్ర ఆలయం, మంటపం, కోలను కట్టించిరని, చంద్రశేఖరయ్య హేమదండము చేయించెనని క్రీ. శ. 1800-1804 మధ్యకాలములో వ్రాయించిన కాలిన్ మెకంజీ కైఫీయతు తెల్పుచున్నది.

కృష్ణరాయలు స్వయముగ వచ్చి శ్రీశైల ఆలయమునకు ఈ క్రిందివానిని ధర్మము చేసెనని చరిత్రకారులు వ్రాసినారు. అందులో నివి.

1. వజ్రనిర్మితమైనహారము. (Diamond necklace)
2. పచ్చతో తయారైన కంకణము.(Emerald wristlet)
3. బంగారు పళ్లెము. (Gold Plate)
4. 1000 బంగారునాణెములు. (1000 Pieces of gold)

ఇంకను తమిళ గ్రంథములలో నిట్లున్నది. "కృష్ణరాయల మంత్రి చంద్రశేఖర్ కల్యాణమంటపము కట్టి, కలశము పెట్టె నని, గుడిముందు మంటపము కట్టెనని, ఇంకా అనేక మరమ్మత్తులు చేసెనని, ఆ మంటపములో కృష్ణరాయల చంద్రశేఖరుని శిలాప్రతిమల 'దేమరస' అనువాడు ఉంచెనని నందిప్రతిష్ఠ చేసెనని, దేవరస శాసనముగలదని ఉన్నది.

'వీరప్రతాప అచ్యుతరాయల' కాలములోకూడ వ్రాయబడిన శాసనమొకటి కాన్పించు చున్నది. శా.శ. 1452 వికృతి పుష్య బ. ఏకాదశి గురువారము (1530) నాడు 'మాలపనాయండు' అనువాడు మల్లికార్జున స్వామి ఆలయము నకు ఒక గంట నొసంగి, భ్రమరాంబదేవికి ఒక వస్త్ర మొసంగెను. ఈ రెండు ధర్మములు రాజు క్షేమముకొరకు, ఆయన సోదరుడు 'కృష్ణదేవరాజ దేవమహారాయ' క్షేమము కొరకు యివ్వబడెను. అచ్యుత దేవరాయని రాజ్యములోని 17 రాజ్యములలో శ్రీశైలము ఐదవది. విజయనగరరాజు వేంకటపతి రాయల కాలమునాటి కన్నడ శాసనమొకటి శా. శ. 1524 (క్రీ. శ. 1602) శుభకృతు మాఘబహుళ 14 – శివరాత్రి దినమునాటిది కాన్పించినది. దీనినిబట్టి 'దొడమాలగయ్య' కుమారుడు 'చికయ్య' అనువాడు 'ముడి యపనాయకుని' క్షేమముకొరకు . ఒక దీపస్తంభమును

నాటించి శాసనము వేయించెను. ఈ 'చికయ్య' నిడుగళ్ళ సీమలోని 'హెన్గిన'కు జెందిన వడ్రంగి; ఇచట చోళరాజు క్షేమము కొరకు బంగారు వర్షపాతము, గల్గినదని చెప్పబడు చున్నది. కొన్నిచోట్ల 'పాలకయ్య' కుమారుడని యున్నది. విజయనగర ప్రభువు 'వీరతిరుమలయ్య దేవమహారాజు కుమారుడు వీరప్రతాప రామరాజయ్య దేవ మహారాజు' శా. శ. 1499 భావ వైశాఖ బ. అమావాస్య శుక్రవారము దినమున (క్రీ. శ. 1577) వ్రాయబడిన తెలుగుశాసన మొకటి కాన్పించినది. దేవాలయమునకు పడమటి వైపుననున్న "భోగ వతి" ప్రవాహమునకు అడ్డముగా వేయబడిన ఆనకట్ట శిధిల మగుటచే, మరమ్మత్తు కావలసి ఉండెను. రాజుయొక్క ప్రతినిధి 'దండికంటి లింగపన' ఈ ఆనకట్టను తిరుగ వేయించి, ఈ కట్టను చెరువుతో సహా, స్వామివారికి పూలతోటవేసే నిమిత్తము ధర్మ మొసంగెనని తెలియుచున్నది. ఆనంద ఆషాఢ శుద్ధ విదియ ఆదివారమునాటి శాసన మొకటి తెలుగులో నున్నది. సారంగమఠములోని 'సానరాయి' మీద ఉన్న యీ శాసనమునుబట్టి 'పులి అన్నమనాయుడు' కుమారుడైన 'సింగయ్య' ఈ సానరాయి నిచ్చినట్లు తెలుచున్నది.

ఇంకను కైఫీయతులో 'అచ్యుతరాయల' శాసనము తూర్పువైపునగలదని, ధ్వజస్తంభముమీదశా. శ.1458మన్మథ భాద్రపద బ. త్రయోదశి నాటి శాసనము గలదని, 'సలక రాజుల పిన తిరుమలయ్య దేవమహారాజు' కార్యకర్త వచ్చి నాఁడని నారయ్యగారు మల్లికార్జునుని యజ్ఞశాలామంటపము

కట్టించి బంగారుపూతతో ధ్వజస్తంభము చేయించిరని, సదా శివరాయలు, శ్రీరంగరాయలు కట్టడములుచేసిరని,(పెనుగొండ) తర్వాత కర్నూలు ప్రభువు గోపాలరాజుకాలములో శ్రీశైల ధర్మం నడిచెనని, సోదరుడు వీరవెంకటపతి రాయలు శా.శ. 1512 వికృతి మాఘ శు. పంచమిన 'శ్రీకంఠ రాజయ్యకుమారుడు వీరయ్యదేవ' ఉత్తరమున ధ్వజస్తంభము నాటించెనని శా.శ. 1516 విజయ శు. పౌర్ణమిన మాదినాయని కొడుకు మాచల చితాషిఖానుడు వచ్చెనని. శా. శ. 1524 శుభకృతు మాఘ. బ. తదియ వేంకటపతిరాయల కాలమున దొడ్డ హాలగయ్యకుమారుడుచిక్కయ్య ఇనుపదీపస్తంభము వేయించెనని, పడమర శాసనము గలదని, శా. శ. 1525 శోభకృత్తు భాద్రపదశు.త్రయోదశిన 'హండేదేమప్ప'గారు నాల్గుగుళ్ళు, మంటపాలుకట్టించిరని, శా.శ 1541సిద్ధార్థిసం.బీజపూరునుండి 'అబ్దుల్ మహామ్మదు' 'అబ్దుల్ వాహాబు' మొదలైన సర్దార్లు సహాఫౌజుతో కూడాను కందన వోలిదుర్గము ముట్టడివేసిరని' గోపాలరాజుకోట యిచ్చిరని, శా: శ. 1556 శ్రీముఖలో పాలుట్ల అన్నమరాజు శ్రీశైలము పడమర కనకసత్రము కట్టించిరని అచట శాసనము గలదని ఉన్నది. తర్వాత కనిపెట్టబడిన శాసనములోని విషయములకు, కైఫీయతులోని విషయములకు కొలదితేడా ఉన్నది. పాతాళగంగకు పోయే మార్గములో ఒక శిలమీద సర్వజిత్తు ఫాల్గుణ శు. ఏకాదశి మంగళవారము దినమునాటి తెలుగు శాసనమొకటి కాన్పించినది. దీనినిబట్టి 'సాయపనాయుడు కుమారుడైన వేంకటపతినాయుడు శ్రీగిరిమీదనున్న భిక్షుకులవద్ద సుంకము

(గణాచార్య) వసూలుచేసి పంపించుచుండెను. ఈ కాలమున 'దావళదారమసాహేబు, తానాజీపంతులు' అనువారు 'హజ రాతీనానబు' క్షేమముకొరకు భిక్షుకులమీాద సుంకంవెనుకటి వలె వసూలుచేసి పంపించుచుండిరని, ఈ శాసనము తెల్పు చున్నది. దాసరిపల్లి కైఫీయతునుబట్టి వర్తకులు అహోబా బలమునకు కూడ పోవుచున్నట్లు తెలియుచున్నది. కనుక శ్రీశైలము, అహోబలము దక్షిణమున ముఖ్యమైన పుణ్య క్షేత్రములు. 4వ రామదేవునికాలమున (కర్ణాటక రాజు) కూడ శ్రీశైలస్వామికి కొన్ని దానములు, కైంకర్యములుచేసినట్లు తెలియుచున్నది. చినచెవ్వనాయుడు అను రాజుకూడ అనేక కైంకర్యములు చేసెను.

17. శ్రీ నా థు డు

(క్రీ. శ. 15 వ శతాబ్దము)

ఈయనను శ్రీనాథ భట్టారకుడు అని పిల్తురు. సంస్కృ తాంధ్ర కర్ణాటక భాషలందు మహాపండితుడు; కవిరాజు; విజయనగర ప్రభువు సంగమ వంశీయుడగు 2వ దేవరాయల వలన (1424-1466) కనకాభిషేకమును, కవిసార్వభౌమ బిరుదమును పొందెను. ఈ రాయలు వీరశైవ మతాభిమాని. శ్రీనాథుడు అటు కర్నాటక ప్రభువులచేత, ఇటు కొండవీటి రెడ్డిప్రభువులచేత సన్మానములంది అనేక కృతులరచించెను. శ్రీశైలయాత్రచేసి, 'శివరాత్రి మాహాత్మ్యము' అను గ్రంథ

మును క్రీ. శ. 1440 ప్రాంతమున రచించెను. శ్రీనాథుని కాలమున వీరశైవ మతమున కధిపతి 'శాంతభిక్షావృత్తి' (యతీశ్వర) శిష్యుడైన శాంతయ్య. ఈయన తెలుగుభాషాభిమాని. శ్రీనాథుడు తన గ్రంథము నీయనకు కృతి యొసంగెను. ఆ కాలమున సిద్ధి భిక్షావృత్తి శ్రీశైలములో (Donee) ఒక మతమునకధిపతి. విరూపాక్షుఅను వాడువీరశైవమతమునకుఒకానొక గురువు. శ్రీనాథుడు శివరాత్రి కేగినప్పుడు వీరిలో గొందరిని దర్శించెను. (E. I Vol. 21) 'సిద్ధి భిక్షావృత్తి' నామము శా. శ. 1440 ఈశ్వర చైత్రశుద్ధ 15 సోమవారమునాటి శాసనములో గూడ కాన్పించుచున్నది. తెలుగులో నున్న ఈశాసనమును బట్టి పర్వతయ్య అనువాడు, ఆయన భార్య, సిద్ధి భిక్షావృత్తి అయ్యంగారి శిష్యులు 'మల్లికార్జునస్వామి'కి పూజచేసి భీమునికొలను వద్ద ఆయనకొక చెఱువును త్రవ్వించి "సిద్ధపురము" వద్ద నొకపూలతోటను నిర్మించెనని, మరియొక శాసనమునుబట్టి 'సిద్ధపురము' చెరువుక్రింద సాగుచున్న వరిపొలమును, గంగంబసవయ్య గుడిలో నిత్యక్రియలు జరుపగలందులకు శా. శ. 1440 జ్యేష్ఠ బ. 30 శుక్రవారము దినమున యిచ్చెనని తెలియుచున్నది. ఈ రెండు శాసనములు వాకిలికికుడివైపున ఒకరాతిమీద ఉన్నవి. ఆలయ ఆవరణము లోని అరటితోటలోని ఒక రాతిమీద, శా. శ. 1384 శోభన సం. భాద్రపద శు. పూర్ణిమ సోమవారము దినమున వేయబడిన శాసనమున్నది. వైరాగి శాంతయ్య తనభార్య 'సిద్ధమ్మ' క్షేమము కొరకు శ్రీగిరిస్వామి ఆలయమునకు పూలతోట నొసంగెనని ఈ శాసనము తెల్పును. పై వారం

వరు శ్రీనాథునితో బాటు క్రీ. శ. 15 వ శతాబ్దిలోని వారు.*
శా.శ. 1240 విభవ ఆషాఢ శు.15న 'ముక్తిశాంతిభిక్షావృత్తి అయ్యవారు' శివరాత్రికివచ్చి నెత్తిమాటలకు నిర్ణయించిరని శ్రీశైలం కైఫీయతు (L. R. XVI) లోనున్నది. శ్రీనాథుడు తన కాశీఖండములో శ్రీశైలక్షేత్రమును వర్ణించెను. "రససిద్ధి, రసాయనసిద్ధి మూలికాసిద్ధి, పాదుకాసిద్ధ్యాదులగు సిద్ధిక్షేత్రంబులచేతను, శోభితంబై దివ్యామృత నిర్మలశ్రీస్వయం జ్యోతిర్లింగమూర్తియగు మల్లికార్జున శ్రీమహాదేవునకు నిలనివాసంబై యధిరామంబై దివ్యంబునగు శ్రీశైలంబుఁ జేరవచ్చె" అని వ్రాసినారు.

శ్రీశైలము కైఫీయతులో 'భిక్షువృత్తి శాంతయ్య' కుమారుడు 'సిద్ధభిక్షావృత్తిగారు' శ్రీశైలం మఠాధిపత్యంచేస్తూ ఉండగా ఎక దేవనాయకుని కుమారుడు 'ముత్తినమాయి శెట్టి' "సిద్ధపురగ్రామము" ధర్మసత్రాని కిచ్చిరి," అని ఉన్నది.

శ్రీనాథుడు, కృతిపతి 'శాంతయ్య' భక్తీశ్వరుడున్నగు వారినిగూర్చి శివరాత్రి మాహాత్మ్యములో ప్రశంసించెను.

ఉ. "శ్రీగిరి (తూర్పుభాగము) మున జెన్నగు
 ముమ్మడి దేవయ్య సుతుడు శాంతయ్య."

శ్రీశైలనాథునిగూర్చి కూడ అనేకచోట్ల ప్రశంసించెను.

సీ. భక్తిరాజాఖ్యచే బర్వతేశ్వరునకు
 నర్పించె జెరువాడు నాతుకూరు
 పోలిదేవయ్య చెన్నారు పుణ్యమూర్తి

గీ. పరగ శ్రీశైలనాథుని పట్టణమున
బోలిదేవయ్య కులసతి పుణ్యచరిత
ముదితసజ్జన నికురాంబముమ్మమాంబ
సీ. శ్రీగిరినాథయ్య చెలువుమీర
మల్లికార్జునశివునకు మంత్రి యనగ

ఎఱువ భక్తీశ్వరచోళుడు క్రీ. శ. 1330 ప్రాంతపువాడు. ఈయన అనపోతారెడ్డికి సామంతుడుగానున్నట్లు కాన్పించుచున్నది. భక్తీశ్వరుడు శా. శ. 1227 లో (క్రీ. శ. 1305) శ్రీశైలయాత్రచేసి విశ్వేశ్వర బ్రహ్మచారికి "కండ్యకోలను" అగ్రహారముగానిచ్చెను. ఈబ్రహ్మచారిఆంధ్రదేశములో శైవ మతప్రచారము చేయుచు, శ్రీశైలముమీద శిష్యులకు విద్య నేర్పుచుండెను. ఆకాలమున శ్రీశైలము గొప్ప పుణ్యక్షేత్ర మని శ్రీనాథుడు వర్ణించెను. "కాశీ, శ్రీశైల, కుంభకోణ, శోణార్క, కాంచీ, కాంచనసభా, కాళహస్తి, కురుక్షేత్రాది పుణ్యస్థానంబులం" శ్రీనాథుడు శ్రీగిరిమీద కూర్చుండి వ్రాసిన గ్రంథములోని పద్యములు మనోహరముగానున్నవి.

గీ॥ తనయ సంతాన లబ్ధిదాదవ్వ గాగ
విభవ సంపత్తి గల్గియు విన్నబోయి
వనిత నిష్ఫల పుష్ప దర్శనము దాల్చె
శరలతా కాననము వోలె జవ్వనంబు.

గీ॥ అన్ని భాగ్యంబులున్న నాయబ్జ ముఖికి
శ్రీమహాలక్ష్మి గలుగగ నేమిసెలవు
పుత్ర వదనావలోక నోద్భూతమైన
యొక్క సౌఖ్యంబు బ్రాతియై యుండుగాన.

ఉ॥ సంపద పేరి కట్టెసి పిశాచము సోకి మానవుండు పూ
జింప డభీష్ట దేవత భజింపడు సజ్జనులైన వారి మ
న్నింపడు మిత్రబంధుల గణింపడు ధర్మరహస్యముల్విచా
రింపడుమీ – భరింప డహంకరణంబు పెంపునన్.

ఇచట శాంతభిక్షావృత్తి శిష్యుడగు 'పువ్వుల శాంతయ్యకు' శ్రీనాధుడు శివరాత్రి మాహాత్మ్యము రచించి, అంకిత మొసంగెను. శాంత భిక్షావృత్తి సభచేసి, ఆ సభలోనే దీనిని కోరెనని, శ్రీనాధుడట్లే చేసెనని తెలియుచున్నది. బహుశ శ్రీశైలములోనే ఈ గ్రంథమును ముగించియుండవలెను. ఈ కవి శ్రీశైలము ననేకసార్లు దర్శించెను.

18. దూబగుంట కొమ్మన మంత్రి

(క్రీ. శ. 15 వ శతాబ్దము)

ఈయన 'ఒంగోలు తాలూకా' దూబగుంట వాస్తవ్యుడు. శ్రీ గిరి కోమటిరెడ్డి భూధవుడు విజయనగర రాజగు ప్రౌఢ దేవరాయలచే నోడించబడి, అతనికి కప్పము చెల్లించుచు సామంత రాజుగా నుండెను. కందుకూరు దుర్గములో నుండి, పూంగినాటి సీమను వీరి పూర్వులు పాలించుచుండిరి. శ్రీగిరి కోమటిరెడ్డి కీయన మంత్రి. ఈయన కుమార్లు 'నారాయణుడు, రామచంద్రుడు' అనువారు. "ఈయిద్దరు కుమారులను గైకొనిపోయి, శ్రీశైలములోని పాతాళగంగ నుండి యితడు స్వయంభూలింగమును గొనివచ్చి శా. శ. 1352 సాధా

రణ సం. ఫాల్గుణ శు. ఏకాదశినాడు అనగా క్రీ. శ. 1430 వ సంవత్సరమున శిలలతో నొక ఆలయమును, మండపమును గట్టించి, చుట్టును విఘ్నేశ్వర, దుర్గ, గోపాల, భైరవ విగ్రహముల బ్రతిష్ఠించి శిలలతో నాలయముల నిర్మించెను. శిలా ప్రాకారముల లోపల నొక చక్కని యారామ మేర్పాటు చేసెను ఇంతియేగాక తాను యజ్ఞము చేసిన చోటులో జ్ఞాపక చిహ్నముగ శిలాస్తంభముల రెండింటిని వేయించెను." (శ్రీ కోన వెంకట రాయశర్మ-సచివోత్తములు. పుట 136)

పై వారి వంశములో 'శ్రీగిరి' అనువాడు అనవేమారెడ్డి కాలమున 'పూంగినాటి సీమను' బాలించెను. శ్రీ గిరి పిన కోమటి ప్రభువుకు సూనుడు. ఈయన గురువు "శ్రీమద్రాడియ రాయ శ్రీగిరి." ఇంకను 'శ్రీగిరి' అను పేరుగలవారు చాలమంది ఈవంశములో గాన్పించు చున్నారు. 'శివలింగభూపతి' యను కోమటిరెడ్డికుమారుడు, ప్రౌఢ దేవరాయలకాలమున 'కంద నోలు(Kurnool) రాజధానిగా శ్రీశైల ప్రాంతమున గొంతదేశమును బాలించెను. ఈ శివలింగ భూపతి 'గిరీశశ్రుతి సూక్తిమాల' అను గ్రంథమును గీర్వాణ భాషలో రచించెను. వీరు శివభక్తులై తమ బిడ్డలకు 'శ్రీ గిరి' అను పేరు పెట్టుట, గ్రంథమును గూడ గిరీశుని పేరుతో వ్రాయుట చూడగా వీరు శ్రీశైల స్వామి భక్తులని, దగ్గరగా నుండుటచేత అనేక పార్లు శ్రీశైలయాత్ర చేసి యుండవలెనని యూహ గల్గుచున్నది.

19 అబ్దుల్ హుసేన్ తానీషా
(క్రీ. శ. 1672-1687)

ఈయన వద్దనే 'అక్కన్న మాదన్నలు' మంత్రులుగా నుండిరి. శివాజీని గోల్కొండ రావలసినదిగా ఈ మంత్రు లాహ్వానించిరి. మాదన్న శివాజీ వచ్చి నపుడు లక్ష హొన్నులు బంగార మిచ్చినట్లు చరిత్రలు నుడువుచున్నవి. ఈ బ్రాహ్మణ మంత్రుల ప్రోత్సాహమున 'తానీషా' శ్రీశైల గర్భాలయమునకు బంగారు పూత పూయించెను. మల్లి కార్జున స్వామికి కైంకర్యములు జరిపించుచు, స్వామి పూజకు ఏర్పాట్లు చేయు చుండెనని చరిత్రలు నుడువుచున్నవి. దీనిని బట్టి తానీషా ముస్లిము అయినను, హిందువుల ఆలయముల నెట్టి గౌరవ భావముతో జూచుచుండెనో విదితంబగు చున్నది. తానీషాకు వచ్చు 5 కోట్ల ఆదాయములో చాల భాగము కైంకర్యములకు ఖర్చగు చుండెను.

అక్కన్న మాదన్నల మీద కుంపినీ ప్రభుత్వము వారికి చాలభక్తి భావము, గౌరవము గలదని 1679 నాటి ఫోర్టుసెంటు జార్జి ఉత్తరములు తెల్పుచున్నవి. 1678-2-6 వ తేదీ ఉత్తరములో అక్కన్న మాదన్నలు మనకు తగిన మిత్రులు (Our worthy Friends) అని వ్రాసిరి. మాదన్న కుమార్తె వివాహమునకు చాల విలువైన బహుమతులు బ్రిటీషువారు పంపించిరని రికార్డులు తెల్పుచున్నవి. బ్రాహ్మణ అక్కన్న పంతులు పేరుతో వ్రాసిన ఉత్తరములలో చక్రవర్తిని సంబోధించినట్లు కుంపినీ అధికార్లు సంబోధించిరి. ("May it

please your Lordship.") పొదుల లింగప్ప, వీరరాఘవయ్య మున్నగు బ్రాహ్మణుల పేర్లు ఈ ఉత్తరములలోనున్నవి. 26-11-1679 న వ్రాసిన జాబు గోల్కొండలోని బ్రాహ్మణ వీరరాఘవయ్యకు వ్రాసినట్లున్నది.

(We do also order you to watch an opportunity to prevail with Brahmin Akkanna to get raised out of the divine books the Pagods 54. We have been glad to hear of what you have done in Cassa Viranna's request to Brahmin Madanna and Akkanna concerning St. Thomas.")

వీనినిబట్టి కుంపినీ అధికార్లు, తానీషా, శివాజి మున్నగువారు అక్కన్న, మాదన్నలయందు ఎంతయో గౌరవము గల్గి యుండిరని, వీరివలననే తానీషా శ్రీశైలస్వామికి కైంకర్య ములు జరిపించు చుండెనని తెలియుచున్నది. క్రీ. శ. 1686 లో అక్కన్న మాదన్నలు శ్రీశైల యాత్ర చేసిరని వీరిచరిత్ర తెల్పుచున్నది.

20. శివాజీ

(క్రీ. శ. 1627 - 1680)

శివాజీ క్రీ. శ. 1627 మే నెలలో జననము పొంది క్రీ. శ. 1680 ఏప్రియల్ 5 వ తేదీన జ్వరము, రక్తగ్రహణి వ్యాధిచేత మరణము పొందెను. ఈయనను గూర్చి సంపూర్తిగా దెలిసికొనగోరు వారు ఎనిమిది భాషలు-మరాఠీ,

సంస్కృతము, హిందీ, పారసీకము, ఇంగ్లీషు భాష, ఫ్రెంచి, డచ్, పోర్చుగీసు, భాష తెలుసుకొనవలెను. 'పరమానంద' కవి రచించిన 'శివభారతము' వలన క్రీ. శ. 1661 వరకు గల శివాజీ జీవిత విషయములు తెలియుచున్నవి. క్రీ శ. 1659 తర్వాత ఆంగ్ల రికార్డులలో ఈయనను గూర్చి హెచ్చుగా వ్రాయబడినది. ఒక విధముగా ముఖ్య స్నేహితుడుగాను, గొప్ప విరోధిగాను ఆంగ్లేయులు భావించుచుండిరి. ("Our fairest friend and noblest enemy.") Surat letter. ఈయన పట్టాభిషేకము క్రీ. శ. 1674 జూను 6వ తేదీన జరిగెను. 'గాగ భట్టు' అను కాశీ బ్రాహ్మణుడు 17000 పగోడాల బరువుగల బంగారము (160 ఎల్బ్సల బంగారం) కాక, 50 లక్షల రూపాయలు ఖర్చు పెట్టించెను. కొద్ది కాలములో తన కత్యంత ప్రియమైన మాతృదేవి మరణించెను. అందుచేత ప్రథమ పట్టాభిషేకముతో తృప్తి పొందక క్రీ. శ. 1674 సెప్టెంబరు 24 న తిరిగి రెండవసారి పట్టాభిషేకము చేసికొనెను. దీనితో నీయన ఖజానాలో డబ్బంత పూర్తిగా వ్యయమాయెను. ఉత్సవములలో నీయన వెంట నల్గురు భార్య లుండువారని కొందరు ఏడుగురు భార్య లుండువారని లేఖకులు వ్రాసినారు. ఈయన మన్మథ రూపమును గాంచి ఔరంగజేబు కుమార్తె ప్రేమించెనని "దాసన్" అను చరిత్రకారుడు వ్రాసినాడు. (History of Hindustan - Vol. III. P. 368) ఆ కాలపు ఆచార ప్రకారము "శివాజీ" భార్యలందరు సహగమనము జేసిరి. పట్టాభిషేక సమయమున ఆంగ్ల రాయబారి హెన్రి ఆక్సిండరు (Henry Oxinder) అను వానిని బొంబాయి ప్రభుత్వమువారు పంపిరి. ("Bombay sent the

best man, she had next to the Governor.") ఆ నాడు తీయబడిన ఛాయా పటము "ఓర్మి" మున్నగు చరిత్రకారుల గ్రంథములలో లభ్యమగు చున్నది. ఆంగ్ల రాయబారికి శివాజీ విలువగల అంబరమును (Robe of honour) గౌరవ పూర్వకముగా బహూకరించెను.

గోల్కొండ నవాబైన తానీషా మంత్రులగు 'అక్కన్న మాదన్న'లలో ముఖ్యుడైన 'మాదన్న' శివాజీని అనేకసార్లు ఆహ్వానించెను. శివాజీతో స్నేహము కలిగియున్నచో తానీషాకు ఔరంగజేబు భయముండదని, గోల్కొండ రాజ్యము సురక్షితముగా నుండవలెనన్న ఛత్రపతి శివాజి స్నేహ మవసరమని ఈయన పదే పదే చెప్పసాగెను. ఖజానాలో ధనము లేకుండుట గాంచి శివాజి 30 వేల ప్రశస్తమైన ఆశ్విక దళము తోను, 40 వేల కాల్బలముతోను లోగడ వెంకాజీ వద్దముఖ్య మంత్రియైనరఘునాథహనుమంతె అనువానితోగోల్కొండకు క్రీ. శ. 1677 మార్చి నెలలో 'రాయఘడ్' నుండి బయలు దేరెను. ఈయన నిండు నామము 'రఘునాథ నారాయణ హనుమంతె'. ఈయన 'వెంకాజీకి' గార్డియనుగా నుండి, తర్వాత శివాజీ వద్దకు వచ్చెను. 'జిత్తులమారి నక్క' (The Cunning Fox) అని పేర్కొంచిన శివాజీకే అఖండ స్వాగతము లభ్యమాయెను. 'కుతుబ్ షా'తో రహస్యాలోచనా మందిరములో ననేక గంటలకాలము మాటాడెను. ఒక మాసము దినములు హైదరాబాదులోనే శివాజీ తన సైన్య బలముతో గాలము గడపెను. లక్షలాది బంగారు నాణెములను 'చౌత్' పన్నుగా వసూలు చేసికొని స్వదేశమునకు

బయలు దేరెను. కర్నూల్ రాజగు ఆనందరావు దేశముఖు వద్ద మూడు లక్షల రూప్యములు గైకొనెను. ఈరాన ఒక్కడ ఉన్నను ఒక్కమారే భుజించి పరిపూర్ణారోగ్య వంతుడై వర్తిల్లెను. ("He generally ate one meal daily and enjoyed good health.") గోల్కొండలో నుండగ శివాజీకి దినమునకు 3000 హొన్నులు అనగా 4½ లక్షల రూప్యములు ఖర్చాయెను ఈ గోల్కొండ నవాబుకు వజ్రపు గనుల వలన, మద్యమువలన, నృత్యగీత సంగీతములో ప్రవీణులైన 20 వేల మంది వేశ్యాంగనల వలన విశేషాదాయము గల్గెనని తెలియు చున్నది.

క్రీ. శ. 1677 మే నెలలో శివాజీ, కర్నూలుకు 25 మైళ్ల దిగువున 'న్యాగోధి సుంగమ్' వద్ద కృష్ణా నదిని దాటెను. తన అపార సైన్య బలమును కడప మార్గమున రమ్మని కోరెను. కొంత అశ్వికదళమును గైకొని తూర్పు వైపుగా శ్రీశైల మల్లికార్జునుని దర్శించుటకు (Pururuthum according to the Bijapur M. S. S.) శివాజి తన ప్రియమైన అశ్వము నెక్కి హుటాహుటిని పయనించెను. శ్రీశైలమును చేరిన తర్వాత ఉత్తరముగా నాల్గు ఫర్లాంగుల దూరములో నున్న ఒక మందిరములో (నేడిది శిథిలమై యున్నది.) మకాముచేసి, స్వామి పూజా తత్పరుడై, దేవాలయములో గాలము గడపెను.

శివాజీ అచట అనేక విధములైన తపోనిష్ఠలలో గడుపుచు శ్రీశైలములోనే ఆ మల్లికార్జునుని ఎదుట ప్రాణత్యాగము చేయవలెనని దృఢనిశ్చయ మనస్కుడై, ఒరనుండి ఖడ్గమును

చూసి ఆత్మహత్య చేసికొనపోగా, భవానీదేవి ప్రత్యక్షమై, హిందూ ధర్మమునకు చేయవలసిన గొప్పసేవలను గూర్చి, కర్ణాటకములోని దండ యాత్రలను గూర్చి ప్రస్తావించి వీనికొరకు శివాజీ జీవించవలసిన అవసరమును శివాజీ ద్వారానే, అంతర్వాణి రూపముగా జెప్పించెనని బీజపూరు మహారాజా వారి వ్రాతప్రతి తెల్పుచున్నది. 'కింకైడ్ డఫ్' చెప్పిన విధానము మరి యొక విధముగానున్నది. ఆత్మహత్య చేసికొనపోగా ముఖ్యమంత్రి హనుమంతే వారించెనని, హిందూధర్మవ్యాప్తికి చేయవలసిన కార్యముల గుర్తుకుదెచ్చెనని, అంతట "శివాజీ" 12 దినములు తపోనిష్ఠలలోగడపి "దామల్ చెర్రీ కనుమ" ద్వారా "కర్ణాటిక్ పాయీ ఘాట్" లోనికి దిగిన 70 వేల సైన్యమును గలిసి కొనెనని మేనెల మొదటి వారములో మద్రాసు చేరెనని డఫ్ వ్రాసెను.

('After passing 12 days in this extravagant manner, Sivaji followed his army which descended into the Carnatic Payee Ghaut by the Damuel Cherry pass. He passed Madras in the first week of May.—Duff")

శ్రీ శైలములో 10 దినములు మాత్రము గడపెనని "కింకైడ్" మున్నగు లేఖకులు వ్రాసిరి. ఒక్కొక్క సారి సమాధ్యవస్థను బొందుచుండెనని, ఈయన కాపుదల కష్టమాయెనని తెలియుచున్నది. మొత్తముమీద శివాజీ శ్రీశైలస్వామిని దర్శించి యుండుట సత్యము. భవానీదేవి ఖడ్గము ప్రసాదించెనని, చెప్పు గాథల కాధారములేదు. భ్రమరాంబ ఆలయములో నొక తెరమీద భవానీదేవి శివాజీకి ఖడ్గము ప్రసాదించుచున్నట్లుగా బొమ్మగీయ బడినది. (N. Gopalakrishna– Kurnool Dt.

Manual – "He proceeded to the holy shrine at Srisailam. - Here he was absorbed or pretended to be absorbed in his religious devotions to the Goddess 'Amba, and at times, has so frenzied that it was found necessary to guard him for ten days. When he recovered., he proceeded to join the army at Anantapur.")శ్రీశైలయాత్ర పూర్తిఅయినతర్వాత పిడుగువలె 'జింజి' మీదపడెనని, మొదటి దండయాత్రలోనే దానిని పట్టుకొనెనని కొందరు వ్రాసిరి. ("He paid a visit to Srisailam and fell on Gingi like a thunderbolt, captured it at the first assault") 294.535

Acc. నెం. 3777 - LAK

కింకైడ్ అను విద్వాంసుడు, శివాజీ బ్రాహ్మణమంత్రి యగు హనుమంతుతో గోల్కొండ ఏగెనని తిరిగివచ్చునపుడు ఆ మంత్రితోను మరికొందరు ఆశ్వికులతో గలసి శ్రీశైల మేగిరని అచట 10 దినములుండిరని, ఒకనాడు ఒరనుండి ఖడ్గము దూసి ఆత్మహత్య చేసికొన సంకల్పించి, తత్ప్రయత్నములో నుండగా హనుమంతే, వారించెనని వ్రాసెను. "నన్నిచట బ్రతక నివ్వనిచో నన్ను చావనిండని చెప్పెను. హనుమంతె చేతులు బట్టుకొని బ్రతిమాలి, తాను వదలిపెట్టుచున్న రాజ్యమును, నాయకుడు లేని సైన్యము నెట్లు వదలుచున్నది, ఆయన ఆరంభించిన కార్యము నెట్లు సంపూర్తి కాకుండ వదలుచున్నది-ఆయనకు జ్ఞప్తికి తేగా శివాజీ దీర్ఘ నిట్టూర్పులు విడిచి, క్షణకాలము నిశ్చల చిత్తుడై కూర్చుండి, ఒరలో ఖడ్గమును బెట్టుకొనెను. ఆనాడే దేవాలయమును వీడి ప్రయాణోన్ముఖు డాయెను. వెళ్లబోవుముందు విశేష ద్రవ్య సంచయముల స్వామివారికైంకర్యములకు, పూజారులకువదలి

[illegible]

పోయెను." బహుశ ఈ ద్రవ్యముతోనే శివాజీ గోపురము కట్టించబడెనని తోచుచున్నది. (D. Kincaid - The grand Rebel — "For ten days, he remained in the temple fasting and in constant prayer. Sivajee said "But I am only happy here and drawing his sword, he added, "If I cannot live on here, at least let me die here," He tried to fall on the sword. Hanumanth caught him by the arm, begging him to remember the Kingdom he was deserting, the soldiers he was leaving leaderless, the task begun and unfinished. Sivajee sighed heavily, stood motionless a moment and then sheathed his sword. He left the temple the same day, but before leaving bestowed on the priests great treasures for the cult of the God in memory of his ten days' happiness in the shrine.— He rejoined the army at Anantapur.") ఈ ప్రకారము 12 దినములు సమర్థ రామదాసు శిష్యుడైన శివాజీ మల్లికార్జునస్వామి సేవాతత్పరుడై శ్రీశైలక్షేత్రములో గడపెను. ఈయన మకాము చేసిన గృహమును దేవస్థానము వారు బాగుచేయించ వలెను.

21. ధవళేశ్వరపు మార్కండేయ ప్రభువు

(17 వ శతాబ్దము)

ఈయన గుంటూరు మండలము లోని 'పెందోట ప్రభువు. ఇది నాగార్జున కొండకు తూర్పున ఎనిమిదిమైళ్ల దూరమునున్నది. ఈయన మహమ్మద్ ఖులికుతుబ్ శాహి (క్రీ. శ.

1580-1612) అను గోల్కొండ ప్రభువు కాలమున నున్నట్లు కాన్పించుచున్నది. విశ్వబ్రాహ్మణ వంశీయుడగు మార్కండేయ ప్రభువు ఆస్థానమున 'తుర్గా రాజకవి, అయ్యంకి బాల సరస్వతి' అను కవీంద్రు లుండిరి. వీరు స్కాందపురాణము లోని 'నాగర ఖండమును' తెలుగున ననువాదము చేసి తమ ప్రభువు కంకిత మొనర్చిరి. శా. శ. 1508 (క్రీ. శ. 1586) వ సంవత్సరమున ధవళేశ్వరపు మార్కండేయ ప్రభువు పెందోటలో బాలించు చుండెనని నాగర ఖండము తెల్పుచున్నది. ఈయన శివభక్తుడు. ఊరూర కూపములు, తటాకములు, మఠాగారములు, నిరతాన్న సత్రముల నీయన స్థాపించెను. ఈయన శ్రీశైలములో 11 లింగముల స్థాపించి, 11 దేవాలయముల గట్టించినట్లు 'నాగరఖండములో' నున్నది.

కం॥ విశదముగ నిలిపె నేకా
దశ మార్కొండయ్య లింగ ధామములు నిరం
కుశవృత్తిన్ శ్రీ గిరి నా
శశి తారార్కముగ వీరశైవాగ్రణియై.

ఈయన శ్రీశైలములో నెన్నాళ్లుండెనో, దేవాలయాది ప్రతిష్టలు చేయుట కెంతకాలము పట్టెనో, ఎపుడు బయలుదేరి వెళ్లెనో, ఎపుడు తిరిగి వచ్చెనో, తెలిసికొనుటకు ఆకాలమున దినచర్య లభ్యము కాలేదు.

22. సర్వభూషణ శివయోగి

(క్రీ. శ. 1795)

ఈయన 'కైవల్య కల్పవల్లరి' అను గ్రంథమును రచించెను. ఈయన శ్రీశైలయాత్ర చేసెను. ఈయన ఆత్మకూరు, నాగలూటి, మార్గమున శ్రీశైలమును జేరెను, కోటను, భ్రమరాంబా, మల్లికార్జునాలయములగాంచి అచట నుండి పాతాళ గంగలో స్నానమాచరించి, శిఖరేశ్వరము పైకెక్కి మల్లికార్జున లింగమును బ్రత్యక్షము జేసికొనెను. శిఖరేశ్వరము, హాటకేశ్వరముల జూచి త్రోవలో అడవి దున్నపోతులు, పులులు, పాములగాంచి, కదళీవనమునకు బోయి, అచటనున్న సప్తవర్ణ లింగమును జూచెను. ఇచ్చోటనే అక్కమహాదేవి తపంబాచరించి సిద్ధిపొందెను. తరువాత చంద్రగుప్తుని కోటనుజూచి, హాటకేశ్వరమునకు, పాలధార, పంచధారలకు జనెను. తర్వాత శ్రీశైల స్వామి గర్భగుడిలో బ్రవేశించెను. ఈ ప్రకారము సర్వభూషణ శివయోగి శ్రీశైల యాత్రనుజేసి సమస్త ప్రదేశముల పై గ్రంథములో వర్ణించెను.

23. వాసిరెడ్డి వేంకటాద్రినాయుడు

(క్రీ. శ. 1761 - 1816)

వేంకటాద్రి నాయుడు గుంటూరు జిల్లాలోని చింతపల్లి జమీందారు. అంతిమదశలో 'అమరావతి' లో గడపెను.

ఈయన ఇద్దరు భార్యల జేసికొన్నను సంతానము లేకుండెను. చివరి దశలో నాయుడు తీర్థయాత్రలు చేయ సంకల్పించి పరివారముతో బయలుదేరి భారతావనిలోని సమస్త తీర్థముల సేవించెను. వెళ్లినచోట్ల నెల్ల అన్నసత్రముల స్థాపించెనని తెలియు చున్నది. 'కొప్పరాజు సుబ్బరాయకవి' 'కాంచీ మాహాత్మ్యము'లో నాయని యాత్రలగూర్చి యిట్లువ్రాసెను.

సీ॥ సేతుకాశీమధ్య సీమాంతరస్థిత
గురుతర శ్రీరంగ కుంభకోణ
పాశనాశక జంబుకేశ చిదంబర
కాంచీ మహాపురీ కాళహస్తి
శేషావనీధర శ్రీగిరి శ్రీజగ
న్నాథాది దేవతాస్థలుల కరిగి
యచ్చోట దనపేర హరిహారమూర్తుల
నిలిపి ముందట హేమనిర్మితంబు

గీ॥ లైన కీర్తి ధ్వజంబుల నద్భుతముగ
స్థాపనముచేసి తన కీర్తి దశదిశావ
కాశముల నెల్ల నిండించె వాసిరెడ్డి
వేంకటాద్రీంద్రు డసదృశ విభవు డగుచు.

నాయని కమాత్య శేఖరుడగు 'పాతూరి కాళిదాసు' కూడ నాయనితోబాటు తీర్థయాత్రలు చేసినట్లు పాపయారాధ్యుల వారి సరస హృదయాను రంజనము తెల్పుచున్నది.

సీ॥ అతిథి శతంబుతో నాప్తవర్గంబుతో
గజఘోటి కాందోళికములతోడ
శ్రీశైల కాళహస్తి చిదంబరాది ది
వ్యక్షేత్రయాత్ర లొప్పరయ జేసి.

అని ఉండుటచేత నాయడు, మంత్రికాళిదాసు, భటవర్గము కలసి అన్ని యాత్రలతో బాటు శ్రీశైలయాత్ర చేసినట్లు కాన్పించు చున్నది. కొన్నియాత్రలు క్రీ. శ. 1802 లోను, కొన్నియాత్రలు క్రీ. శ. 1812-13 లో జరిగినట్లు కాన్పించు చున్నది. కవుల పద్యముల వలనగాక యితర విధముల ఈ యాత్రల వివరములు తెలియకున్నవి.

ఏనుగుల వీరాస్వామయ్య

(19 వ శతాబ్దము)

వీరాస్వామయ్య మదరాసులోని సుప్రీమ్ కోర్టులో "ఇంటర్ ప్రిటర్" గా పనిచేసి పేరు ప్రఖ్యాతి సంపాదించెను. ఈయన సకుటుంబముగాను, సపరివారముగాను క్రీ. శ. 1830 మేనెల 18 వ తేదీ కుజవారము రాత్రి 9 గంటలకు చెన్న పట్టణము నుండి కాశీయాత్ర చేయుటకు బయలు దేరెను. మధ్యలో ననేక ప్రదేశముల జూచి జూన్ నెల 16 వ తేదీకి శ్రీశైలము చేరిరి.

" 16 తేదీ అక్కడికి 6 కోసుల దూరములో నుండే శ్రీశైలము 12 గంటలకు చేరడ మయినది. పెద్ద చెరువు

విడిచి వెంబడిగానే కొండ యెక్కను ఆరంభించవలసినది. ఒక కోసెడు దూరము యెక్కుడు, దిగుడుగా నుంచున్నది. అయితే మెట్లవైపు (వీలు)గా కట్టియున్నవి. నిండా ప్రయాస కాదు. ఇరుపక్కలా అడివి. అటుపిమ్మట కోసెడు దూరము సమభూమి అందులో పొయేదారి రాతిగొట్టుగా నుంచున్నది. అటుపిమ్మట భీముని కొల్లమనే అగాధమైన కొండ పల్లము వరకు కొండ యెక్కుడు దిగుడుగా నుంచున్నది. అక్కడ మెట్లు ఏర్పరచి కట్టియున్నవి. ఆ యగాధమైన కొండ డొనలో నొక వాగు పారుచున్నది. అక్కడ ఆసోదా చేసుకొని కొండ యేడు తిరుగుళ్ళు, రెండువేల మెట్లు పర్యంతము, మిక్కిలి పొడుగుగా నెక్కవలసినది. ఆ ప్రదేశములో నెక్కేటప్పుడు, దిగేటప్పుడున్ను వాడికె లేనివారికి చుట్టూ చూస్తే కండ్లు తిరుగును. మెట్లు బాగుగా నెక్కవలసినంత దూరము కట్టియున్నవి. చుట్టు ఏ తట్టు చూచినా పర్వతము లున్నవి. యీ ప్రకారము రెండుకోసులు ఎక్కిన వెనుక సమభూమిలో రాతిగొట్టు గల మార్గము శ్రీశైల పర్యంతము పోవుచున్నది. ఆ కొండ యెక్కుడుకు, దిగుడుకు తిరుపతి బోయీలు డోలీకి 6 మంది అయినట్టయితే అనాయాసముగా నెక్కపోదురు. అంతదూరము ఎక్కుడు దిగుళ్ళలో తిరుపతి గాలి గోపుర పర్యంతము ఎక్కవలసినంత ప్రయాస యెక్కడనున్ను లేదు. నా తోడవచ్చిన పుష్పాడా బోయీలు 8 మందిన్ని నా డోలీని అనాయాసముగానే మోసినారు. అయితే నాగులోటి దాటగానే కొండ యెక్కడము, పిమ్మట కొండ యెక్కవలసిన దానికంటే రవంత ప్రయాస యెక్కువ

గనుక, అక్కడ పరిశ్రమ మండే యీలాగున నున్నదే, యిక నేలాగున నుండునో యని అధైర్యము తోచుచున్నది. అవతల సాగి పోగా సులువనిపించు చున్నది. గాని వేరుగాదు. ఆ కొండ యెక్కుడు, దిగుడులలో ఆత్మకూరి బోయీలకు వుప్పాడ బోయీలు తీసిపోలేదు. ఆ యాత్మకూరి బోయీలకు సంవత్సరమునకు నొకసారి పనిపడుచున్నది గాని నిండా పనిలేదు గనుక నెక్కడము, దిగడములలో తిరుపతి బోయీల వలెనే ఆ బోయీలు వాడికెపడిన వారు కారు. నేను చేయించిన డోలీకి బంగాళాపాలకీ వలెనే రెండుం మూరాల డుగు వెడల్పు పెట్టించినాను. అది శ్రీశైలమునకు సాధారణముగా సాగి పోయినది. కందనూరు నవాబు వగయిరాలు పల్లకీల మీదనే శ్రీ శైలమునకు వెళ్ళియున్నారు. సంపన్నులయినందున దోవలోని చెట్ల కొమ్మల కొట్టడమునకు ముందుగా మనుష్యులను జాగ్రత్త పెట్టి యుంకవచ్చును.

17 తేదీ పగలు 3 గంటలకు శ్రీశైలముమీది గుడి కల్యాణ మంటపములో నుంటిని. అక్కడ ముందు గుడికి చుట్టునున్న గొప్ప పట్టణ ముండెను. వేశ్యా స్త్రీల యిండ్లు మట్టుకు 360 ఉండినవి. ఆ పట్టణ మంతయు ఇప్పుడు పాడు బడి పోయెను. ఇంటింటనున్న బావులు శిథిలములయినవి. గోడలుగూడా యిప్పుడు తెలియుచునున్నవి. 5000 (500?) ఏండ్లనాడు అనవేమారెడ్డికి భగవంతుని కటాక్షము చేత బంగారనుములు పండినవని వాడుక కలిగియున్నది. అతడు స్వామిగర్భ గృహామునకున్ను, ముఖమంటపమునకున్ను, వయి నందులకున్ను, విమానమునకున్ను, ధ్వజస్తంభము

లకున్ను బంగారు మొలాము చేసిన రాగితగుళ్ళు కొట్టించి నాడు. అవి యిప్పుడు నిండా శిథిలములుగా నున్నవి. గుడికి రెండు ప్రాకారములు కలిగియున్నవి. బయటి ప్రాకారపు గోడలమీద నాలుగుపక్కల శివలీలలు సుందరము లయిన ప్రతిమలుగా చెక్కియున్నవి. వాటిని శిల్పి బహుబాగా చేసినాడు. అయితే రాళ్ళను వయిపుగా సంతన చేసినవాడు కాడు. ప్రాకారముమీద ప్రతికోట కొమ్మకు నొక్కొక్క ప్రతిమ చెక్కియున్నది. గుడిలోపల రెండో ప్రాకారము బొత్తిగా శిథిల మయియున్నది. మంటపములు ఆ రీతిగానే యున్నవి. అర్చకులకు మనసు వచ్చినప్పుడు దీపారాధన, నైవేద్యములు స్వామికి చేయబడుచున్నవి. గాని నిత్య నియమములేదు. బ్రాహ్మణులు స్వేచ్ఛగా లింగమును తాకి అభిషేక నివేదనలు చేయవచ్చును. భ్రమరాంబా దేవికి మాత్రము మిరాశీ అర్చకుల తరఫున నొకడు నియమముగా గుడిలో కాపుర ముండి అర్చన చేయుచున్నాడు. ఆలాగు అర్చనచేసే గుమస్తా సంవత్సరము ప్రాణముతో నుండుట దుస్తరము. అందుకు కారణము రోగప్రదేశమేనో, వాని భక్తి తక్కువేనో తెలిసినది కాదు. ఇప్పుడు 5 సంవత్సరములుగా రాజశ్రీభొట్లు అనే బ్రాహ్మణుడు 50 వండ్లవాడు ప్రాణముతో నక్కడ నిలచియున్నాడు. అది ఆశ్చర్యముగా నున్నది. అతడు ఏకాకి. ఆ గుడి లింగము భూమికి జానెడు పొడుగుగా నున్నది. విమానమునకు 5 శిఖరములు. అవి నాలుగుపక్కల శిథిలము లయియున్నవి. నడుమ నున్న గొప్ప శిఖరము దర్శనమునకు నుపయోగింపు చున్నది. ఆత్మకూరి

దారినివస్తే గుడిలో ప్రవేశించేవరకు శిఖరదర్శనము కానేరదు. నెల్లూరు కంభము మార్గములవస్తే గుడికి మూడు కోసుల దూరములోనున్న శిఖరేశ్వర మనేపేరు కలిగిన యున్నత ప్రదేశమునకు శిఖరము తెలియుచున్నది. ఆ గుడివద్ద వశింపుచున్న చెంచువాండ్లు ఆత్మకూరి వారివలెనే మిక్కిలి కొవ్వినవారు. భ్రమరాంబ గుడికిన్ని, మల్లికార్జునస్వామి గుడికిన్ని సమీపమందే కొంచెపు మిట్టమీద వారి గుడిశె లున్నవి. దేవి బింబము సుందరముగా, కొంచపాటిదిగా, కూర్చున్న అవసరముగా నున్నది. గర్భగృహాపు గడప మీద శ్రీచక్రస్థాపన చేసియున్నది. గుడిలో 11 తీర్థము లున్నవి. ప్రతి తీర్థమందున్ను కొండవూట స్రవించి తీర్థములకు అంతర్ వాహినిగా పారివచ్చి అవతల సాగిపోవుచున్నది. ప్రతి తీర్థమునకున్ను సూర్యరశ్మి పడకుండా పైన మంటపాలు కట్టియున్నవి. ఏ తీర్థమున్ను మోకాటి లోతుకు నెక్కువ లేదు. రోగకారి యని అక్కడివారు చెప్పినారు. ఉదకము నిర్మలముగా నున్ను, శీతలముగా నున్నది. ఆ గుడివాళ్ళీలు మూలకముగా సంవత్సరము రు. 1 కి 18000లు కందనూరు నవాబుకు వచ్చినా, గుడి యేగతి పొందేదిన్ని విచారింపడు. ఎవరయినా మరమ్మతు చేసినట్టయితే నెలవంత వాళ్ళీలు తీసుకొనుచున్నాడు. రాజా చందులాలా ఈ నిర్బంధముచేత కొంత మరమ్మతు చేసి విసికి విడిచి పెట్టినాడు. అతను ఆర్గురు బ్రాహ్మణులను నెల 1 కి 6 రూపాయీలు జీతము చేసి నిత్యము స్వామికి అభిషేకము చేసేటట్టు వుంచినాడు. మహిషాసుర మర్దనము మహిసూరి

దేశములో చేసినందున ఆ దేశమునకు మహిసూరనే పేరు వచ్చిన దనుచున్నారు. అక్కడ మహిషాసుర మర్దన మయిన వెనుక భ్రమరాంబ శ్రీశైలము ప్రవేశించినది. మహిసూరు తద్వారా ఆమె పుట్టిన దేశమని ఆ దేశస్థులు ఎవరు వచ్చినా హాశ్శీలు యియ్య నక్కర లేదు. జంగాలకు, ఆరాధ్యులకు, బ్రాహ్మణులకున్ను ఉత్సవ కాలములో హాశ్శీలు లేదు. గుడిలో నే పక్క చూచినా అడివి మొలిచి సర్వవ్యాఘ్ర భూయిష్ఠముగా నున్నది. ఆ యడవి కొట్టి చక్క చేసే దిక్కు లేదు. స్వామికిన్ని, దేవికిన్ని ఎవరయినా ఆభరణాలు, వస్త్రాలు సమర్పించిరేని వాటి మదింపంతరూకలు హాశ్శీలు పుచ్చుకోవడము మాత్రమే కాకుండా కొన్నిదినములుపోనిచ్చి ఆ వస్తువులనే ఆ కందనూరి నవాబు అపహరింపుచున్నాడు. తిరుపతి విషయముగా కుంపిణీవారిని "అపి హా గుణవతీ భార్యా భాండామూల్యం న యాచతే" అనే శ్లోకసంగతి ప్రకారము ఆ స్థలవర్తమానము తెలిసినవారు కొనియాడ వలసియున్నది. కలి సామ్రాజ్యము గనుక లోకకర్మసాక్షిగా నుండే యీశ్వరుడు లోకులకు కర్మ ఫలప్రదానము చేయుటకంటె ఎక్కువ యేమి చేయ గలడు? ఇది సర్వజన పూజిత మయిన ప్రసిద్ధి కొనిన స్థలము. శిఖరదర్శన మాత్రముచేతనే జన్మాదులు లేవని పురాణాలు మొరపెట్టుచున్నవి. యీ మహాస్థలము 3 గంటలకు వదిలి 4½ ఘంటకు దిగుడు గనుక త్వరగా భీమునికొల్లము చేరినాను. 6½ ఘంటకు పెద్ద చెరువు చేరినాను."

(ఏనుగుల వీరాస్వామయ్య గారి కాశీయాత్ర నుండి)

ఇంకను ఈయన శ్రీశైలమును గూర్చి యిట్లు వ్రాసెను.

"ఆ యాత్మకూరిలో శ్రీశైల స్థలమందలి యర్చకులున్ను యాత్రచేయను వచ్చిన వారివద్ద హాశ్శీలు పుచ్చుకొనే నవాబు ముసద్దీలున్ను ఉన్నారు. అక్కడికి శ్రీశైలము నాలుగామడలని చెప్పుచున్నారు. ఆనాలుగామడలదూరములో నడుమ కొన్ని యూళ్ళున్నా పదార్థాలు ఎంతమాత్రమున్నా దొరకవు గనక నక్కడనుంచి బయలు వెళ్లినది మొదలు మళ్లి ఆ స్థలము చేరేవరకు కావలసిన సామానులన్ని మరచిపోకుండా తీసుకొని పోవలసినది. మరచిన పదార్థములు ఎక్కువ పడేయుండును. శ్రీశైల యాత్రకు తీసే హాశ్శీలు కందనూరు నవాబుకు చేరుచున్నది. శివరాత్రి ఉత్సవములో శూద్రజనము 1కి రూ 7, గుర్రానికి రూ 5, అభిషేకమునకు రూ 3, వాహనోత్సవము చేయిస్తే ఉత్సవపు సెలవులు గాక రూ 3, దర్శన సేవోత్సవమునకు రు 3, ఈ ప్రకారముగా పుచ్చుకొనుచున్నారు శివరాత్రి మొదలు చైత్రమాసము వరకు శ్రీశైలము మీద ప్రతిదినమున్ను పల్లకీ సేవ అనే ఉత్సవము జరుగుచున్నది. చైత్రమాసములో భ్రమరాంబ యనే దేవికి తామసపూజ చేసి శ్రీశైలముమీద వచ్చియుండే జనులు విరామమును బొందుచున్నారు. అటుపిమ్మట నొకరిద్దరు అర్చకులు మాత్రము మార్చి మార్చి ఆ యాత్మకూరు నుండి వచ్చి యుంటున్నారు. ఎక్కువ దినములుంటే అక్కడి నీళ్ళు వంటక జ్వరము, మహోదరము, శోభ మొదలయిన రోగములు కలుగుచున్నవి. శ్రీశైలమున గుడికి సమీపముగా 20 చెంచు గుడిసలున్నవి. గుడివద్ద స్వామికి ఆవులు 100

దెనుక నున్నవి. కడప విడిచిన వెనుక ఆవుపాలు, పెరుగున్ను కండ్ల చూడవలె నంటే శ్రీశైలముమీాద చూడవలసినది గాని యితర స్థలములలో ఆవులను మాత్రము కండ్ల చూడ వచ్చును. —ఈయాత్మకూరి నుంచి పట్టణపుసవారీల మీాద కష్టముగా శ్రీశైల పర్వతమునకుపోయి చేరవచ్చును.— మృగ భయము, చెంచువాండ్ల భయమున్ను విస్తరించి యుండును. ఆ చెంచువాండ్లు అడవి మనుష్యులైనను యాత్రకు వచ్చేవారిని యాచించి తినే వాడిక పడియున్నారు."

ఈ విధముగా వీరాస్వామయ్య, ఆయాచోట్ల కేగి అచటి జనుల వృత్తుల, ఆచారముల వర్ణించెను. దాదాపు 140 ఏండ్లనాడు వర్ణించిన సాంఘిక, ఆర్థిక విషయములు, శ్రీశైలము మీాదగల వేశ్యల యిండ్ల విషయము ఇందున్నది.

25. విదేశ విద్వాంసులు

ఒకప్పుడు అత్యంత వైభవముతో నున్నట్టి, అచటి శిథిలమైన గోడలు, చెరువులు, దేవాలయములను జూచి క్రీ. శ. 1794 లో కలనల్ కాలిన్ మెకంజీ శ్రీశైలమును గూర్చి ఒక వ్యాసము వ్రాసెను. ఈవ్యాసము క్రీ. శ. 1798 నాటి 'బెంగాలులోని ఆసియాఖండ పరిశోధనలు' అను పరి శోధన సంచికలో ప్రకటితమైనది. "ఈఆలయ ప్రాకారము 660 అడుగుల పొడవు 510 అడుగుల వెడల్పు గల్గియున్నదని, గోడలు 20–26 అడుగుల ఎత్తుగలవని, ఒక్కొక్క రాయి

6-7 అడుగుల పొడవు 3 అడుగుల ఎత్తు గల్గియున్నదని, రాతి చెక్కడము అద్భుతమని, గోడలమీద గజముల, అశ్వముల, వ్యాఘ్రముల, కాల్బలము యొక్క, జోగుల యొక్క, రామాయణ భారతములోని పాత్రలబొమ్మలు, బ్రహ్మ, విష్ణు శివుల, దిగంబర స్త్రీయొక్క, జపమాలతో గూడిన లింగము యొక్క, బొమ్మలు గలవని మల్లికార్జున స్వామి గోపురము 39 అడుగుల ఎత్తుగలదని, కృష్ణరాయలనాటి అనగా శా. శ. 1435 (క్రీ. శ. 1513) నాటి శాసనము గలదని, అద్భుతమైన శిల్పము గలదని ఈయన వ్రాసెను." ఈ బొమ్మలన్నిసరిగా చిత్రించబడినవని, కొన్ని బొమ్మలు యుద్ధములో బోవునట్లు పరుగెత్తు చుండెనని, కొన్ని బొమ్మలలో రెండు చేతులలో ధనస్సు గలదని, కొన్ని బొమ్మలు గగన వీధిని పరుగెత్తు చున్నట్లు కాన్పించు చున్నవని, ఆ దేసమయములో విల్లును లాగుచుండెనని ఈయన వర్ణించెను. ("All these figures are accurately designed. It is remarkable that several figures are represented galloping off as in fight. Figures seem to have entirely dropped the bridle, both hands being occupied by the bow; some of them are seen advancing at full speed and drawing the bow at the same time.") ఇచటి శిల్పము పల్లవ శిల్పమునుబోలి యున్నది. ఈ అద్భుత శిల్ప కళను గాంచి పాశ్చాత్యులు శ్లాఘించిరి.

19వ శతాబ్దిలో వచ్చిన 'స్యూయల్ తనఆంటిక్విటీస్' అను గ్రంథములో (90-91) పురావస్తు శాస్త్రరీత్యా పరిశీలించిన,

చారిత్రకముగా జూచిన ఈ ఆలయము చాల ముఖ్యమైనది అని ప్రశంసించెను.

'అలెగ్జాండర్ రీ' అనువాడు క్రీ. శ. 1891 లో 'List of ancient monuments in Madras' అను గ్రంథమును వ్రాయుచు ఈ ఆలయమును జూచి దీనికి తగినంత మూల ధనమున్నదని లిఖించెను.

19 వ శతాబ్దములో డాక్టరు బర్గెస్ ఈ ఆలయమును జూచి, ఇది చాల పురాతన కాలము నాటిదని, చారిత్రక అభిరుచిని గల్గించునట్టిదని, లిఖించుచు, ఈ ఆలయమును గూర్చి సరిగా తెలియకున్నదని లిఖించెను. 19 వ శతాబ్దములో 'కలనల్ లాంబ్ టన్, వాయసీయి,' అనువారు ఈ పర్వతము ఎత్తు 1563 అడుగులని, ప్రజలచటకు ఆటవిక సంపద కొరకు, వనమూలికల కొరకు ఏగుచుందురని వ్రాసిరి. కెప్టెన్ న్యూబోల్డు అనువాడు కూడ శ్రీగిరిని, అచటి అడవులను, తోటలను గాంచి ఆశ్చర్యచకితుడాయెను.

క్రీ.శ. 1867 లో శ్రీగిరి అరణ్యముల మీద వ్యాఘ్రములున్నవని విని, వేటయందారితేరిన పాశ్చాత్యులు వచ్చి 67 పులులను గాల్చివైచిరి. ఇచట పెద్దపులులే కాకుండా, మర్కటములు, భల్లూకములు, తోడేళ్ళు, గుంట నక్కలు, పునుగులు గలవని పాశ్చాత్య లేఖకులు వ్రాసిరి. క్రీ. శ. 1855 లో 'కెప్టెన్ నెల్సన్' అనువాడు శ్రీ పర్వత ప్రదేశమును తిరిగి అనేక విషయముల లిఖించెను. ఇచ్చట లక్క, తేనె, చింతపండు, వెదురు బియ్యము, జిగురులు,

దిరిసెన, సీకాయ, చంద్ర, మోదుగ, ఇప్ప, అడవిఇప్ప, ఇంకను ఇతర విధములైన 106 మూలికలు గలవని ఇచట పర్యటించిన లేఖకులు వ్రాసిరి. 'సంజీవికరణి' అని పేర్గాంచిన అడవి శనగ లేక 'దీర్ఘ జీవికా' యిచట గలదు. పరుసవేది యను హేమము చేయు క్రియ యిందే ఉన్నది. ఈ కారణముచేత ఈపర్వతము పూజ్యనీయమై యున్నది.

26. శ్రీశైలమును దర్శించిన ముఖ్య శైవభక్తులు

(క్రీ. శ. 12–13 శతాబ్దములు)

శైవభక్తుడు 'కెరయ పద్మరసు' క్రీ. శ. 1170 నాటి వాడు; 'వీరశైవ దీక్షాబోధ' అను గ్రంథమును కన్నడమున రచించెను. 'పిడపర్తి బసవకవి' తమ్ముని కుమారుడు 'బసవకవి' పై గ్రంథమును ద్విపద కావ్యముగా ననువదించెను.

మల్లరసు కుమారుడగు సకలేశ మాదిరాజయ్య (క్రీ. శ. 1150) కల్యాణ కటకమేగి అచట బసవేశ్వరుని గలసికొని ఆయన కల్యాణ కటకమును శపించి వచ్చునపుడాయనతో బాటుండి, బసవేశ్వరుడు చనిపోయిన తర్వాత శ్రీపర్వత మేగి అచటనే జీవిత శేషమును గడపి, అచట మరణించెను. కన్నడములో నీయన కొన్నికృతులు రచించెను.

ఘంటా కర్ణుడు–ఘంటాకర్ణ శివాచార్యులను పేరు గలదు. ఈయన నివాస స్థలము శ్రీశైలము. ఈయన వ్యాసు

నికి గురువని కొందరు పల్కుదురు. క్రీ పూ. 1000 ఏండ్ల క్రితమున్న వేదవ్యాసునికి, ఈయనకుగల సంబంధము విశద పడకున్నది.

పోరండ్ల సూరసానమ్మ-కర్ణాటకమునుండి వేమనారాధ్యునితో గలసి బయలుదేరి, పండితారాధ్యుని ఆంధ్రదేశములో గలసికొని, బసవేశ్వరుని మహత్తులజెప్పిరి. పండితారాధ్యులు బసవేశ్వరుని జూడ కోరిక గలదని చెప్పి, తర్వాత బయలుదేరెను.

బెలిదేవి వేమనారాధ్యుడు – జంగము. బసవేశ్వరుని శిష్యుడు.

ధవళేశు నామయ్య – పానుగంటి ఉదయావనీశుని కొల్వులోనివాడు.

వెల్లగొండ మహాదేవయ్య – ఒక శైవ భక్తుడు.

అక్కమహాదేవి–ఈమె చరిత్రనుబాలపాపాంబ రచించెను. మద్రాసు ప్రాచ్యలిఖిత పుస్తకాలయములో నొక ప్రతి గలదు (10 నెం.) ఈదేవి గొప్పభక్తురాలు. శ్రీశైలములోని కదలీ వనములో తపంబాచరించెను. మల్లికార్జునుని నిచ్చలు పూజించి శ్రీశైలములోనే తనువును బాసెను. రససిద్ధిద్వారా దేహసిద్ధి పొందెను. కల్యాణి నగరములోని 'అనుభవమంటపము'లో నీమెధర్మచర్చలలో బాల్గొనుచుండెను. బసవేశ్వరుని శిష్యురాలు. 'మధువయ్య' అను బ్రాహ్మణుని కూతురును, 'హరలయ్య' అను అస్పృశ్యుని కుమారుని కిప్పించి, కులభేదముల నిర్మూలించుటకు ప్రయత్నించినమగువ. బసవేశ్వరుని

భావములు-సమానత్వము, సోదరభావము అనునవి ఈమెలో కూడ గలవు. చంద్రవతీ దేవివలె బ్రహ్మచారిణి. దిగంబరి. తన యోనిని కేశపాశములచే కప్పుకొని అల్లమప్రభు చెంతకరిగెను. అట్లు చేసితివేల యని ఆయన అడుగగా, తనకొరకు గాదని, మానవులకొరకని ఆమె జవాబు చెప్పెను. ఆంధ్ర దేశములో వేమన, కూనలమ్మ ఈమెవలెనే సంచరించిరి. స్వానుభవములను పద్యములుగా వ్రాసినది. 'శ్రీ చెన్నమల్లికార్జున దేవు నాస్థాన మెవరికి తెలియరాదు గదా!' అన్నదామె. జన్మమరణ రాహిత్య స్థానమును బొందవలెనని ఆమె యోగము చేసికొని మోక్షము పొందినది.

సిద్ధరామ శివయోగి – బసవనిసమకాలీనుడు (1132-1168)
రేవణసిద్ధుడు – వీరశైవ జగద్గురు పంచాచార్యులలోనొకడు.

అల్లమప్రభువు- శివభక్తుడు. శ్రీశైలములో నీయన తపంబాచరించెను. అక్కమహాదేవి ఈయనచెంతకు దిగంబర వేషముతో నేగెనని ఈమె చరిత్ర తెల్పును. కన్నడములో ఈయన తత్వములు రచించెను.

హేమారెడ్డి మల్లమ్మ-ఈమె శ్రీశైలములో దపంబాచరించెను. శివభక్తిపరురాలు. మొదట తండ్రి, హేమారెడ్డి కుమారుడు పరమారెడ్డి కిచ్చిరి. అత్తవారింట నుండగా కొన్ని తగాదాలు రాగా, ఆమె ఊరూరు తిరుగుచు శివ తత్వమును బోధించెను.

ఆదయ్య – శివభక్తుడు. శ్రీశైలములో గాలము గడపినట్లు కాన్పించుచున్నది.

పొన్నలాపురంసిద్ధ రామేశ్వరుడు-ఈయన తపసుచేసిన చోటు 'సిద్ధరామేశ్వరుని కొలను అనుపేర బరగుచున్నది. ఇది శ్రీశైలములో నున్నది. కన్నడములో నీయన 'తత్వములు' రచించెను. ఈయన బాలశివయోగి. ఆలయమునకు ఆగ్నేయమున రెండు ఫర్లాంగుల దూరములో నీయన తపసు చేసిన గుహ గలదు. ముక్తాయక్క, కదిరె రెమ్మవ్వ, నీలాంబిక, గంగాంబిక మున్నగు అనేకమంది స్త్రీలు ఆ కాలమున ధర్మ చర్చలలో బాల్గొనిరి. షైవారిల్లరు శ్రీశైల యాత్ర చేసి యుండిరి. రేణుకాది పంచాచార్యులు, గోరక్షుడు మున్నగు నవనాథులిచట తపసుచేసి సిద్ధి పొందిరని తెలియుచున్నది.

27. శ్రీశైలమునకు పూర్వకాలపు బాటలు-నవీన మార్గము

క్రీ. శ. 5వ శతాబ్దము నుండి యాత్రికులు శ్రీశైలస్వామిని దర్శించుటకేగుచుండిరి. కాని ఈ నాటి బస్ సౌకర్యము లాకాలమున లేవు. నాల్గు దిక్కుల నుండి వచ్చుటకు మూడు మార్గములుండెను. 1తూర్పునగుంటూరు ప్రాంతము నుండి వచ్చువారు, ధూమశకటములో బయనించి, మార్కాపురం రోడ్డు స్టేషనులో దిగుచుండిరి. అటనుండి తోకపల్లి మీదుగా దోరణాలవరకు 28 మైళ్ళు బస్సులో

పయనించెదరు. దోరణాలనుండి చెంచులగ్రామమగు 'చింతల అను ఊరి వరకు 10 మైళ్లు ఎడ్ల బండ్లపై పోవుచుండిరి. ఇది అడవి బాట. చింతలనుండి స్వామి ఆలయము 22 మైళ్ల దూరముననున్నది. చింతలకు 6 మైళ్ళదూరములో 'పెద్దారుట్ల' గలను. తరువాత హాటకేశ్వరము, శిఖరేశ్వరములుతగులును. తరువాత ఆలయము వచ్చును. కొందరునడచి, కొందరుడోలీల పైన, కొందరు గుర్రములపై పోవుచుండిరి. ఛత్రపతి శివాజీ బ్రహ్మనాయుడు, వీరి సైనికులు గుర్రములపై స్వారీచేయుచు ఆలయమును జేరి స్వామిపూజను జేసిరి. వినుకొండ ప్రాంతీయులు కూడ ఎద్దులబండ్లమీాద త్రిపురాంతకము, ఎర్రగొండ పాళెము మీాదుగా తెలుగురాయని చెరువువరకు జేరి, అట నుండి కాల్నడకను చుక్కలపర్వతము మీాదుగా చినారుట్ల, పెదారుట్ల చేరి పైమార్గముగుండ స్వామి ఆలయముకు జేరు చుండిరి.

2. ఉత్తరమునుండి వచ్చువారుఅనగా హైదరాబాదు ప్రాంతపువారు నాగరకర్నూలు, ఆమదాబాదు, తెలకపల్లి, వటర్లపల్లి మీాదుగా కాలినడకను పయనించి, కృష్ణానదిని దాటి శ్రీశైలము చేరుచుండిరి. ఈనాడు హైదరాబాదునుండి 'అచ్చంపేట, మున్ననూరు' మీాదుగాచంద్రగుప్తపట్టణమువరకు బస్సుప్రయాణముచేసి, అటనుండి 3 మైళ్ళు నీలగంగవరకు నడచి శ్రీశైలమును జేరుచున్నారు.

3. దక్షిణము, పశ్చిమములనుండి వచ్చువారు అనగా నంద్యాల, కర్నూలు మున్నగు ప్రదేశములనుండి వచ్చువారు ఆత్మకూరువరకు బస్సులో బయనించి, అక్కడనుండి 'నాగ

లూటి' మీదుగా పెద్దచెరువువరకు బండ్లపైన పయనించెదరు ఇచటనుండి శ్రీశైలము 10 మైళ్ళు మాత్రమే. ఇచటనుండి కాల్నడకను లేదా డోలీల మీదుగా భీమునికొలను, కైలాస ద్వారము దాటి శ్రీశైలము జేరుచుండిరి. పైచెరువు క్రింద చెంచులు సాగుచేయుచుండిరి.

ఆలయము చుట్టును భయంకరమైన అడవిగలదు. ఇందులో క్రూరమృగములు, పాములు విపరీతముగానున్నవి. అందుచేత చెంచులు, విల్లనంబుల సాయంబున యాత్రికుల వెంట నడచి, ఆయా మజిలీలలోనాపి స్వామి దర్శనము చేయించుచుండిరి. ఒక్కొక్క యాత్రికుడు 12 పైసలు వంతున చెల్లించవలెను. సంవత్సరమంతయు చెంచువాండ్రు అచటనే ఉండి యాత్రికుల గాపాడుచుండిరి. కర్ణాటకులు ఉగాదినాడు, ఆంధ్రులు శివరాత్రినాడు స్వామి, భ్రమరాంబ దర్శనము చేసి కొనుచుందురు. భీమునికొలనునుండి చుక్కల పర్వతము మీదుగా పోవటము చాల కష్టమైన కార్యము. ఎక్కుచు దిగుచు ఎన్నియో శ్రమలకోర్చి యాత్రికులు పయనించెదరు. చుక్కలపర్వతము దిగినచోటు ముఖ్యమైనది. త్రిపురాంతకము మీదుగా వచ్చువారుకూడ యిచట గలసి కొందురు. ఉత్సవ సమయములో చలిపందిళ్ళు, అన్నసత్రములు మార్గమధ్యమున నేర్పాటుచేయబడియుండును. శ్రీశైలము సముద్రమట్టమునకు 1500 అడుగుల ఎత్తు ఉన్నను, సాంద్రారణ్యముల, పర్వతముల మధ్యఉన్నను, ఈయాత్రచేయుట కైలాసయాత్ర వలె ఉండెడిదని యాత్రికులు భావించుచుండిరి. 1957-నవంబరు 24వ తేదీనదోరణాలనుండి శ్రీశైలమునకు 32 మైళ్ళు పొడవున

నున్నరోడ్డు తెరచి, అప్పటిఆంధ్రప్రభుత్వపు ముఖ్యమంత్రిశ్రీనీలం సంజీవరెడ్డిగారు తీర్థయాత్రికులకు మహోపకార మొనర్చిరి. ఏనుగుల వీరాస్వామి కూడ శ్రీశైలమునకు బోవు మార్గముల వర్ణించెను. ఆయన కాశీయాత్రలో నీ మార్గములు వర్ణించ బడినవి.

28. శ్రీశైలములోని దృశ్యములు – వాని వివరణ

మల్లికార్జునాలయము – ఇది అడవి మధ్య విశాల మైన సమప్రదేశములో నున్నది. చంద్రవతి ఈ ఆలయము గట్టించెను. చుట్టును బలిష్ఠమైన ప్రాకారమున్నది. ఇది 600 అడుగుల పొడవు, 510 అడుగుల వెడల్పుగల్గి, 20-26 అడుగుల ఎత్తుగల్గి ఉన్నది. గోడరాళ్ళు, 7 అడుగుల పొడవు 3 అడుగుల ఎత్తు గల్గిఉన్నవి. ప్రాకారము ఎనిమిదిదిక్కుల లోను అష్టభైరవుల విగ్రహములు గలవు. కోటకు 'ఏడుచుట్ల కోట' యని పేరు. ప్రాకారము మీద బొమ్మలు మనోహరమై మధ్యకాలీన శిల్ప సౌందర్యమునకు నిలయమై యున్నవి. తూర్పుద్వారముపై గల గోపురమును శ్రీకృష్ణరాయలు కట్టించెను. దానికి తూర్పువైపున రథవీథిలో ఇరువైపుల మంటపములను శ్రీకృష్ణరాయలు కట్టించెను. ఉత్తరపువైపున శివాజీ గోపురము గలదు. శివాజీ పూజారుల కిచ్చిన ద్రవ్యముతో దీనిని పూర్తిచేసి శివాజీ గోపురమని పేరిడినట్లు కాన్పించుచున్నది. కాని శివాజీ యితడు ఉన్న 12 దినము

లలో దీనిని గట్టించలేదు. దక్షిణ ద్వారము మీద రెండవ హరిహరరాయలు ఒక గోపురమును గట్టించెను. పశ్చిమమున నిపుడు గోపుర నిర్మాణము జరుగుచున్నది. మల్లికార్జునుని పూజారులు వీరశైవులైన మహేశ్వరులు. సమస్త కులములు, జాతులవారు స్వామిని దాకి నమస్కరించుచున్నారు. లోపల ఏడు కొలనులున్నవి. ఆలయము నానుకొని తూర్పున, ఉత్తర దక్షిణములందు రంగ మంటపములు గలవు. ముఖ మంటపముకు ముందువైపున 'వీరమంటపము' గలదు. శైవులు తమ శిరములు, నాలుకలు యిచటనే ఖండించుకొనిరి. వీర మంటపమునకు ముందు 'పెద్ద నందివిగ్రహము' గల, అనేక స్తంభములు గల మంటపము గలదు. దీనికి దగ్గరగా మరి యొక మంటపములో 'అక్కమహాదేవి, మల్లమ్మల' రాతి విగ్రహములు గలవు. ఆలయమునకు పడమట వైపున 'శిలా బలి పీఠము' గలదు. దీనికి పడమర వసంత మంటపము గలదు. భ్రమరాంబా, మల్లికార్జునుల విగ్రహముల నిచటికి తీసికొని వత్తురు. ముఖమంటపమునకు తూర్పువైపున 'సహస్ర లింగ దేవాలయము' గలదు. ఈ ఆలయ పూజారులు 'జంగములు.' ప్రతినిత్యము తాళ, మృదంగ, భేరి, ఘంటా నాదములు వినబడుచుండును. నేను మూడురాత్రులు ఆల యములోని ఒక మందిరములో శయనించినాను.

2. భ్రమరాంబాదేవి ఆలయము - ఇది చంద్రవతీ దేవి అనంతరము నిర్మించబడినది. గోడలమీద రామాయణ గాథకు సంబంధించిన బొమ్మలు గలవు. గర్భాలయమునకు ముందున ముఖ మంటపము, దానికి నాల్గు వైపుల స్తంభము

లతో గూడిన వసారా గలదు. ఈ ఆలయ పూజారులు 'బ్రాహ్మణులు'. ఈ గుడిలోనే శివాజీకి భవానీదేవి ఖడ్గ మిచ్చుచున్నట్లు చూపించు బొమ్మ గలదు.

3. ఏనుగుల కొలను – భ్రమరాంబాలయమునకు పడమటి వైపున నిది కలదు. లోనికి దిగుటకు మెట్లు గలవు. ఒడ్డున ఒక రాతి మీద పెద్ద శాసనము గలదు. శాసన పరిశోధకులు శ్రీశైలము లోని 43 శాసనములను వ్రాసి ముద్రించిరి. (A. R. 1915) ఈ శాసనముమీది అక్షరములు శిథిలమగుటచేత వ్రాయబడ లేదు.

4. భీముని కొలను–దోరణాల నుండి శ్రీశైలమునకు బోవు త్రోవలో, 4 మైళ్ళు దిగువ ఒక లోయలో ఈ కొలను గలదు. ఇచట నుండి ఒక సెలయేరు ప్రవహించి పడమట కృష్ణానదిలో గలయుచున్నది. కొలనులోని నీటిమట్టము నుండి కొండపైకి 652 అడుగుల ఎత్తుగలదు. ఈ కొలనుకు దగ్గరగా 'భీమలింగేశ్వర లింగ'మున్నది. దీనికీపేరు ఏలవచ్చెనో తెలియకున్నది.

5. పాతాళగంగ–సమతలము నుండి 900 మెట్లు దిగవలెను. నీరు నీలముగా నుండుటచేత 'నీలగంగ' యని కూడ పేరుగలదు. ఆలయమునకు రెండు మైళ్ళ దూరములో నొక లోయలో నిది గలదు త్రోవలో ననేక మంటపము లున్నవి. ఇచట స్నానముచేసి చెంబులతో నీళ్ళు తీసికొని పోయి శ్రీశైల స్వామి, కభిషేకము చేయుదురు. దీనికి దగ్గరనే చంద్రగుప్త పట్టణము గలదు. ఇది శిథిలావస్థలో నున్నది.

6. కొండవాగు—ఒక వాగులో కొండమీద నుండి దూకి కొందరు భక్తులు దీనిలోబడి చనిపోవుదురు. అట్లు దూకిన ముక్తి గలుగునని వారి నమ్మకము.

7. శివాజీ గోపురము-ఇది ఉత్తరపు వైపున నున్నది. శివాజీ యిచటి పూజారుల కిచ్చిన ద్రవ్యముతో నీ గోపుర నిర్మాణము జరిగియుండ వచ్చును. ఇది శివాజీ కాలములో గట్టబడిన దనుటకు ఆధారములు లేవు.

8. హాటకేశ్వరము-శ్రీశైలమున ఆగ్నేయమున ఉన్నది. ఇచట మౌనస్వామి గలడు. ఈయన తపోనిష్ఠా గరిష్ఠుడు. శ్రీ జగద్గురు వాగీశ పండితారాధ్య మహాస్వాములవారి శిష్యుడు. ఆత్మసాక్షాత్కారము చేసికొన్న మహనీయుడు. శ్రీశైలమున కేగినవారు ఈయన దర్శనము చేసికొని వచ్చెదరు. ఇచటి దేవుని పేరు 'హాటకేశ్వరుడు'.

9. శిఖరేశ్వరాలయము-ఇచట 'వీరశంకరుని' లింగ మున్నది. తూర్పువైపున ఒక చెరువున్నది. పైన రుబ్బుగుండు గలదు. దీనిలో బెల్లము, నువ్వులు పోసి రుబ్బు చుందురు. వంట చేసికొని విశ్రమించుటకొక ఇల్లు ఉన్నది.

10. ముక్తి శిఖరము-శిఖరేశ్వరమునకు ఆగ్నేయమున నిది కలదు. 'కర్మహరేశ్వరుడు' అను పేరున విగ్రహము గలదు.

11. బిల్వవనము-ఇచట అనేకమంది తపసు చేసిరి. ఈవన మధ్యమున ఆలయములో 'బిల్వేశ్వరుడు' అను పేరు

గల లింగము గలదు. జంగమ మల్లయ్య ఇచటనే తపసు చేసి నట్లు కాన్పించుచున్నది.

12. పాలధార, పంచధార – హాటకేశ్వరమునకు తూర్పున అరమైలులోనున్నవి. ఈనీరు రుచ్యముగా నుండును. ఈ ప్రాంతముననే శంకరులవారు తపంబాచరించిరని తెలియుచున్నది. సంతతధార కాన్పించును. చివరకివి కృష్ణలో గలియును.

13. సాక్షి గణపతి–ఈ విగ్రహము త్రోవ మార్గమున గలదు. శ్రీశైలమునకు వచ్చు యాత్రికుల కీయన సాక్షి అట.

14. మేడిచెట్టు–వృద్ధ మల్లికార్జునాలయము ప్రక్కన గలదు. ఇది చాల ప్రాచీనమైనది.

15. వృద్ధమల్లికార్జునుడు – చంద్రగుప్తుని కుమార్తె చంద్రావతి పూజించిన దీయననే. మల్లికా గుండమునకు దాపుగా నీ ఆలయము గలదు.

16. కదళీవనము–మల్లికార్జునాలయమునకు 16 మైళ్ళ దూరమున 'కదళీవనము' కలదు. ఇది చంద్రగుప్తునికే ఉద్యానవనముగా నుండెనని చెప్పుదురు. అక్క మహాదేవి మున్నగు వారిచట తపసు చేసినట్లు తెలియుచున్నది.

17. సిద్ధరామేశ్వర కొలను – మల్లికార్జునాలయమునకు ఆగ్నేయ దిశలో రెండు ఫర్లాంగుల దూరమున నిది కలదు. పొన్నలాపురము సిద్ధరామేశ్వరుడీ గుహాలో తపసు చేసెను.

18. చంద్రకుండ తీర్థము-శివాజీ గోపురమునకు ఎదురుగా రెండు ఫర్లాంగుల దూరములో నిది కలదు. ఇపుడది గుహగా గాన్పించుచున్నది.

19. సూర్య సింహాసన పీఠము-దీని కధిపతి శ్రీజగద్గురు శ్రీ వాగీశ పండితారాధ్య శివాచార్య మహాస్వాముల వారు-వీరు గొప్ప పండితులు, విద్వాంసులు; శైవగురు పరంపరను గూర్చి, శ్రీశైలమునుగూర్చి కర్ణాటక గ్రంథముల జదివి నాకు అనేక ముఖ్య విషయముల జెప్పిరి. వీరి మఠము జంగమ మల్లయ్య సమాధికి ప్రక్కనే ఉన్నది.

20. ఇంకను బలిపీఠము, కల్యాణమంటపము మున్నగు వానిని దర్శించ వచ్చును. ఇవియన్ని చారిత్రక ప్రదేశములు-ఇంకను శంకరులవారి మఠములో ఈమధ్యనే విగ్రహ స్థాపన జరిగినది. ఇందు శంకరుని, వారి శిష్యుల విగ్రహము లున్నవి.

21. కైలాసద్వారము - ఇది త్రోవలో, భీముని కొలను దగ్గర ఉన్నది. ఒక లింగము, నంది 'సింహ ద్వారము' గలవు.

22. నరసింహ బిలము - స్నాన ఘట్టమునకు 100 గజముల దూరమున 'నరసింహ బిలమను' గుహగలదు. నరసింహస్వామి శిలావిగ్రహ మున్నది.

23. లింగాలగట్టు - పాతాళ గంగకు ఒక మైలు దూరములో నిదిగలదు. యాత్రికు లిచటనుండి రాళ్లను గైకొందురు.

29. మూలపంచాచార్యులకు జెందిన పంచమఠములు

ఇచటనున్న 5 ముఖ్య మఠములలో 'వీరశైవ సిద్ధా భిక్షావృత్తి మఠము' చాలప్రసిద్ధిగాంచినది. సిద్ధ భిక్షావృత్తి భార్య, శిష్యుడు పర్వతయ్య (శా. శ. 1440 క్రీ. శ. 1518) మల్లికార్జునునికి 16 శ. న దానము చేసినట్లు తెలియుచున్నది. శ్రీనాధుని కాలమున వీరశైవమఠమున కధిపతి శాంతభిక్షావృత్తి శిష్యుడు, 'శాంతయ్య.' ఈయన తెలుగు భాషాభిమాని.

క్రీ.శ. 1178-1216 వరకు పాలించిన 3వ కుళోత్తుంగ చోళుడు ఒక మఠమును స్థాపించెను.

సోమనాధకవి పండితారాధ్య చరిత్రలో పర్వత ప్రకరణములో 'బల్లాహు మహారాజు' ఆయన భార్య. శ్రీశైలమున కేతెంచి, అచటి జగద్గురువుల దర్శించి, ఉభయులు ఆవరణములో మఠముల గట్టించిరని యున్నది. ఈమఠములు స్వామివారి ఆలయమునకు వెనుక, భ్రమరాంబాలయమునకు ముందు గలవు. ఇచటనే జంగమ మల్లయ్య 'సమాధిగలదు.

బసవమఠము - శా. శ. 1451 (క్రీ. శ. 1529)

గణమఠము – అరసిమఠము కలవు.

కలుమఠము–శా. శ. 1327 (క్రీ. శ. 1405)

సారంగమఠము. – క్రీ. శ. 1585

సోమనాధుని కాలమున ఆయామఠములలో కైంకర్యములు జరుగు చుండెనని, సారంగ మఠము వైభవముతో నుండెనని డా॥ చిలుకూరి నారాయణరావు గారు వ్రాసిరి.

క్రీ. శ. 5వ శతాబ్దినుండి కాలాముఖులు దక్షిణ దేశ ములో శైవమత ప్రచారము చేయుచుండిరి. క్రీ. శ. 1050 లో 'వనవాసి'లో కాలాముఖ మల్లికార్జునుని గురువు 'తపోరాశి' ఒకమఠమును స్థాపించెను. శ్రీశైలములో కాలా ముఖ మఠము నాకు కాన్పించలేదు. పైమఠములలో నేదియో నాకు చెప్పిన వారు లేరు. వేములవాడ (లే) చాళుక్యుల కాలమున జైనశైవ మఠములు గలవు. కొల్లిపర తామ్ర శాస నమున శ్రీశైలమునకు ఉత్తర ద్వారము అగు ఏలేశ్వరమున నొక కాలాముఖ మఠమున్నదని ఉన్నది. సద్యోశివాచార్య, ముగ్ధశివా చార్య అను వారు, గురుశిష్యులిచట ఉండిరి. "వేములవాడ శిలాశాసనమున అచట దేవాలయములో నివసించు సాక్షి "మల్లికార్జున ముక్తిలింగి విద్యారాశి, వ్యాఖ్యాని భట్టారకుడు పేర్కొన బడినాడు. విద్యారాశి దేవాలయ స్థానాధిపతి" అని చరిత్రకారులు వ్రాసినారు.

ఆ కాలమున మఠములు కేవలము సన్యాసుల కునికి పట్లు కావు. సర్వసంగ పరిత్యాగులైన గురువులు విద్యా దానము చేయుచుండిరి. (Vivekananda - "The imparting of knowledge was done through men of renunciation.")

"అయం శ్రీ మదరి కేసరో ధర్మః
విద్యాదాన మిదం దత్తమ్."

దీనిని బట్టి ఆయామఠములలో విద్యాదానము చేయ బడుచుండె ననుట స్పష్టము. ప్రతి కాలాముఖ మఠములో ఉచితవిద్య, ఉచితభోజనము, (అన్నసత్రము) వసతిగృహము,

ధర్మవైద్యశాల, ప్రతిభా సంపత్తిగల అధ్యాపకులు, వారికి తగిన వసతులు, గృహారామములు ఉండెను. నిచ్చలు నాలందాలోవలె శాస్త్రవాదనలు జరుగుచుండెను. బౌద్ధుల సంఘారామములు, జైనుల బసతులు అనుచోట్లకూడ పైవిధముగా విద్యాదానముండెను; కాని మతవిద్యకు ప్రాధాన్యముండెను. శ్రీశైలములోని మఠములలో గూడ గురువులకు, విద్యార్థులకు అన్నివసతులు జరుగుచుండెను. కాని ఈ మఠముల పేర్లను రచయితలు భిన్న భిన్న విధములుగా వ్రాసిరి.

1. ఘంటామఠము – (ఘంటాకర్ణమఠము) మల్లికార్జునుని ఆలయమునకు వాయువ్య దిశగా హైద్రాబాదుకు బోవు కాలిబాట గలదు. ఆబాట కటునిటు అనేక మఠములున్నవి. అందులో నిది యొకటి; ఇచట 'ఘంటాకర్ణ సిద్ధేశ్వరుడు' బహువర్షముల కాలము శిష్యులతో గలసి తపమాచరించెను. ఆయన పేరుతో నిట్లు పిలువబడుచుండెను. సిద్ధేశ్వరుడు అను యోగి ఇచట నివసించుచు, దేవపూజ వేళలోదన శిష్యులను బిల్చుటకు ఒక గంటను వాయించుచుండెనని, అందువలన ఘంటామఠమను పేరు గల్గినదని నావెంట వచ్చిన బైరాగులు చెప్పినారు. ఈ ఆవరణములో కొన్ని గుహలు, జలకుండములు సమాధులు కాన్పించినవి.

ఇచట పోతులూరి వీరబ్రహ్మము గారి, విగ్రహము కుడివైపున ఆలయములోనున్నది. ఎడమ వైపుననున్న ఆలయమున 'ఘంటాకర్ణ సిద్ధేశ్వరుని' విగ్రహముగలదు. అతని చెవులలో గంటలు, కుడిచేతిలో జపమాల ఎడమ చేతిలో శివలింగము

గాన్పించును. ఇచటనే ఘంటాకర్ణ తీర్థము గాన్పించును. యాత్రికులు ఈ తీర్థమును సేవించెదరు, 'ఘంటామహాదేవయ్య' అను తపస్వి విగ్రహము కూడ గలదు. ఒక విగ్రహము ముందున్న ఘంటపై ఒక శాసనము చెక్కబడియున్నది. ఈ నాడు రాతిగోడ పడిపోయి ఉన్నది. 'ఘంటాసిద్ధేశ్వరు'ని మఠమును మల్లికార్జునాచార్యుని శిష్యుడు నిర్మించెనని ఈ గంటపైనగల సంస్కృత శాసనము లోనున్నది. ("This shrine of Ghanta Siddheswara was constructed by the Pupil of Mallikarjunacharya." No. 42.) వ్యాసుడు తన గురువగు 'ఘంటాకర్ణ శివాచార్యుల' తో తపమాచరించెనని, ఇచట శ్రీశైల ఖండము వ్రాసెనని, లింగాయతులు నమ్ముచున్నారు.

2. విభూతిమఠము – ఇచట 'శాంతమల్లయ్య' అను వీరశైవుడు విభూతిని దయారు చేసి భక్తులకిచ్చి ఆశీసులిచ్చుచుండుట చేత ఈ పేరు వచ్చినదని చెప్పుదురు. కృష్ణరాయల కాలమునాటి 'శాంత లింగము'నకు ఈయన శిష్యుడేమో! 'వైరాగి శాంతయ్య, భార్యసిద్ధమ్మ'కు ఈయన సంబంధమేమో! దీనిలోపల కొన్ని మంటపములున్నవి. మధ్యలో నొక ఎత్తయిన ప్రదేశముమీద నంది, గణపతి విగ్రహములు గలవు. వీనిముందు ఒక నల్లరాతి పలకపై, కొన్ని బీజాక్షరములు గల యంత్రమున్నది.

3. రుద్రాక్షమఠము – 'మల్లి శంకరస్వామి' యను భక్తుడు దీనిని కట్టించి, దీనిలోనే ఉండి రుద్రాక్షలను భక్తులకిచ్చి ఆశీర్వదించుచుండుటచే నీ పేరు వచ్చినదని యిచ్చటి

యోగులు చెప్పినారు. దీనిముందువైపున గల వసారాలో నొక పుట్టగలదు. ఇచట నాగేంద్రుడు వసించుననని, ఎపుడో దర్శనమిచ్చునని యిచ్చటివారు చెప్పుదురు. లోపల ఒక లింగమును, పానవట్టమును గలవు.

4. సారంగమఠము—దీనిని సారంగధరమఠమని కూడా పిలిచెదరు. సారంగధరుని కాళ్లు చేతులిచటనే నరికినారని ఒకరు చెప్పినారు-కాని దీనికిఆధారము లేదు. సారంగేశ్వరముని ఈ మఠమును గట్టించి అనేకమంది శిష్యులను జేర్చెనని అందుచే నీ పేరు వచ్చెనని తెలియుచున్నది. లోనున్న గుహాలో 'సారంగేశ్వరఋుని' తపసుచేసికొని యుండవచ్చును. దీనిచుట్టును ప్రాకారము గలదు. మఠమున కెదురు స్తంభము మీద ఒక శాసనము గలదు. అదిశా.శ. 1507(1585)పార్థివ ఆశ్వయుజ బ. విదియ మంగళవారమునాడు లిఖించబడినది. పంచమఠములకు జెందిన మఠాచార్యులు ఒక సమాఖ్య చేసి కొనిరి. అందు సారంగ మఠమునకు జెందిన 'బాలసిద్ధయ్య' శ్రీశైలము మీద ఐదు ఇండ్లకు, పంచాలయములకు జెందిన వారు అనగా నందిమఠము, భృంగి మఠము, వీరభద్ర, ఇంక ఇతరములకు జెందినవారు గలరు. ఈ ఒడంబడిక ప్రకారము సారంగ మఠమునకు వంశపారంపర్యా వచ్చు మఠాచార్యులకు ఏవిధమైన పరిచారకులుండరాదు. (అంత్యపంచపరివార) అని తీర్మానించిరి. ఈ సారంగమఠములోని సానరాయి మీద శాసనమును బట్టి 'పులి అన్నమనాయుని' కుమారుడు 'సింగయ్య' ఈ సానరాయి నిచ్చినట్లు తేలుచున్నది.

5. నంపుల మఠము – దీనికి నందికేశ్వర మఠమని, నందీమఠమని పేర్లు గలవు. నందికేశ్వరుడు అను యోగి దీనిని మరమ్మత్తు చేయుటచేత దీనికీపేరు వచ్చెనందురు. లోపల నందికేశ్వర లింగము గలదు. తపసు చేయుట కనేక గుహాలున్నవి. ఇది ఘంటా మఠమునకు పడమటి వైపున ఉన్నది.

ఇవి గాక వీరభద్రస్వామి ఆలయమునకు ఎదురుగా నున్న పలకమీద శా. శ. 1237 రాక్షస శ్రావణ బ. దశమి మంగళవారము (క్రీ. శ. 1315) నాడు లిఖించిన తెలుగు శాసన మున్నది. గణ మఠమునకు జెందిన 'వీరభద్రస్వామి' ఆలయమునకు ముందున్న ముఖమంటపములో శ్రీకైలాసము (శ్రీశైలము) మీద నివసించు మహేశ్వరు లెల్లరుకూర్చుండిరి. ఇందులో గణమఠాధికార్లు, అరిసిమఠ, కలుమఠమునకు జెందిన ప్రగ్గడలు కలసి వారి ఎదుట, మల్లికార్జునస్వామి ఆలయములో నిత్యము పూజలు, ఉత్సవాది కైంకర్యములు జరుపు కొందుమని వ్రాక్రుచ్చిరి. 41 వ నెంబరు శాసనమును బట్టి క్రీ. శ. 1315 నాటికి గణమఠము, అరసిమఠము, కలుమఠము పేర్లు తెలియుచున్నవి. శకసంవత్సరము చెరిగిపోయిన మరి యొక శాసనములో బలిపీఠము పేరున్నది. ఆలయమునకు ఈశాన్యమూల నున్న బలిపీఠమును, రాజమహేంద్రవర వాస్తవ్యుడు 'గోరేముద్దనశెట్టి మల్లిశెట్టి' కుమారుడు 'గంగ మల్లిశెట్టి' శా. శ. 1235 లో నిర్మించినాడని తెలియుచున్నది. ఈశాసనము తెలుగులోనున్నది. కనుక పంచమఠములు గాక పైమఠములుకూడ పేర్కొనబడి యున్నవి. "సిద్ధుల మఠము,

వటసిద్ధ మఠము, చంద్రగుండ మఠము, కమరీ మఠము" అను మఠములు కూడ కొన్నిచోట్ల పేర్కొనబడినవి. చంద్ర గుండమఠములోనే శివాజీ 12 దినములు నివసించెను. దీని కెదురుగా 'చంద్రకుండము' గలదు. లోపల ఒక గుహావలె కాన్పించినది. కాలాముఖుల మఠ మెచట నున్నదో తెలియ లేదు. ఆలయమునకు బడమఱ వైపున బిల్వవనములో జంగమ మల్లయ్య నివసించిన ప్రాంతమును సరిగా జెప్పినవారు లేరు. జంగమ మల్లయ్య సమాధి మాత్రము భ్రమరాంబాలయము నకు తూర్పువైపున ఉన్నది. ప్రభుత్వమువారు ఆయాచారిత్రక ప్రదేశములలో ఫలకముల నిల్పి క్లుప్తముగా చారిత్రక విష యముల వ్రాయించిన పరిశోధకులకు మేలు గల్గును. వీరభద్ర స్వామి మఠము, భీమశంకర మఠము, గిరిజాశంకర మఠము, విశ్వామిత్రుని మఠము, ఇత్యాదులు నాకు నావెంట వచ్చిన బైరాగుల చేత జూపించ బడినవి. వీనికి శాసనములలో పేర్లు కాన్పించ లేదు. పంచమఠములు అనగా ఘంటామఠము, నందన మఠము, మూలమఠము, సారంగమఠము, తీర్థమఠము అని కొందరు వ్రాసియున్నారు. పేర్లు భేదమేకాని స్వామివారి గుడికివి వాయువ్య దిశలో శిథిలావస్థలో బైరాగులకు వాస స్థానములై యున్నవి. కొన్నిచోట్ల చెంచులున్నారు.

శివాజీ గోపురములో శివాజీని పంచాచార్యులు ఆహ్వానించు చున్నట్లు చూపు బొమ్మగలదు. ఈ పంచా చార్యు లెవరు? రేణుకాచార్యులు, మొదటి వారు. ఈయన ద్వితీయావతారము 'రేణుకసిద్ధు' లని ఆదిశంకరా చార్యులు శృంగేరిలో రేణుక సిద్ధులవలన మహిమాన్విత

చంద్రమౌళీశ్వర లింగమును బడసిరని గురువంశ కావ్యము మున్నగు అనేక గ్రంథములలో వ్రాయబడి యున్నది. కనుక రేవణసిద్ధులు శంకరుని సమకాలీనుడని, క్రీ. శ. 9వ శతాబ్దములోని వాడని నిశ్చయముగా చెప్పవచ్చును. ఈ రేవణసిద్ధుల కాలములోనే 'ఉజ్జయినీపీఠపు మరుళసిద్ధులు, కేదారపీఠపు ఏకోరామారాధ్యులు, శ్రీశైలపీఠపు మూల పండితారాధ్యులు, కాశీపీఠపు విశ్వారాధ్యులు, పంచాచార్యులను పేర ప్రసిద్ధులై యుండిరని శ్రీపతి పండితారాధ్యులు తమ 'శ్రీకర భాష్యమందు స్పష్టపరచియున్నారు' అని శ్రీశైలములోని జగద్గురు వాగీశపండితారాధ్య మహాస్వాముల వారు రచించిన 'వీరశైవము' అను గ్రంథములో వ్రాసియున్నారు. శ్రీపతి పండితులు క్రీ. శ. 10 వ శతాబ్దిలోని వారని చరిత్రకారులు వ్రాయుటచేత వీరు క్రీ. శ. 9వ శతాబ్దిలోని వారని స్పష్టముగా జెప్పవచ్చును. కనుక శ్రీశైలములోని పీఠములు క్రి. శ. 10 వ శతాబ్దికి తరువాతవే యని స్పష్టముగా చెప్పవచ్చును. శివాజీ క్రీ. శ. 1677 న శ్రీశైలము వచ్చియుండుటచేత ఆయననాహ్వానించినది మూలపంచాచార్యులు కాదని, క్రీ. శ. 17 వ శతాబ్దిలోని వివిధమఠములకు చెందిన పంచాచార్యులని చెప్పవచ్చును. కాని ఏయే ఆచార్యులు శివాజీని ఆహ్వానించిరో తెలిసికొనుటకు ఈ బొమ్మతప్ప యితరాధారములు లభ్యముకాలేదు.

30. శ్రీశైలము యొక్క క్షీణదశ

శ్రీశైలములోని మల్లికార్జునస్వామిని, భ్రమరాంబను దర్శించుటకు ఆ సేతుహిమాచలము నుండి యాత్రికులు వచ్చుచుండిరి. ఒకప్పుడు పట్టణముగాను, ముఖ్యనగరముగాను, శ్రీశైలరాజ్యములో ప్రధాన పట్టణముగాను, వేల కొలది జనులతో శైవభక్తులతో, మఠాధిపతులతో, వేశ్యాగృహములతో నిండిన ఈ చారిత్రక క్షేత్రము క్రీ. శ. 18 వ శతాబ్దము నుండి క్షీణదశ నొందసాగినది. ఈ శతాబ్దములో 'మన్నావర్ ఖాను' పాలనకు వచ్చెను. పారుమంచాల, సిద్ధవరం మున్నగుచోట్ల ముస్లిముల పాలనములో దైవకార్యములు జరగలేదని, ఆలయముచుట్టు మూడు పరువుల దూరము పట్టణము, యిండ్లు కట్టిరని, జంగముల మఠాలు 1200 ఉండేవి అని, ఆ మఠములకు మాన్యములు నడిచేవి అని, బ్రాహ్మణులకు అదేవిధముగా నుండేవి అని, సంసార్లు కాపురము చేసిరని, తురకలు అంతరువులు పెట్టిరని, వారు ఆత్మకూరు వచ్చిరని, ఉత్సవములు లేవని, శ్రీశైలము కైఫీయతు తెల్పుచున్నది. క్రీ. శ. 15వ శతాబ్దిలో 'శాయప్ప' అను నాయకుడు ఇచట నివసించెనని, ముస్లిముల దండయాత్రలలో ఈ ప్రదేశము నిర్మానుష్య మాయెనని. క్రీ. శ. 1741 లో కర్నూలురాజు 'హిమాయత్ ఖాన్' అని 'రగోబా' క్రింద ఉద్యోగి అయిన 'ఫత్తేసింగు' అను సర్దారు మహారాష్ట్ర సైన్యముతో దుర్మతి నామ సం. లో వచ్చి దండయాత్ర

చేసెనని, కడప, చాగలమర్రి, సిరువేలు, నంద్యాల మొత్తము మీద శ్రీశైల దేశమంత ఈ దోపిళ్లకు గురియాయెనని, 18 వ శతాబ్దిలో 'మానువర్ ఖాన్' దండయాత్రచేసెనని, 'దేశముఖ్ సీతారాం' 300 మంది దొంగలను గూర్చుకొని, శ్రీశైలప్రాంత మంత దోపిడి చేసెనని, బ్రిటిషువారు స్వాధీనము చేసికొన్న తర్వాత మొదటిసారి రు. 5025=2=9 ఆ దా య ము వ చ్చె న ని, పూజారులు జంగములని క్రీ. శ. 1840 లో శ్రీశంకరాచార్యులు దీ ని కి సంరక్షకుడుగా ను ం డె న ని, చెంచులు అంబాదేవి దర్శనముకు యాత్రికులను దీసికొని పోవుచుండిరని, యాత్రికులు చెంచులకు పన్ను చెల్లించ వలెనని, జిల్లాబోర్డులు ఏర్పడిన తర్వాత కర్నూలు బోర్డు వారు రు. 400 లు సాలీనా ఖర్చుచేయుచుండిరని, మాన్యూలు రచయిత, చారిత్ర కాం శ ము ల వె ల్ల డి చే సి నా డు. మొదట హిందువుల నోడించిన వాడు కర్నూలు నవాబు 'అబ్దుల్ వాహాబ్ ఖాను' అని, ఈయన సోదరుడు 'ఛోటా అబ్దుల్ వాహాబ్ ఖాను' అని తెలియుచున్నది. 'మేజర్ జనరల్ మెకంజీసాహేబు' ఆజ్ఞప్రకారము దరియాప్తి నారాయణ రావు గారు క్రీ. శ. 1810 లో తయారు చేసిన కైఫీయతులో దోపిళ్ళ వృత్తాంతము గలదు. కందనవోలి దేశాయి త్ర్యంబక రాయుడు చాగలమర్రి కోటలోని బలమును గూర్చుకొని మువాసు అయిన నవాబు 'మానవరు ఖాను'ని కెదురు తిరిగి కొన్ని గ్రామాలు దోయగా, కొందరు శ్రీశైలము మీది వర్తకులను దోచిరని, వర్తకులు పారిడిపోయి ఆత్మకూరు చేరిరని, ఇద్దరు పూజార్లు, ఒక బైరాగి మాత్ర ముండిరని,

వారు గుళ్లు, మంటపములలో నుండిరని, బురుజులు యుద్ధ సైనికుల కనుకూలముగా నుండెనని వారు 18 దినము లుండి రని, ఆత్మకూరు నుండి బియ్యము వచ్చుచుండెనని, గుడికి దక్షిణముగా ఆరుకోసుల దూరములో ఆత్మకూరు నుండి వచ్చు మార్గము గలదని, పెద్ద చెరువువద్ద చెంచులు వరిపైరు పండించు చుండిరని, దక్షిణమున సిద్ధాపురమునుండి సరకులు వచ్చు చుండెనని, ఆగ్నేయ మార్గమున తూర్పున చెన్నపల్లి మీదుగా శ్రీశైలశృంగం మీద మార్గంగలదని, దక్షిణమున భీమునికొలను మీదుగా ఆత్మకూరు గలదని, పడమట లింగాలగట్టు, హైదాబాద్ మార్గము గలదని, వాయువ్య దిశలో అమరావతిగలదని; ఈ శాన్యమూలను అంతర గంగ మార్గం. సోపానాలుగలవని, పూజార్లు నాల్గునెలలకు సరిపడు ఆహారము తెచ్చుకొందురని, ఇద్దరు పూజార్లు, ఒక బైరాగి నిచ్చలు ఉందురని, సుంకాల వసూలు గలదని, లింగబలిజలకు శ్రీశైలం కాశీసమానమని, వారు బసవన్న పూజకు పోతూకావడితోనీళ్లుతీసికొనిపోయేవారని, అలపుఖాను, సుంక ములో శివ వంతు పూజార్లకిచ్చు చుండెనని, గంటలు తీసికొని పోయిరని, మల్లికార్జునుని, భ్రమరాంబ పూజారులు, ఒక బైరాగిమాత్రముండిరని, మూడురాత్రులు వాసముచేసిన చలి జ్వరము వచ్చుచుండెనని, ఉడతలూరి గంగడు అను చెంచు, దోపిడి చేసెనని, అతని క్రిందనున్న 30 మంది చెంచులు రేకులు, పూజారి సొమ్మును దోచిరని, కృష్ణదాటి చెన్నపల్లి వారు గొడ్డలితో వానిని నరికిరని, విల్లు, సురకత్తి, తుపాకి, మానులునరకుగొడ్డలి గైకొనిరని కైఫీయతులో నున్నది.

మల్లికార్జునునికి జంగమ మఠములకు రాజు లిచ్చిన మాన్యములు ముస్లిముల స్వాధీన మాయెను. ఈ విషయములబట్టి 18 వ శతాబ్దిలో ముస్లిముల, రోహిల్లాల దండయాత్రల వలన దోపిడుల వలన శ్రీశైలము నిర్మానుష్యమాయెనని, వర్తకులు పారిడిరని పూజారులు, బైరాగి మాత్రము నిల్చి ఉండిరని, బ్రిటిషు పాలనలో శాంతిభద్రత లేర్పడి తిరిగి పూజా పునస్కారములు వైభవముగా జరిగెనని, తెలుచున్నది. లారీలు మున్నగునవి నేడుపయసించుట చేత అడవికఱ్ఱ, వెదురు మున్నగు వానిని స్థలాంతరముకు జేర్చుచున్నారు. వనమూలికలు, తేనె, చారపప్పు, రాతినార, శిలాజిత్తు, తాళకము. అభ్రకము, మణిశిల, లోహము, కాంతము, స్ఫటికము' లభ్యమగుచున్నవి. వీనిని వైద్యులేరుకొని, భస్మాదులు చేసి అనేక లాభములను బొందుచున్నారు. ప్రభుత్వము వారు ఈ క్షేత్రమునుపయోగించి, పరిశోధనాశాల నేర్పాటుచేసి, స్పర్శవేధి, అడవిశనగ (సంజీవి కరణి) మున్నగు వానిని పరిశోధనాశాలలో నుంచి, అవసరమైనచో బంగారును తయారు చేయించుదురని నమ్ముచున్నాను. 'ఐని అక్బరీ' అను గ్రంథమునుబట్టి అక్బరు బంగారు తయారు చేసెనని తెలియుచున్నది.

'ఐనీ అక్బరీ I' అను గ్రంథము ననువాదము చేసిన "బ్లాక్ మన్" యిట్లు వ్రాసెను. 'చక్రవర్తి రసశాస్త్రమును నేర్చుకొని ప్రత్యక్షముగా నందరి ఎదుట ఆయన తయారు చేసిన స్వర్ణమును చూపించెను. (Aiyini Akbar-I H- Block man – P. 201. "His majesty even learn-

ed Alchemy, and showed in public some of the gold made by him.") బంగారమును తయారు చేసిన క్రియలు శ్రీశైల పర్వతము మీద కలవని వదంతులు కలవు. దీనికి పరిశోధనఅవసరము. 'శ్రీనగ స్పర్శవేది' శ్రీశైలభాస్వర సురతరువు, అనునవి ఏవియో తెలిసికోవలయును. ఈప్రకారము శ్రీశైలము భారతావనిలోనన్ని విధముల గణుతిగాంచినది. ఈ సంవత్సరము శివరాత్రికి మన ముఖ్యమంత్రి శ్రీకాసు బ్రహ్మానందరెడ్డి గారు, వారిసతీమణి శ్రీమతి రాఘవమ్మ గారు శ్రీశైలములోని వివిధప్రదేశముల సందర్శించి, స్వామిని భ్రమరాంబను ఆరాధించి, విశేషముగా కాన్కల నొసంగి భాగ్యనగరమునకు దిరిగి వచ్చిరి. ఈ దంపతులను జూచినపుడు 96 వ పుటలో నున్న శ్రీనాథుని పద్యము స్ఫురణకు వచ్చుచుండును. శ్రీమతి రాఘవమ్మ గారికి 'అన్ని భాగ్యంబు లున్నను, పుత్రవదనావలోకనోద్భూతమైనయొక్క సౌఖ్యంబు బ్రాంతియై' యున్నది. భీమనగౌరాంబ కలసి శ్రీశైల యాత్ర చేసిన అనంతరము ఒక కుమారుడు గల్గ ఆయనకు శ్రీగిరి స్వామి పేరు అనగా 'మల్లికార్జునుడని' పెట్టిరి. అటులనే ఈ దంపతులకుగూడ సంతాన ప్రాప్తి గల్గుగాత! అని నేను శ్రీగిరి మల్లికార్జునుని వేడుచున్నాను.
